



నిష్పక్షపాత కర్తవ్య నిర్వహణం

# నేటిధాత్రి®

తెలుగు వార్త పత్రిక

22ND ANNIVERSARY

గురువారం 03-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 143 రూ॥ 6.00





# హరీష్, కేటీఆర్ ఇద్దరు ..

# చాణక్య చంద్ర గుప్తులు

ఎక్స్‌క్లూసివ్ నేటిధాత్రి exclusive

## పాలల్లో వెన్న..నేతల్లో మిన్న హరీష్





- కవిత కడిగిన ముత్యమని చెప్పిన వాళ్లనే టార్గెట్ చేస్తే జనం మెచ్చుతారా?
- కవితను కళ్ళల్లో పెట్టుకొని చూసుకున్నది బీఆర్ఎస్.
- కన్న తండ్రి మీద కత్తి కట్టిన కవితను నమ్ముతారా!





చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

- పాలమ్ముకోవడం పాపం కాదు.. వ్యాపారం నేరం కాదు.
- పాల వ్యాపారం అన్యాయమైనది అసలే కాదు.
- రైతుల జీవితాలతో వెలుగులు నింపుతుంది.
- పాలు తాగిన వాళ్లకు ఆరోగ్యాన్ని అందించేది.
- హరీష్ రావు కు పాలు సరఫరా చేసే వాళ్ళు రైతులు కాదా! అవి పాలు కాదా!
- పాలు అమ్ముకోవడానికి కూడ ఆంధ్ర, తెలంగాణ తేడాలు చూపాలా?
- ఎవరు తక్కువ ధరకు పాలు అమ్మితే వాళ్ళ పాలు కొనుగోలు చేస్తారు!
- ఎవరు నాణ్యమైన పాలు సరఫరా చేస్తారో వాళ్ల నుంచి కొనుగోలు చేస్తారు.
- నాణ్యమైన పాలు ఎవరి వద్ద దొరికితే వాళ్ల నుంచి కొంటారు.
- ఆసుపత్రులకు పాలు సరఫరా అంటే ఆషామాషీ కాదు.
- పాల వ్యాపారం లో క్విడ్ ప్రోకో అంటే నవ్వి పోతారు.

- కేసీఆర్ అభిమాన ధనం హరీష్.
- కేసీఆర్ నీడకు నిలువెత్తు రూపం హరీష్.
- కేటీఆర్ పక్కన అభినవ చాణక్యుడు హరీష్.
- కేసీఆర్ కోసం నిలబడిన నిచ్చెన హరీష్.

- ఆదర్శం లో రాముడు..కేటీఆర్ కు తోడుగా కృష్ణుడు హరీష్.
- భీష్ముడు లాంటి కేసీఆర్ పక్కన నిలబడ్డ అశ్వర్థాముడు హరీష్.
- పార్టీకి విధేయుడు... కార్యకర్తలను తయారు చేసిన ద్రోణాచార్యుడు.
- పార్టీ కి కష్టకాలంలో కాపాడుకుంటూ వస్తున్న కర్ణుడు.
- నమ్ముకున్న వాళ్ళను కాపాడే నాయకుడు.
- తెలంగాణ ఉద్యమానికి కేసీఆర్ వెంట నడిచిన తొలి సైనికుడు.
- కేసీఆర్ వెన్నంటే నిలిచిన అసలు సిసలు అనుచరుడు హరీష్.
- బంధువు గానే కాదు కేసీఆర్ కు ఆత్మబంధువై నిలిచారు హరీష్.
- పదవులు ఇస్తే తీసుకున్నాడు.. ఇవ్వకపోయినా పార్టీ తోనే ఉన్నారు.

- కవిత లాగా కష్ట కాలంలో పార్టీ కి అన్యాయం చేసి హరీష్ రావు పోలేదు.
- రాజకీయ స్వార్థం కోసం అయిన వారిని దూరం చేసుకోలేదు.
- ప్రాధాన్యత తగ్గిందని పంచాయతీ పెట్టలేదు.
- పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడలేదు.
- అన్నం పెట్టి, అండగా నిలిచిన పార్టీ మీద అబండాలు వేయలేదు.
- కన్న తండ్రి నే కాదనుకున్న కవిత మాటలు జనం పట్టించుకోరు.
- హరీష్ లాంటి నాయకుడి మీద అబండాలు వేస్తే ఎవరూ నమ్మరు.
- ఆకాశం మీద ఉమ్మేస్తే ఏమౌతుందో తెలియంది కాదు.
- అనరాని మాటలు అనడం గొప్ప కాదు అందరి మనసులు గెలుచుకోవడం గొప్ప.
- తెలంగాణ రాజకీయాలలో కేసీఆర్ తరువాత వినిపించే రెండు పేర్లలో ఒకటి హరీష్ రావు.
- ఆ సంగతి ఇప్పటికైనా తెలుసుకుంటే మంచిది.
- అధికారం లో ఉన్నా లేకున్నా హరీష్ అనే పేరు నిత్యం వినిపిస్తూనే ఉంటుంది.
- బీజేపీ మీద కవిత సైలెంట్.. ఆరు గ్యారెంటీ ల మీద నో రెస్పాండ్?
- రేవంత్ తో హరీష్ స్నేహం అంటే ప్రజలు అర్థం చేసుకోలేంత పిచోళ్లా!
- కాళ్లదన్నుకొని పోయింది కవిత ఆవేశం.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి, చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

TQRCG

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ వర్తమాన రాజకీయాల్లో కనిపించే ఇద్దరు అపూర్వ నాయకులు కేటిఆర్, హరీష్‌రావులు. ఈ ఇద్దరు ఇప్పుడు తెలంగాణలో చాణక్య చంద్రగుప్తులై రాజకీయాలను ఏలుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలో వున్నా, రాజకీయాలను మాత్రం ఈ ఇద్దరు నాయకులు ప్రజల మన్ననలు పొందతున్నారు. పార్టీని జోడు గుర్రాలై కాపాకుంటూ వస్తున్నారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తున్నారు. ఏ ప్రభ్వుతంలోనై రాజకీయాలం

12 లో

- తెలంగాణ లో పార్టీని కంటికి రెప్పలా కాపాడుతున్నాడు.
- ఉద్యమ సమయంలో అనేక ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు.
- ఓడిపోయిన పార్టీని మళ్ళీ నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు.
- కాలుకు బలపం కట్టుకొని కేసీఆర్ చేసిన మేలును ఊరూరు తిరుగుతూ గుర్తు చేస్తున్నారు.
- ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నారు. -కేసీఆర్ పాలన మళ్ళీ తెచ్చేందుకు కష్ట పడుతున్నారు.
- పార్టీకి పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకు రావడం కోసం తీరిక లేకుండా పని చేస్తున్నారు హరీష్.




నిష్పక్షపాత వార్తల నిలయం

22 ND ANNIVERSARY

# నేటిధాత్రి ®

తెలుగు వార్త పత్రిక



గురువారం 03-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 143 రూ॥ 6.00








చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888


# నల్లగొండ రాజకీయంతో
# మారుతున్న ఓటర్ల సమీకరణాలు

## వివాదం రాష్ట్ర వ్యాప్తమయ్యే సూచనలు

రాంచందర్ రావు హౌస్ అరెస్ట్‌ను నిరసిస్తూ తెలంగాణవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబమ్మల దగ్ధానికి బీజేపీ పిలుపునిచ్చింది. దీంతో ఈ వివాదం నల్లగొండ దాటి రాష్ట్రవ్యాప్త ఘర్షణగా మారే సూచనలు కనిపిస్తున్నాయి. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పోలీసులను వాడుకుంటోందనిబీజేపీ విస్తఅత ప్రచారానికి తెరలేపింది. తెలంగాణలో ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ ప్రస్తుతానికిఈ పరిణామాలను నిశితంగా గమనిస్తోంది. ఒకవైపు కాంగ్రెస్ నిరంకుశ వైఖరిని తప్పుబడుతూనే, మరోవైపు బీజేపీ విమర్శలను కూడా గమనిస్తూ... ఈ రెండు జాతీయ పార్టీలు రాష్ట్రంలో కఅత్రిమ ఉద్రిక్తతలను సఅష్టించి అసలు ప్రజా సమస్యలను (రుణమాఫీ, నిరుద్యోగం) పక్కదారి పట్టిస్తున్నాయని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పర్యటనలో ఉన్నప్పటికీ, రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితిపై డీజీపీతో నిరంతరం సమీక్షిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆస్తులపై గానీ, ప్రజాప్రతినిధుల కార్యాలయాలపై గానీ దాడులు చేస్తే ఎంతటి వారైనా స రే ఉపేక్షించేది లేదని, చట్టాన్ని చేతుల్లోకి తీసుకునే వారిపై పీడీ యాక్ట్ పెట్టడానికి కూడా వెనుకాడబోమని కాంగ్రెస్ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి. ఈ ఘర్షణల ద్వారా తెలంగాణ రాజకీయాలుకాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా మారుతున్నాయి. బీఆర్ఎస్ ఉనికిని తగ్గించి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తామే ప్రధాన ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని బీజేపీ భావిస్తుండగా.. క్షేత్రస్థాయిలో బీజేపీ దూకుడును గట్టిగా అణచివేయాలని కాంగ్రెస్ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇదిలావుండగా గఅహనిర్బంధంలో ఉన్న ఎన్. రాంచందర్ రావు నేడు మరోసారి సోషల్ మీడియా ద్వారా కాంగ్రెస్ వైఖరిని ఎండగట్టారు. "కాంగ్రెస్ నాయకులు ఒక చేత్తో రాహుల్ గాంధీ 'మొహబ్బత్ కీ దుకాన్' (ప్రేమ దుకాణం) అంటారు.. మరో చేత్తో అధికార బలంతో ప్రతిపక్ష కార్యకర్తల ఇళ్లపై భౌతిక దాడులు చేయిస్తారు. బాధితులను ఓదార్చడానికి వెళ్తున్న నన్ను హౌస్ అరెస్ట్ చేయడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తన వైఫల్యాలను ఒప్పుకున్నట్లయింది. మా పోరాటం ఆగదు.''ఇరు పార్టీల అధినాయకత్వాలు ఈ క్షేత్రస్థాయి ఘర్షణలను సులువుగా వదిలిపెట్టేలా లేవు. కాంగ్రెస్ దీనిని మంత్రి కార్యాలయంపై జరిగిన గౌరవ భంగంగా చూస్తుంటే, బీజేపీ దీనిని రాష్ట్రంలోతాము ఎదుర్కొంటున్న రాజకీయ వేధింపులుగా మలచుకుని మైలేజ్ పొందే ప్రయత్నం చేస్తోంది.



- **రాష్ట్రంలో తామే ప్రత్యామ్నాయమని నిరూపించుకునేందుకు బీజేపీ యత్నం**
- **బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు గృహనిర్బంధం**
- **విపక్షనేతల పదేపదే గృహనిర్బంధం రేవంత్ ప్రభుత్వానికి ఇబ్బందికరం**

**హైదరాబాద్, నేటిధాత్రి:**
తెలంగాణలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో ఉనికిని చాటుకోవ డానికి కాంగ్రెస్, బీజేపీ శ్రేణులు దూకుడుగా వ్యవహరిస్తున్నాయి. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కాస్త వెనకబడిన తరుణంలో.. తెలంగాణలో తామే ప్రత్యామ్నాయం అని నిరూపించుకునేందుకు బీజేపీ తీవ్రంగా ప్రయత్నిస్తుండటంతో ఈ ఘర్షణలు పెరుగుతున్నాయి. నల్లగొండ జిల్లా కాం గ్రెస్ కోటగా భావించే మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి నియోజకవర్గంలోనే బీజేపీ ఈ స్థాయి నిరసనలకు దిగడం, పార్టీల మధ్య ఉన్న పాత కక్షలతో పాటు రాజకీయ ఆధిపత్య పోరును స్పష్టంచేస్తోంది. విపక్ష నేతలను పదే పదే గఅహనిర్బంధం చేయడం ద్వారా రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందనే ముద్ర పడే ప్రమాదం లేకపోలేదు. ప్రభుత్వం మాత్రం శాంతిభ ద్రతల పరిరక్షణ కోసమే పోలీసులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమర్థించుకుంటోంది.

## నల్లగొండ దాడులతో రాజకీయ ఉద్రికత

నల్లగొండలో సోమవారం (ఆగస్టు 31, 2026) రాత్రి కాంగ్రెస్, బీజేపీ శ్రేణుల మధ్య జరిగిన ప్రత్యక్ష దాడులు రాష్ట్రంలో పెను రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. హైదరాబాద్‌లో మొదలైన వివాదం నల్లగొండకు పాకి రణరంగంగా మారింది. ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో ఏఐసీసీ అ ధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రసంగించిన సభ ప్రాంగణాన్ని స్థానిక బీజేపీ శ్రేణులు "శుద్ధీకరణ" పేరిట కడిగివేశారనే వార్త కాంగ్రెస్‌లో తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించింది. దీనిని నిరసిస్తూ తెలంగాణయూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి నేతఅత్వంలో కార్యకర్తలు నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ క్రమంలో ప్రధాని మోదీ దిష్టిబమ్మను దహనం చేయ దంతో పాటు, బీజేపీ కార్యాలయం వెనుక గేటుకు నల్లరంగు (నల్ల సిరా) పూశారు. ఆ సమ యంలో అక్కడ ఉన్న బీజేపీ శ్రేణులకు, కాంగ్రెస్ కార్యకర్తలకు మధ్య తోపులాట, ఘర్షణ వాతావరణం నెలకొంది. బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు శ్రీనగర్ కాలనీలోని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పాత క్యాంప్ ఆఫీస్ వద్దకు దూసుకెళ్లారు. అక్కడ మంత్రికోమటిరెడ్డి దిష్టిబమ్మను దహనం చేసి, ప్రవేశ ద్వారం వద్ద ఉన్న ఫ్లెక్సీ బ్యానర్‌ను చింపివేశారు. కార్యాలయం లోపలికి వెళ్లేందుకు ప్రయత్నించగా భద్రతా సిబ్బంది గేట్లు వేశారు. ఆగ్రహించిన బీజేపీ కార్యకర్తలు ఆఫీస్‌పై కోడిగుడ్లు, టమాటాలు విసిరి అక్కడి నుంచి వెనుదిరిగారు. తమ మంత్రి క్యాంప్ ఆఫీస్‌పై దాడి జరిగిందని తెలియడంతో కాంగ్రెస్ శ్రేణులు క్లాక్ టవర్ (నల్లగొండ) సెంటర్ వద్ద భారీగా గుమిగూడాయి. కాంగ్రెస్ ఎమ్మెల్సీ కేతవత్ శంకర్ నాయక్ ఈ ఘటనను తీవ్రంగా ఖండించారు. దీనికి పతాక స్థాయి ప్రతిచర్యగా.. కాంగ్రెస్ నేత బుర్రి శ్రీనివాస్ రెడ్డిఆధ్వర్యంలో సుమారు 50 మందికి పైగా కార్యకర్తలు దేవరకొండ రోడ్డులోని బీజేపీ జిల్లా అధ్య క్షుడు నాగం వర్షిత్ రెడ్డి నివాసాన్ని టార్గెట్ చేశారు. వర్షిత్ రెడ్డి ఇంట్లో లేని సమయంలో లోపలికి చొరబడి ఫర్నిచర్, ఎలక్ట్రానిక్ వస్తువులను ధ్వంసం చేశారు. వర్షిత్ రెడ్డి తల్లి శ్రీదేవిని, కుటుంబ సభ్యులను దుర్భాషలాడుతూ భౌతికంగా గాయపరిచారు. ఆ తర్వాత ఆర్టీసీ బస్టాండ్ సమీ పంలోని బీజేపీ కార్యాలయాన్ని ముట్టడించేందుకు కాంగ్రెస్ శ్రేణులు ప్రయత్నించగా, లోపలి నుంచి బీజేపీ కార్యకర్తలు తలుపులు వేసుకున్నారు. ఈ క్రమంలో భవనం పైనుంచి రాళ్లదాడి జరగడంతో శాంతిభద్రతలను అదుపు చేయడానికి ప్రయత్నిస్తున్న పోలీస్ కానిస్టేబుల్ కె. బాలకోటికి తలకు తీవ్ర గాయమైంది. వర్షిత్ రెడ్డి తల్లి, మేనమామతో పాటు ఇతర కుటుంబ సభ్యులపైకాంగ్రెస్ శ్రేణులు భౌతికంగా దాడి చేసినట్లు బీజేపీ జాతీయ లక్ష్మణ్ మరియు ఇతర నేతలు తీవ్రఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఆర్టీసీ బస్టాండ్ సమీపంలోని బీజేపీ జిల్లా కార్యాలయంపై కూడా దాడికి యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ తోపులాటలో ఒక పోలీస్ కానిస్టేబుల్ తలకు తీవ్ర గాయమైంది. నల్లగొండ పట్టణంలో శాంతిభద్రతలు చేజారకుండా పోలీసులు మంత్రి క్యాంప్ ఆఫీస్, బీజేపీ కార్యాలయాల వద్ద భారీగా బలగాలను మోహరించారు. కాంగ్రెస్ దాడుల నేపథ్యంలో నాగం వర్షిత్ రెడ్డి మరికొందరు కార్యకర్తలతో కలిసి రాత్రి వేళ లోపలి నుంచి తాళాలు వేసుకుని బీజేపీ ఆఫీస్‌లోనే ఆశ్రయం పొందారు. మంత్రి ఆఫీస్‌పై దాడి చేసిన నాగం వర్షిత్ రెడ్డిపై వెంటనే పీడీ యాక్ట్ నమోదు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ శంకర్ నాయక్ డిమాండ్ చేశారు. జాతీయ స్థాయిలో (ఉత్తరాఖండ్) జరిగిన ఒక వివాదం హైదరాబాద్‌లోని పార్టీల ప్రతిష్టాత్మక పోరుగా మారి.. చివరకు నల్లగొండ క్షేత్రస్థాయిలో రెండు పార్టీల నేతల ఇళ్లు, కార్యాలయాలపై దాడులు చేసుకునేంత తీవ్రమైన హింసకు దారితీసింది.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్‌రావు గృహనిర్బంధం

సోమవారం రాత్రి కాంగ్రెస్ శ్రేణుల దాడిలో గాయపడిన నల్లగొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు మంగళవారం ఉదయం హైదరాబాద్ నుండి బయలుదేరడానికి ఉద్యుక్తులయ్యారు. ఆయన నల్లగొండకు వెళ్తే అక్కడ శాంతిభద్రతల సమస్య మరింత క్షీణించే అవకాశం ఉందని పోలీస్ యంత్రాంగం భావించింది. దీంతో మంగళవారం తెల్లవారుజామునే హైదరాబాద్ తార్నాకలోని ఆయన నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. ఆయన ఇంటి నుండి బయటకు రావడానికి ప్రయత్నించగా పోలీసులు నిరోధించి గఅహనిర్బంధం విధించారు. ఆ తర్వాత ఉద్రిక్తతలు పెరగకుండా ఆయనను పోలీసులు అధికారికంగా అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల ని ర్బంధంపై ఎన్. రాంచందర్ రావు ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. కేవలం ఈ మూడు రోజుల వ్యవధిలోనే తనను రెండుసార్లు గఅహనిర్బంధం చేశారని (మొదటిసారి పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలకు మద్దతుగా వెళ్లకుండా, ఇప్పుడు నల్లగొండ వెళ్లకుండా) ఆయన పేర్కొన్నారు. దాడికి గురైన కార్యకర్తల కుటుంబానికి సంఘీభావం తెలపడం కూ డా తప్పా అని ప్రశ్నించారు. దాడులు చేసిన కాంగ్రెస్ గుండాలను వదిలేసి, బాధితులను పరామర్శించే విపక్ష నేతలను బంధించడం దారుణమన్నారు. తెలంగాణలో ప్రస్తుతం అత్యంత నిరంకుశ, ప్రజాస్వామ్య విరుద్ధ వాతావరణం నడుస్తోందని, ఇది ఇందిరా గాంధీ నాటి ఎమర్జెన్సీ రోజుల కంటే ఘోరంగా ఉందని మండిపడ్డారు. రాంచందర్ రావు అరెస్ట్ తర్వాత నల్లగొండలో పోలీ సులు అప్రమత్తమయ్యారు. ఇరు పార్టీల నేతలు, కార్యకర్తలు గుంపులుగా తిరగకుండా ఆంక్షలు విధించారు. అటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంప్ ఆఫీస్ వద్ద, ఇటు బీజేపీ జిల్లా కార్యాలయం మరియు నాగం వర్షిత్ రెడ్డి నివాసం వద్ద ప్రత్యేక పోలీస్ పికెట్లను ఏర్పాటు చేశారు. మం త్రి కార్యాలయంపై దాడి చేసిన బీజేపీ కార్యకర్తలపై, అలాగే వర్షిత్ రెడ్డి ఇల్లు ధ్వంసం చేసిన కాంగ్రెస్ శ్రేణులపై పోలీసులు కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మారుతున్న రాష్ట్ర రాజకీయ ముఖచిత్రం

నల్లగొండలో జరిగిన హింసాత్మక ఘర్షణలు, హైదరాబాద్‌లో బీజేపీ ఆఫీస్ ముట్టడి, మరియు రాంచందర్ రావు గఅహనిర్బంధం వంటి పరిణామాలు తెలంగాణ రాజకీయ చిత్రపటాన్ని వేగం గా మారుస్తున్నాయి. తెలంగాణలో తామే కాంగ్రెస్‌కు అసలైన ప్రత్యామ్నాయం అనే భావనను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో బీజేపీ విజయవంతం అవుతోంది. బీఆర్ఎస్ సైలెంట్‌గా ఉన్న తరుణంలో, తామే వీధిపోరాటాలు చేస్తూ ప్రధాన ప్రతిపక్ష పాత్రను పోషిస్తున్నామని చూపించుకోవడానికికమలం పార్టీకి ఇది ఒక పెద్ద అవకాశం. రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు హౌస్ అరెస్ట్, నల్లగొండ జిల్లా అధ్యక్షుడి ఇల్లు ధ్వంసం వంటి ఘటనలను బీజేపీ ఒక ఆయుధంగా మలచుకుం టోంది. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పార్టీ శ్రేణుల్లో ఒక రకమైన భావోద్వేగ ఐక్యత పెరిగి, రాబోయే ఎన్నికలకు క్యాడర్ యాక్టివ్ అవుతుంది. ఒక నేత ఇంటిపై, అందులోనూ మహిళలపై (జిల్లా అధ్యక్షుడి తల్లిపై) కాంగ్రెస్ శ్రేణులు దాడి చేశాయనే అంశాన్ని సానుభూతిగా మార్చుకోవడంలో బీజేపీ మైలేజ్ సాధిస్తోంది.







- **హైదరాబాద్‌నుంచి నల్గండకు పాకిన వివాదం**
- **ఈ ఎపిసోడ్‌లో వెనుకబడిన బీఆర్ఎస్**
- **కాంగ్రెస్ కోటలో పాగాకు కమలదళం యత్నాలు**
- **కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా మారిన రాజకీయాలు**
- **రాష్ట్రవ్యాప్తంగా దిష్టిబమ్మల దగ్ధానికి బీజేపీ పిలుపు**
- **వివాదాన్ని రాష్ట్ర వ్యాప్తం చేసేందుకు బీజేపీ యత్నాలు**
- **వేచిచూసే విధానాన్ని అనుసరిస్తున్న బీఆర్ఎస్**
- **వివాదం వెనుక రాబోయే స్థానిక ఎన్నికలకోసం బలమైన వ్యూహం**

## కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ

ఈ ఘర్షణల వల్ల తెలంగాణ రాజకీయం "కాంగ్రెస్ వర్సెస్ బీజేపీ" గా పూర్తిగా మారిపోయింది. రాజకీయ చర్చల నుండి బీఆర్ఎస్ పేరును పక్కకు నెట్టేయాలనే రేవంత్ రెడ్డి వ్యూహం ఇక్కడ ఫలించినట్లు కనిపిస్తోంది. అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు దాటిన తరుణంలో, తమ మంత్రి (కోమటిరెడ్డి) క్యాంప్ ఆఫీస్‌పై దాడి జరిగితే ఊరుకునేది లేదని కాంగ్రెస్ శ్రేణులు క్షేత్రస్థాయిలో చూపించడం ద్వారా తమ బలాన్ని నిరూపించుకున్నాయి. ఈ మొత్తం ఎపిసోడ్‌లో బీఆర్ఎస్ కేవలం ఒక ప్రేక్షక పాత్రకే పరిమితమైంది. మీడియా మరియు ప్రజల దఅష్టి మొత్తం కాంగ్రెస్–బీజేపీ ఘర్షణలపైనే ఉంది. రుణమాఫీ వంటి ప్రజా సమస్యలపై బీఆర్ఎస్ చేస్తున్న పోరాటాలు ఈ పొలిటికల్ రచ్చ ముందు హైలైట్ కావడం లేదు. తెలంగాణలో తామే ప్రధాన విపక్షం అని చె ప్పుకునే బీఆర్ఎస్, క్షేత్రస్థాయి పోరాటాల్లో బీజేపీ కంటే వెనకబడిందనే ఇంప్రెషన్ ప్రజల్లోకి వెళ్తేఅది రాబోయే స్థానిక ఎన్నికల్లో ఆ పార్టీకి కోలుకోలేని దెబ్బ అవుతుంది. విపక్ష నేతలను పదే పదే గఅహనిర్బంధం చేయడం, ప్రతిపక్ష నేతల ఇళ్లపై కాంగ్రెస్ శ్రేణులు భౌతిక దాడులకు దిగడంవల్ల రేవంత్ సర్కార్‌పై "ఫాసిస్ట్/ఎమర్జెన్సీ పాలన" అనే ముద్రను బీజేపీ బలంగా వేస్తోంది. వెయ్యి రోజుల పాలనా విజయాల ఉత్సవాలు జరుపుకుంటున్న తరుణంలో.. రాష్ట్రంలో ఇలాంటి హింసాత్మక ఘర్షణలు జరగడం, పోలీస్ కానిస్టేబుల్ తల పగలడం వంటివి ప్రభుత్వ శాంతిభద్రతల నిర్వహణపై మచ్చగా మారుతాయి. ఇది తటస్థ ఓటర్లలో కొంత ప్రతికూలతను తెచ్చే అవకాశం ఉంది.

## లాభపడుతున్న బీజేపీ

ప్రస్తుతానికైతే ఈ క్షేత్రస్థాయి పోరాటాల వల్ల బీజేపీ రాజకీయంగా లాభపడుతోంది మరియు బీఆర్ఎస్ తన ఉనికిని కాపాడుకోవడానికి ఇబ్బంది పడుతోంది. కాంగ్రెస్ పార్టీ రాజకీయంగా తనఆధిపత్యాన్ని ప్రదర్శించినప్పటికీ, పాలక పక్షంగా శాంతిభద్రతలను కాపాడటంలో మరియు ప్ర జాస్వామ్య విలువలను గౌరవించడంలో విమర్శలను ఎదుర్కొంటోంది. ఈ "పోలరైజేషన్ పాలిటిక్స్" రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో ఓట్ల విభజనను తీవ్రంగా ప్రభావితం చేయనున్నాయి. నల్లగొండ మరియు ఉమ్మడి దక్షిణ తెలంగాణ (ఖమ్మం, మహబూబ్‌నగర్, నల్లగొండ) ప్రాంతా ల్లో ఈ హింసాత్మక ఘర్షణలు కేవలం తాత్కాలిక రాజకీయ రచ్చ మాత్రమే కాదు. ఈ ప్రాంత ఓటర్ల సమీకరణాలపై, ముఖ్యంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఇది దీర్ఘకాలిక ప్రభావాన్నిచూపబోతోంది.

## కాంగ్రెస్ కోటలో కమలం విస్తరణ

నల్లగొండతో సహా దక్షిణ తెలంగాణ ఎప్పుడూ కాంగ్రెస్ లేదా లెఫ్ట్ (కమ్యూనిస్ట్) పార్టీలకు బలమైన స్థావరం. ఇక్కడ బీజేపీకి సాంప్రదాయ ఓటు బ్యాంక్ లేదా బలమైన క్షేత్రస్థాయి క్యాడర్ చాలాతక్కువ. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వంటి అగ్రనేత నియోజకవర్గంలోనే బీజేపీ ఈ స్థాయి ప్రత్యక్ష ఘర్షణకు దిగడం ద్వారా, తాము ఈ ప్రాంతంలో బలపడటానికి ఎంతటి రిస్క్ అయినా తీసుకోవడానికి సిద్ధంగా ఉన్నామనే సంకేతాన్ని ఇచ్చింది. ఈ ఘర్షణల వల్ల ఇప్పటివరకు నిగూ ఢంగా ఉన్న బీజేపీ శ్రేణులు ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చాయి. సాంప్రదాయకంగా కాంగ్రెస్‌ను వ్యతిరేకించే ఓటర్లు గతంలో బీఆర్ఎస్ వైపు ఉండేవారు. కానీ ఇప్పుడు బీజేపీ చూపిస్తున్న అగ్రెసివ్‌లైన్ చూసి, కాంగ్రెస్‌ను ఢీకొట్టే శక్తి బీజేపీకే ఉందనే నమ్మకంతో ఆ యాంటీ–కాంగ్రెస్ ఓటు బ్యాంక్ బీజేపీ వైపు మళ్లే అవకాశం ఉంది. ఉమ్మడి నల్లగొండ జిల్లా రాజకీయాలు దశాబ్దాలుగా కోమటిరెడ్డి సోదరుల (వెంకటరెడ్డి, రాజగోపాల్ రెడ్డి) చుట్టూ తిరుగుతుంటాయి. మంత్రి ఆఫీస్ పై దాడి జరగడం వారి వ్యక్తిగత ప్రతిష్టకు సవాల్‌గా మారింది. కోమటిరెడ్డి అనుచరులు బీజేపీ జిల్లా అధ్యక్షుడి ఇల్లు ధ్వంసం చేయడం ద్వారా తమ పట్టును ప్రదర్శించారు. అయితే, స్థానిక తటస్థ ఓటర్లలో ఈ తరహా ఫ్యాక్షనిజం లేదా హింసాత్మక రాజకీయాలపై కొంత వ్యతిరేకత వచ్చే ప్రమాదం ఉంది. శాంతిని కోరుకునే సాధారణ ఓటర్లు కాంగ్రెస్ శ్రేణుల అతి–ఉత్సాహాన్ని ప్రతికూలంగా చూసే అవకాశం ఉంది.

## గందరగోళంలో బీఆర్ ఎస్ శ్రేణులు

గత అసెంబ్లీ ఎన్నికల్లో దక్షిణ తెలంగాణలో బీఆర్ఎస్ భారీగా సీట్లు కోల్పోయింది. అయినప్పటికీ, స్థానిక సంస్థల్లో ఆ పార్టీకి ఇంకా గట్టి పట్టు ఉంది. ప్రస్తుత ఘర్షణల్లో కాంగ్రెస్, బీజేపీలు మాత్రమే హైలైట్ అవ్వడం వల్ల.. బీఆర్ఎస్ శ్రేణులు మరియు ఓటర్లు రాజకీయ గందరగోళం లో పడ్డారు. తాము క్షేత్రస్థాయిలో సైలెంట్‌గా ఉంటే తమ క్యాడర్ బీజేపీ వైపు వెళ్లే ప్రమాదం ఉందని బీఆర్ఎస్ లీడర్‌షిప్ భయపడుతోంది. దక్షిణ తెలంగాణలో బీజేపీ పుంజుకుంటే అది నేరుగా బీఆర్ఎస్ ఓట్లను చీల్చడం ద్వారానే సాధ్యమవుతుంది. నల్లగొండ రాజకీయాల్లో రెడ్డి, బీసీ (ముఖ్యంగా యాదవ్, గౌడ్, ముదిరాజ్) సామాజిక వర్గాల సమీకరణాలు చాలా కీలకం. బీజేపీనల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి (బీసీ సామాజిక వర్గం) నివాసంపై కాంగ్రెస్ నేతలు (రెడ్డి సామాజిక వర్గం ఆధ్వర్యంలో) దాడి చేశారనే ప్రచారాన్ని బీజేపీ క్షేత్రస్థాయిలో బలంగా తీసుకెళ్తోంది. దీనిని "బీసీ నేతపై అగ్రవర్ణ కాంగ్రెస్ నేతల దాడి"గా చిత్రీకరించడం ద్వారా నల్లగొండలోని భారీ బీసీ ఓటు బ్యాంక్‌ను తమ వైపు తిప్పుకోవాలని కమలం పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. ఇది కాంగ్రెస్‌కు కొంత ఆందోళన కలిగించే అంశం. చెప్పాలంటే దక్షిణ తెలంగాణ ఓటర్ల సమీకరణాల్లో ఈ ఘటన ఒక టర్నింగ్ పాయింట్. ఇది కాంగ్రెస్ తన కోటను కాపాడుకోవడానికి మరింత అప్రమత్తం కావాల్సిన అవసరాన్ని గుర్తు చేయగా.. బీజేపీకి ఈ ప్రాంతంలో ఒక కొత్త పొలిటికల్ స్పేస్ కల్పించింది. బీఆర్ఎస్ తన సాంప్రదాయ ఓటు బ్యాంక్ కరిగిపోకుండా చూసుకోవడానికి తక్షణమే రంగంలోకి దిగాల్సిన పరిస్థితిని తెచ్చింది.

## రాబోయే స్థానిక ఎన్నికలకు వ్యూహాలు

పరిశీలిస్తే నల్లగొండలో ఈరోజు జరిగిన ఉద్రిక్తతలు కేవలం ఒక ఆకస్మిక ఘర్షణ కాదు, దీని వెనుక రాబోయే స్థానిక సంస్థల (గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ) ఎన్నికల ముందస్తు వ్యూహాలు దాగి ఉన్నాయని స్పష్టమవుతోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెల వాలంటే గ్రామాల్లో ఉండే క్యాడర్ చాలా చురుగ్గా ఉండాలి. ఈ ఘర్షణల ద్వారా అటు కాంగ్రెస్,ఇటు బీజేపీ తమ కార్యకర్తల్లో పొలిటికల్ హీట్‌ను పెంచాయి. "మా లీడర్ ఇంటిపై దాడి జరిగితేఊరుకోం" అని బీజేపీ క్యాడర్, "మా మంత్రి ఆఫీస్‌పై దాడి చేస్తే తిప్పికొడతాం" అని కాంగ్రెస్ క్యాడర్ రంగంలోకి దిగాయి. ఈ వీధి పోరాటాలు రాబోయే ఎన్నికల్లో స్థానికంగా సీట్లు ఆశించే ద్వితీయ శ్రేణి నాయకులకు, కార్యకర్తలకు ఒక మైలేజ్ మరియు ఎన్నికల మూడ్‌ను తీసుకొచ్చా యి. తెలంగాణలో రాజకీయాలను కేవలం కాంగ్రెస్ వర్సెస్ బీజేపీగా మార్చాలనేది ఉభయ పార్టీల ఉమ్మడి వ్యూహం. ఈ ఘర్షణలను రెండు పార్టీలు స్థానిక ఎన్నికల ప్రచార అస్త్రాలుగా వాడుకోనున్నాయి. కాంగ్రెస్ పార్టీ తమ "వెయ్యిరోజుల సంక్షేమ పాలనను" దెబ్బతీయడానికే బీజేపీ ఇ లాంటి దాడులు చేస్తోందని స్థానిక ఓటర్లకు చెబుతుంది. మరోవైపు, బీజేపీ ఈ ఘర్షణలను చూపిస్తూ కాంగ్రెస్ రౌడీయిజం చేస్తోందని, తామే ప్రత్యామ్నాయం అని స్థానిక ఎన్నికల మేనిఫెస్టో లో చేర్చే అవకాశం ఉంది. దీనివల్ల క్షేత్రస్థాయి ఓటర్లు ఈ రెండు పార్టీల వైపే ఆలోచించేలా పోలరైజ్ అవుతారు. ఉమ్మడి నల్లగొండ మరియు దక్షిణ తెలంగాణ జిల్లాల్లోని గ్రామాల్లో బీఆర్ఎస్‌కు ఇంకా బలమైన నెట్‌వర్క్ ఉంది. ఆ నెట్‌వర్క్‌ను దెబ్బతీయడమే లక్ష్యం. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామీణ ఓటర్లు ఎప్పుడూ యాక్టివ్‌గా ఉండే పార్టీ వైపే మొగ్గు చూపుతారు. ఈ ఘర్షణల వల్ల బీఆర్ఎస్ క్షేత్రస్థాయిలో రేసులో వెనకబడిందనే భావన గ్రామాల్లో బలపడితే, ఆ పార్టీ అభ్యర్థులు, ఓటర్లు స్థానిక ఎన్నికల నాటికి కాంగ్రెస్ లేదా బీజేపీ వైపు జంప్ అయ్యే ప్రమాదం ఉంది. ముఖ్యంగా యాంటీ–ఇన్కంబెన్సీ (ప్రభుత్వ వ్యతిరేక) ఓటు బీఆర్ఎస్‌కు పడకుండా తమ వైపు తిప్పుకోవాలనేది బీజేపీ స్థానిక ఎన్నికల వ్యూహం.

## బీసీ కార్డు


స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపు, కులగణన అంశాలపై ఇప్పటికే రాష్ట్రంలో పెద్ద ఎత్తున చర్చ నడుస్తోంది. నల్లగొండ బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి (బీసీ నేత) ని వాసంపై కాంగ్రెస్ శ్రేణులు చేసిన దాడిని బీజేపీ స్థానిక ఎన్నికల్లో ఒక బలమైన ప్రచార అస్త్రం గా మార్చుకోనుంది. గ్రామాల్లో మెజారిటీగా ఉండే బీసీ సామాజిక వర్గ ఓటర్లను ఆకట్టుకోవడానికి.. "కాంగ్రెస్ అధికార బలంతో బీసీ నాయకులను అణచివేస్తోంది" అనే సెంటిమెంట్‌ను బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో గ్రామగ్రామాన తీసుకెళ్లే వ్యూహాన్ని రచిస్తోంది. దీనిని తిప్పికొట్టడానికి కాంగ్రెస్ కూడా తమ స్థానిక బీసీ నేతలను రంగంలోకి దించాల్సి వస్తుంది. "నల్లగొండలో రేగిన ఈ రాజకీయ చిచ్చు కేవలం ఒక శాంతిభద్రతల సమస్య కాదు. ఇది రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల వేదికపై ఆధిపత్యం కోసం కాంగ్రెస్, బీజేపీలు వేసిన ముందస్తు వ్యూహాత్మక అడుగు. క్షేత్రస్థాయిలో కేడర్‌ను ఉరకలెత్తించడం, బీఆర్ఎస్‌ను రేసు నుండి పక్కకు నెట్టడం, మరియు సామాజిక సమీకరణాలను తమకు అనుకూలంగా మార్చుకోవడమే లక్ష్యంగా ఇరు పార్టీ లు ఈ ఘర్షణలను వాడుకుంటున్నాయి. ఫలితంగా, రాబోయే స్థానిక పోరు మరింత ముఖాముఖిగా, ఉత్కంఠభరితంగా మారబోతోందని స్పష్టమవుతోంది."



# నేటిధాత్రి®

22ND ANNIVERSARY

తెలుగు వార్త పత్రిక



గురువారం 03-09-2026 పేజీలు : 12 CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES సంపుటి : 22 సంచిక : 143 రూ॥ 6.00







చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేందర్ రావ్
9063524136, 9908658888

# Nalgonda politics set to alter voter equations



- BJP strives to prove itself as the alternative in the state
- BJP State President Ramchander Rao placed under house arrest
- Frequent house arrests of opposition leaders proving troublesome for the Revanth government
- Controversy spreads from Hyderabad to Nalgonda
- BRS lagging behind in this episode
- BJP attempts to gain a foothold in the Congress stronghold
- Political landscape shifts to a Congress vs. BJP contest
- BJP calls for the burning of effigies across the state
- BJP attempts to escalate the controversy statewide
- BRS adopts a 'wait-and-watch' approach
- Underlying the dispute is a strategic move for the upcoming local body elections



**Hyderabad , Neti Dhathri:**
With local body elections approaching in Telangana, both Congress and BJP cadres are acting aggressively to assert their presence on the ground. As the main opposition party, BRS, appears to be lagging slightly, the BJP is making concerted efforts to establish itself as the viable alternative in the state, fueling these escalating confrontations. The fact that the BJP has staged such significant protests in Minister Komatireddy Venkat Reddy's constituency—considered a Congress stronghold—highlights not only long-standing animosity between the parties but also a fierce struggle for political dominance. By repeatedly placing opposition leaders under house arrest risks creating the perception that the Revanth Reddy government is stifling the opposition's voice. However, the government defends the police action, maintaining it was taken solely to uphold law and order.

### Political Tension Following Nalgonda Clashes

Direct clashes between Congress and BJP cadres in Nalgonda on the night of Monday (August 31, 2026) have sparked intense political tension across the state. A dispute that originated in Hyderabad spread to Nalgonda, turning the area into a battleground. Congress members were outraged by reports that local BJP cadres had "purified"—by washing down—the venue in Haldwani, Uttarakhand, where AICC President Mallikarjun Kharge had delivered a speech. Protesting this incident Telangana Youth Congress activists, led by state president Jakkidi Shiva Charan Reddy, laid siege to the BJP state office in Nampally. During the protest, they burned an effigy of Prime Minister Modi and smeared black ink on the BJP office's rear gate. A tense situation ensued, marked by scuffles and confrontations between the Congress activists and BJP cadres present at the scene. Led by BJP District President Nagam Varshit Reddy, party activists stormed the former camp office of Minister Komatireddy Venkat Reddy in Srinagar Colony. There, they burned an effigy of the Minister and tore down a flex banner at the entrance. When they attempted to enter the office, security personnel shut the gates. Enraged BJP activists hurled eggs and tomatoes at the office before leaving the premises. Upon learning of the attack on the Minister's camp office, Congress cadres gathered in large numbers at the Clock Tower center in Nalgonda. Congress MLC Kethavath Shankar Naik strongly condemned the incident. In a severe retaliatory move, over 50 activists led by Congress leader Burri Srinivas Reddy targeted the residence of BJP District President Nagam Varshit Reddy on Devarakonda Road. They barged into the house while Varshit Reddy was away and destroyed furniture and electronic appliances. They verbally abused and physically assaulted Varshit Reddy's mother, Sridevi, and other family members. Subsequently when Congress cadres attempted to lay siege to the BJP office near the RTC bus stand BJP activists inside bolted the doors. Amidst the ensuing chaos, stones were pelted from the building, causing a severe head injury to Police Constable K. Balakoti, who was trying to maintain law and order. BJP leader Laxman and others expressed strong outrage over the physical assault by Congress cadres on the mother, maternal uncle, and other family members of Varshit Reddy. Police intervened when Congress activists attempted to attack the BJP district office near the RTC bus stand; a police constable sustained a severe head injury during the ensuing scuffle. To maintain law and order in Nalgonda town, police deployed heavy security forces at the Minister's camp office and BJP offices. Amidst the attacks by Congress, Nagam Varshit Reddy and other activists took shelter inside the BJP office, locking the doors from within. Congress MLC Shankar Naik demanded that the PD Act be immediately invoked against Nagam Varshit Reddy for the attack on the Minister's office. A controversy that originated at the national level (Uttarakhand) escalated into a high-stakes political battle in Hyderabad, ultimately leading to severe violence involving attacks on the homes and offices of leaders from both parties in Nalgonda.

### BJP State President Ramchander Rao Placed Under House Arrest

On Tuesday morning, BJP State President Ramchander Rao prepared to leave Hyderabad to console the family of Nagam Varshit Reddy—the Nalgonda BJP District President, who had been injured in an attack by Congress cadres the previous Monday night. The police administration anticipated that his visit to Nalgonda could further deteriorate the law-and-order situation there. Consequently, a heavy police force was deployed at his residence in Tarnaka, Hyderabad, in the early hours of Tuesday. When he attempted to step out of his home, the police stopped him and placed him under house arrest. Subsequently, to prevent escalating tensions, the police formally took him into custody. Expressing outrage over the police detention, N. Ramchander Rao lashed out at the Congress government. He noted that he had been placed under house arrest twice within a span of just three days—first to prevent him from supporting protesting polytechnic students, and now to stop him from visiting Nalgonda. He questioned whether it was wrong to express solidarity with the family of a party worker who had been attacked. He condemned the action, stating it was appalling to detain opposition leaders who were visiting victims while ignoring the Congress goons who had carried out the attacks. He lashed out, asserting that an extremely autocratic and anti-democratic atmosphere currently prevails in Telangana—one that is worse than the days of the Emergency under Indira Gandhi. Following Ramchander Rao's arrest, the police in Nalgonda went on high alert. Restrictions have been imposed to prevent leaders and cadres from both parties from moving around in groups. Special police pickets have been set up at Minister Komatireddy Venkat Reddy's camp office, as well as at the BJP district office and the residence of Nagam Varshit Reddy. Police have registered cases and are investigating the BJP activists who attacked the minister's office and the Congress cadres who vandalized Varshit Reddy's home.

### Signs of the dispute escalating statewide

Protesting the house arrest of Ramchander Rao, the BJP has called for the burning of effigies of the Congress government at district headquarters across Telangana. Consequently, there are indications that this dispute could spill over from Nalgonda and escalate into a statewide conflict. The BJP has launched a widespread campaign alleging a complete breakdown of law and order in the state and accusing the Revanth Reddy government of using the police to suppress the opposition's voice. Meanwhile, the BRS—the principal opposition party in Telangana—is closely monitoring these developments. While criticizing the Congress party's authoritarian attitude and noting the BJP's criticisms, BRS leaders allege that both national parties are manufacturing tensions to divert attention from genuine public issues such as loan waivers and unemployment. Although Chief Minister Revanth Reddy is currently visiting Delhi, he is reportedly in constant touch with the DGP to review the law and order situation in the state. Congress sources have made it clear that no one—regardless of their stature—will be spared if they attack government properties or the offices of public representatives; the party will not hesitate to invoke the PD Act against those who take the law into their own hands. These clashes are transforming the political landscape in Telangana into a direct contest between the Congress and the BJP. While the BJP aims to diminish the BRS's presence and emerge as the primary alternative force in the upcoming local body elections, the Congress is strategically moving to firmly curb the BJP's aggressive stance at the grassroots level. Meanwhile, N. Ramchander Rao, currently under house arrest, once again took to social media to criticize the Congress's conduct: "On one hand, Congress leaders speak of Rahul Gandhi's 'Mohabbat Ki Dukaan' (Shop of Love), yet on the other, they use the power of office to orchestrate physical attacks on the homes of opposition activists. By placing me under house arrest while I was on my way to console the victims, the Revanth Reddy government has effectively admitted to its own failures. Our struggle will not cease." The top leadership of both parties shows no signs of easily overlooking these grassroots-level confrontations; while the Congress views the incident as an affront to a minister's office, the BJP is attempting to capitalize on the situation by framing it as an example of the political harassment it faces in the state.

### The Changing Political Landscape of the State

Events such as the violent clashes in Nalgonda, the siege of the BJP office in Hyderabad, and the house arrest of Ramchander Rao are rapidly altering the political landscape of Telangana. The BJP is successfully conveying the message to the public that it is the true alternative to the Congress party in the state. With the BRS remaining silent, this presents a major opportunity for the 'Lotus party' to demonstrate that it is playing the role of the principal opposition by engaging in street-level protests. The BJP is leveraging incidents like the house arrest of state leader Ramchander Rao and the vandalism of the Nalgonda district president's home to its advantage. These events are fostering a sense of emotional unity among party ranks across the state and energizing the cadre for the upcoming elections. The BJP is gaining political mileage by capitalizing on the sympathy generated by the fact that Congress activists attacked a leader's home—specifically targeting women (the district president's mother) in the process.

### Congress vs. BJP

These clashes have effectively transformed Telangana politics into a direct contest between the Congress and the BJP. Revanth Reddy's strategy to sideline the BRS in political discourse appears to have succeeded here. Having been in power for over a thousand days, Congress cadres demonstrated their strength on the ground by making it clear that they would not tolerate attacks on the camp office of their minister (Komatireddy). Throughout this entire episode, the BRS has remained a mere spectator. The media and public attention are entirely focused on the clashes between the Congress and the BJP. Consequently, the struggles undertaken by the BRS regarding public issues—such as loan waivers—are failing to gain prominence amidst this political turmoil. If the perception takes hold among the public that the BRS—which claims to be the principal opposition in Telangana—is lagging behind the BJP in grassroots agitation, it could deal an irreparable blow to the party in the upcoming local body elections. The BJP is successfully branding the Revanth government as "fascist" or akin to "Emergency-era rule," citing the repeated house arrests of opposition leaders and physical attacks by Congress cadres on their residences. Occurring at a time when the government is celebrating a thousand days of its administration, such violent clashes—including incidents where a police constable suffered a head injury—cast a shadow over the government's handling of law and order. This situation risks generating negative sentiment among neutral voters.

### BJP Reaping Benefits

For now, the BJP is gaining political ground through these grassroots struggles, while the BRS is struggling to maintain its relevance. Although the Congress party has demonstrated political dominance, it faces criticism regarding its performance as the ruling party—specifically concerning the maintenance of law and order and respect for democratic values. This "polarization politics" is set to significantly influence the division of votes in the upcoming local body elections. The violent clashes in Nalgonda and the undivided South Telangana region (Khammam, Mahabubnagar, and Nalgonda) are not merely a temporary political uproar; they are poised to have a long-term impact on voter mobilization in these areas, particularly regarding the upcoming local body elections.

### Lotus Expands into Congress Stronghold

Southern Telangana, including Nalgonda, has historically been a stronghold for the Congress or Left (Communist) parties. The BJP has traditionally lacked a significant vote bank or a strong grassroots cadre in this region. By engaging in a direct confrontation—specifically within the constituency of a top leader like Minister Komatireddy Venkat Reddy—the BJP has signaled its willingness to take significant risks to strengthen its presence here. These clashes have brought BJP cadres, who were previously low-profile, out onto the streets. Voters who traditionally opposed the Congress used to gravitate towards the BRS; however, the BJP's current aggressive stance is fostering a belief that it alone possesses the strength to challenge the Congress, potentially shifting that anti-Congress vote bank toward the BJP. Politics in the undivided Nalgonda district has revolved around the Komatireddy brothers (Venkat Reddy and Rajagopal Reddy) for decades. The attack on the Minister's office posed a challenge to their personal prestige; in response, Komatireddy's followers demonstrated their dominance by vandalizing the BJP district president's home. Yet, there is a risk that such factionalism or violent politics could alienate local neutral voters. Ordinary voters who desire peace may view the overzealousness of the Congress cadre negatively.

### BRS Cadre in Disarray

The BRS suffered massive seat losses in Southern Telangana during the last Assembly elections. Nevertheless, the party retains a strong foothold in local bodies. With the current conflict highlighting only the Congress and the BJP, BRS ranks and voters have been thrown into political confusion. The BRS leadership fears that remaining silent at the grassroots level could risk losing its cadre to the BJP. Any resurgence of the BJP in Southern Telangana would likely occur through the direct splitting of BRS votes. Social equations involving the Reddy and BC communities (particularly the Yadav, Goud, and Mudiraj groups) are crucial in Nalgonda politics. The BJP is aggressively propagating the narrative at the grassroots level that Congress leaders (specifically from the Reddy community) attacked the residence of Nagam Varshit Reddy, the BJP's Nalgonda district president (who belongs to the BC community). By framing this incident as an "attack on a BC leader by upper-caste Congress leaders," the BJP is strategically attempting to woo Nalgonda's substantial BC vote bank—a move that is causing some concern for the Congress. Indeed, this incident marks a turning point in the voter dynamics of Southern Telangana. It serves as a reminder for the Congress to be more vigilant in protecting its stronghold, while simultaneously creating new political space for the BJP in the region. It has also compelled the BRS to step in immediately to prevent the erosion of its traditional vote bank.

### Strategies for Upcoming Local Elections

A closer look at the tensions that unfolded in Nalgonda today reveals that this was not merely a spontaneous clash; underlying it are strategic maneuvers ahead of the upcoming local body elections (covering Gram Panchayats, MPTCs, ZPTCs, and municipalities). For a party to succeed in local body elections, its village-level cadre must be highly active. Through these confrontations, both the Congress and the BJP have stoked political fervor among their workers. The BJP cadre declared they would not tolerate attacks on their leader's home, while the Congress cadre vowed to retaliate against attacks on their minister's office. These street-level skirmishes have generated political momentum and an election-ready atmosphere for the second-tier leaders and activists aspiring for local seats. Both parties share a common strategy: to transform the political landscape in Telangana into a direct contest between the Congress and the BJP. They intend to leverage these clashes as campaign tools for the local elections. The Congress party will likely tell local voters that the BJP is instigating such attacks to undermine its "thousand days of welfare-oriented governance." Conversely, the BJP is likely to highlight these incidents to portray the Congress as engaging in "rowdyism" and to position itself as the viable alternative in its local election manifesto. Consequently, voters at the grassroots level are likely to become polarized, focusing their attention on these two parties. The BRS still maintains a strong network in the villages of the erstwhile Nalgonda district and across southern Telangana; the objective is to undermine that network. In local body elections, rural voters tend to gravitate towards the party that demonstrates active engagement on the ground. If the perception takes hold in villages that the BRS is falling behind in the race due to these conflicts, there is a risk that the party's candidates and voters might switch allegiance to the Congress or BJP by the time the local elections arrive. Specifically, the BJP's strategy for the local elections is to divert the anti-incumbency vote away from the BRS and towards itself.

### The BC Card

A major debate is already underway across the state regarding the increase in BC (Backward Classes) reservations and the issue of a caste census in the context of local body elections. The BJP intends to turn the attack launched by Congress cadres on the residence of Nalgonda BJP District President Nagam Varshit Reddy—who is a BC leader—into a potent campaign weapon. To woo the BC voters, who constitute a majority in the villages, the BJP is devising a strategy to propagate the sentiment that "the Congress is suppressing BC leaders using the power of office" during its village-level campaign. To counter this narrative, the Congress will also be compelled to field its own local BC leaders. The political flare-up in Nalgonda is not merely a law-and-order issue; it is a preemptive strategic move by both the Congress and the BJP to establish dominance ahead of the upcoming local body elections. Both parties are leveraging these clashes to galvanize their grassroots cadres, sideline the BRS, and tilt social equations in their favor. Consequently, it is evident that the impending local electoral battle is set to become a high-stakes, head-to-head contest.





22nd ANNIVERSARY

# నేటిధాత్రి

తెలుగు వార్త పత్రిక

గురువారం 03-09-2026 పేజీలు : 12 | CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES | సంపుటి : 22 సంచిక : 143 రూ॥ 6.00

## నదుల అనుసంధానమే అంతిమ లక్ష్యం

### ప్రతి ఎకరాకు నీరిస్తా: చంద్రబాబు



అనకాపల్లి, నేటిధాత్రి:

ఆంధ్రప్రదేశ్‌లో అన్ని నదులను అనుసంధానం చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ప్రభుత్వ అంతిమ లక్ష్యమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. ఉత్తరాంధ్రకు గోదావరి జలాలను విడుదల చేసిన అనంతరం ఆయన జలహారతి ఇచ్చారు. పోలవరం, వెలిగొండతో పాటు రాష్ట్రంలోని 12 ప్రధాన ప్రాజెక్టులను 2028 నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని తెలిపారు. నీరు ఉంటేనే వ్యవసాయం, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు. ఉత్తరాంధ్రను ఉత్తమ ఆంధ్రగా తీర్చిదిద్దుతామని, అనకాపల్లిని పారిశ్రామికంగా అభివృద్ధి చేస్తామని చంద్రబాబు వెల్లడించారు.

## రామాలయ ట్రస్ట్ సీఈఓగా జితేంద్ర మిశ్రా

### 39 ఏళ్ల వైమానిక దళ సేవల అనుభవం



అయోధ్య, నేటిధాత్రి:

అయోధ్య శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సీఈఓగా మాజీ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రాను నియమించారు. 5,585 దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ట్రస్ట్ కమిటీ ఈ నిర్ణయం తీసుకుంది. 39 ఏళ్లపాటు భారత వైమానిక దళంలో సేవలందించిన ఆయన గతంలో వెస్ట్రన్ కమాండర్‌గా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ట్రస్ట్‌లో ముగ్గురు కొత్త సభ్యులను కూడా నియమించారు. ఇటీవలి విరాళాల దుర్వినియోగం ఆరోపణల నేపథ్యంలో ట్రస్ట్ వ్యవస్థలో మార్పులు చేపట్టడం ప్రాధాన్యం సంతరించుకుంది

## కూకట్‌పల్లిలో భూముల ధరలకు రెక్కలు

### గజం గరిష్ఠ ధర రూ.2.70 లక్షలు



హైదరాబాద్, నేటిధాత్రి:

కేపీహెచ్‌బీ 7వ ఫేజ్‌లో హౌసింగ్ బోర్డు నిర్వహించిన బహిరంగ వేలంలో భూముల ధరలు రికార్డు స్థాయికి చేరాయి. 16 ఎంఐజీ ఓపెన్ ప్లాట్లు విక్రయించగా గజం గరిష్ఠంగా రూ.2.70 లక్షలకు అమ్ముడైంది. కనీస ధర రూ.1.60 లక్షలుగా నిర్ణయించినప్పటికీ బిడ్డర్ల పోటీతో ధరలు భారీగా పెరిగాయి. మొత్తం 19 మంది బిడ్డర్లు పాల్గొన్నారు. 16 ప్లాట్ల విక్రయం ద్వారా హౌసింగ్ బోర్డుకు రూ.47.14 కోట్ల ఆదాయం సమకూరింది. గజం సగటు ధర రూ.1.79 లక్షలుగా నమోదైంది.

## మరో 10 మంది నకిలీ వైద్యుల అరెస్టు

### ఏకకాలంలో దాడులు.. 10 క్లినిక్‌లు సీజ్




హైదరాబాద్, నేటిధాత్రి:

అర్హతలు లేకున్నా వైద్యులుగా చెలామణి అవుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరో 10 మంది నకిలీ వైద్యులను పోలీసులు అరెస్టు చేశారు. సైబరాబాద్ ఎస్‌వోటీ, వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సంయుక్తంగా మేడ్చల్-మల్కాజిగిరి, సంగారెడ్డి జిల్లాల్లో దాడులు నిర్వహించారు. పేట్‌బషీరాబాద్, మేడ్చల్, జగద్గిరిగుట్ట, సూరారం, పటాన్‌చెరు, ఆర్‌సీ పురం పరిధిలోని 10 నకిలీ క్లినిక్‌లను సీజ్ చేశారు. టెన్త్, ఇంటర్, బీకాం వంటి విద్యార్హతలతోనే క్లినిక్‌లు నిర్వహిస్తూ సెలైన్లు, ఐవీ ఫ్లూయిడ్స్ ఎక్కిస్తున్నట్లు గుర్తించారు. భారీగా గడువు తీరిన మందులు, వైద్య పరికరాలను స్వాధీనం చేసుకున్నారు. నకిలీ వైద్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ కోటి రెడ్డి హెచ్చరించారు.



- మామునూరు పనులు వేగవంతం చేయండి
- ఆదిలాబాద్‌కు కార్గో, ప్యాసింజర్ టెర్మినల్ ఏర్పాటు చేయాలి
- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడుతో సీఎం రేవంత్ కీలక భేటీ

## తెలంగాణకు ఎగిరొస్తున్న కొత్త విమానాశ్రయాలు!

- రెండు వారాల్లో మామునూరు టెండర్లు.. డిసెంబర్‌లో శంకుస్థాపన
- హెలీ టూరిజం, హుస్సేన్‌సాగర్‌లో సీ ప్లేన్‌పై కూడా చర్చలు



న్యూఢిల్లీ, నేటిధాత్రి:

తెలంగాణలో విమానయాన రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోంది. ఆదిలాబాద్, మామునూరు విమానాశ్రయాల అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కోరారు. ఢిల్లీలోని రాజీవ్‌గాంధీ భవన్‌లో బుధవారం జరిగిన కీలక సమావేశంలో తెలంగాణ విమానాశ్రయాలు, హెలీ టూరిజం, సీ ప్లేన్ సేవలపై విస్తృతంగా చర్చించారు.

మామునూరు విమానాశ్రయానికి అవసరమైన భూ సేకరణను రాష్ట్ర ప్రభుత్వం పూర్తి చేసిందని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విమానాశ్రయ నిర్మాణ పనులకు సంబంధించిన టెండర్లను రెండు వారాల్లో పిలిచి, డిసెంబర్ నాటికి ఖరారు చేస్తామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు హామీ ఇచ్చారు. అదే నెలలో పనులకు శంకుస్థాపన చేస్తామని వెల్లడించారు. ఆదిలాబాద్ విమానాశ్రయంలో కార్గో, ప్యాసింజర్ టెర్మినల్‌తో పాటు ఎంఆర్‌వో వసతులు ఏర్పాటు చేయాలని సీఎం కోరారు. రన్‌వే విస్తరణకు సంబంధించిన అంశాలపై రక్షణ, పౌర విమానయాన శాఖల సంయుక్త సమావేశం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో హెలికాప్టర్ల ద్వారా హెలీ టూరిజాన్ని అభివృద్ధి చేయాలని సీఎం ప్రతిపాదించారు. దీంతో రాష్ట్రంలోని పర్యాటక ప్రాంతాలకు మరింత ప్రాచుర్యం లభిస్తుందని పేర్కొన్నారు. హుస్సేన్‌సాగర్‌లో సీ ప్లేన్ ల్యాండింగ్‌కు సంబంధించిన సాధ్యాసాధ్యాల నివేదికను రెండు వారాల్లో రాష్ట్ర ప్రభుత్వానికి అందజేస్తామని పౌర విమానయాన శాఖ అధికారులు తెలిపారు.

## ఇన్వెస్ట్ తెలంగాణలో రక్షణ ఎక్స్‌పో ప్రారంభించండి

### కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు సీఎం రేవంత్ వినతి

న్యూఢిల్లీ, నేటిధాత్రి:

ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026లో నిర్వహించనున్న రక్షణ ఎక్స్‌పోను ప్రారంభించాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కోరారు. డిసెంబర్ 7 నుంచి 9 వరకు భారత్ ఫ్యూచర్ సిటీలో జరిగే సదస్సుకు హాజరుకావాలని ఆహ్వానించారు.

రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాల ప్రదర్శనలు, ఎయిర్ షో, అత్యాధునిక రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు నిర్వహించనున్నట్లు వివరించారు. సూర్యకిరణ్, సారంగ్ ఏరోబాటిక్ బృందాలతో పాటు భారత వైమానిక దళం విమానాల ప్రదర్శనకు సహకరించాలని కోరారు.

హెచ్‌ఏఎల్, బీఈఎల్, బీడీఎల్, డీఆర్‌డీవో వంటి సంస్థలు పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆదిలాబాద్ విమానాశ్రయానికి మరో 750 ఎకరాల భూమి సేకరించేందుకు రాష్ట్రం సిద్ధంగా ఉందని తెలిపారు. మహబూబ్‌నగర్‌లో డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు 416 ఎకరాల భూమిని నామమాత్రపు లీజుతో కేటాయించనున్నట్లు సీఎం వివరించారు.

## నాపై చర్యల ముందు.. రేవంత్ సంగతే చూడండి!

### "రెడ్లకో న్యాయం.. బీసీలకో న్యాయమా?"



- పదేళ్లు నేనే సీఎంనని ఎలా చెబుతారు?
- ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో భేటీ అనంతరం మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, నేటిధాత్రి:

తనపై చర్యలు తీసుకునే ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కూడా అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సంచలన డిమాండ్ చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలతో సమావేశమైన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె.. సీఎం రేవంత్‌రెడ్డిపై నేరుగా విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్‌రెడ్డి ఎలా చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్ర మంత్రివర్గంలోని ఇతర మంత్రులపై కూడా అనేక ఆరోపణలు ఉన్నాయని, వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. బీసీ అయిన తనకు ఒక న్యాయం, ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయం

05లో

## వెయ్యి రోజుల అభివృద్ధిపై చర్చకు రండి

### బీఆరఎస్‌కు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్

హైదరాబాద్, నేటిధాత్రి:

కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఘాటుగా స్పందించారు. ఛార్జ్‌షీట్లు విడుదల చేయడం కాదని, దమ్ముంటే అసెంబ్లీలో అభివృద్ధిపై చర్చకు రావాలని కేటీఆర్, హరీశ్‌రావుకు సవాల్ విసిరారు.

వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలను వాట్సాప్ ద్వారా పంపిస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌లో అబద్ధాలు తప్ప మరేమీ లేవని మండిపడ్డారు. గత ప్రభుత్వ పథకాలను కొనసాగిస్తూనే కొత్త సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నామని చెప్పారు.

బీఆర్ఎస్ పదేళ్ల పాలనకు, కాంగ్రెస్ రెండున్నరేళ్ల పాలనకు మధ్య బహిరంగ చర్చకు సిద్ధమా అని



ప్రశ్నించారు. బీఆర్ఎస్ 2014-18 మ్యానిఫెస్టో, కాంగ్రెస్ 2023 మ్యానిఫెస్టోపై కూడా చర్చిద్దామని సవాల్ చేశారు. ఇంకా రెండున్నరేళ్ల పాలనా సమయం ఉందని, అప్పుడే కేటీఆర్‌కు తొందర ఎందుకని ఎద్దేవా చేశారు.

## కాంగ్రెస్‌లో కుమ్ములాటలు కొత్తేం కాదు

### హద్దు దాటితే చర్యలు: ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

హనుమకొండ, నేటిధాత్రి:

కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, ఆ పార్టీలో అంతర్గత చర్చలు, కుమ్ములాటలు కొత్తేమీ కాదని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. బుధవారం హనుమకొండలోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

కాంగ్రెస్ పార్టీలో నాయకుల మధ్య చర్చలు,భిన్నాభిప్రాయాలు జరుగుతూనే ఉంటాయని అన్నారు. అయితే అవి పరిమితులు దాటితే పార్టీ అధిష్ఠానం తగిన చర్యలు తీసుకుంటుందని స్పష్టం



చేశారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ కడియం కావ్య మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రెండున్నరేళ్లలో 70 వేల ఉద్యోగాలు ఇచ్చిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలకే కాకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ డబుల్ బెడ్‌రూం, ఇందిరమ్మ ఇళ్ల పథకాల ప్రయోజనాలు అందిస్తున్నామని తెలిపారు.

అనంతరం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నాయకులు నివాళులర్పించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు ఇనుగాల వెంకట్రామిరెడ్డి, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో విఫలం.. ఎటు చూసినా విధ్వంసమే!

### కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనపై బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్




- జలద్రోహం చేస్తున్న జలగల పాలన అంటూ కేటీఆర్ ధ్వజం
- అతిపెద్ద మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో అని విమర్శలు
- వెయ్యి రోజుల్లో రూ.4.50 లక్షల కోట్ల అప్పులు చేశారన్న ఆరోపణ
- రుణమాఫీ, ఉద్యోగాలు, పెన్షన్లు అన్నీ మోసపూరిత హామీలేనని మండిపాటు
- కాళేశ్వరంపై కక్షతో రైతులను శిక్షిస్తున్నారని విమర్శ
- కేసీఆర్ నిర్మించిన వ్యవస్థలను రేవంత్ ప్రభుత్వం కుప్పకూల్చిందన్న హరీశ్‌రావు

హైదరాబాద్, నేటిధాత్రి:

కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో ఘోరంగా విఫలమై తెలంగాణను విధ్వంసం వైపు నెట్టిందని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల పాలనపై బుధవారం బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్ విడుదల చేసింది. తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి హరీశ్‌రావుతో కలిసి కేటీఆర్ ఈ ఛార్జ్‌షీట్‌ను ఆవిష్కరించారు.

కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలన కాదని, ప్రజలకు పీడనగా మారిందని కేటీఆర్ మండిపడ్డారు. ఎటు చూసినా విధ్వంసం, వికృతమే కనిపిస్తోందని విమర్శించారు. జలద్రోహం చేస్తున్న జలగల పాలన రాష్ట్రంలో కొనసాగుతోందని ఆరోపించారు. ఈ శతాబ్దంలోనే అతిపెద్ద రాజకీయ మోసం కాంగ్రెస్ మేనిఫెస్టో అని ధ్వజమెత్తారు. రాష్ట్ర అభివృద్ధి పనులు లేకుండానే ప్రభుత్వం భారీగా అప్పులు చేసిందని ఆరోపించారు. వెయ్యి రోజుల కాలంలో రూ.4.50 లక్షల కోట్ల మేర అప్పులు చేశారని పేర్కొన్నారు. కాంగ్రెస్ అసమర్థత ప్రో మ్యాక్స్, అవినీతి అల్టిమేట్ మ్యాక్స్, అరాచకం ఐమ్యాక్స్ స్థాయికి చేరిందని ఎద్దేవా చేశారు.

రూ.50 వేల కోట్ల రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చి కేవలం రూ.20 వేల కోట్లకే పరిమితం చేశారని కేటీఆర్ ఆరోపించారు. రుణమాఫీ చేయకుండానే మెజారిటీ రైతులకు కుచ్చుటోపీ పెట్టారని విమర్శించారు. కేసీఆర్ తెలంగాణను దేశానికే అన్నపూర్ణగా తీర్చిదిద్దితే కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని సంక్షోభంలోకి నెట్టిందన్నారు.

### రైతుబంధు బంద్.. రాహుల్ బంధు మొదలు!

కాంగ్రెస్ పాలనలో రైతుబంధు పథకం నిలిచిపోయి రాహుల్ బంధు మొదలైందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ కక్షతో రైతులను శిక్షిస్తున్నారని ఆరోపించారు. మిస్ వరల్డ్ పోటీలు, మెస్సీ వంటి కార్యక్రమాలకు భారీగా నిధులు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం రైతులకు సాగునీరు అందించేందుకు మాత్రం ఖర్చు పెట్టడం లేదని విమర్శించారు.

గోదావరి, కృష్ణా జలాల వాటాల్లో తెలంగాణకు అన్యాయం జరుగుతున్నా ప్రభుత్వం సమర్థవంతంగా స్పందించడం లేదని ఆరోపించారు. చంద్రబాబుకు చంచాగిరి చేస్తూ తెలంగాణ జల ప్రయోజనాలను తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు.

### జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్‌లెస్ క్యాలెండర్

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ ఇచ్చారని ఆరోపించారు. ఢిల్లీలో ప్రజాస్వామ్యంపై ఉపన్యాసాలు చెప్పే కాంగ్రెస్ నేతలు తెలంగాణలో మాత్రం ఉద్యోగాల కోసం పోరాడుతున్న నిరుద్యోగులపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు.

### భూములపై కబ్జా ఆరోపణలు

పేదల భూములను నిషేధిత జాబితాలో చేర్చి కమీషన్లకు పాల్పడుతున్నారని కేటీఆర్ ఆరోపించారు. రాష్ట్ర సంపదను కొల్లగొట్టే విషయంలో ముఖ్యమంత్రి, మంత్రుల మధ్యే పోటీ నెలకొందని విమర్శించారు. ఢిల్లీలో మంత్రిపదవులు, రాజకీయ పదవుల కోసం కీచులాటలు తప్ప ప్రజా సమస్యలపై ప్రభుత్వానికి దృష్టి లేదన్నారు.

రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్నది అచ్చ కాంగ్రెస్ కాదని, పచ్చ కాంగ్రెస్ కాదని, లుచ్చ కాంగ్రెస్ అని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పార్టీ కోసం కష్టపడిన వారిని పక్కనపెట్టి మధ్యలో వచ్చిన వారికి పదవులు ఇస్తున్నారని ఆరోపించారు. ఆరు గ్యారంటీలు, 420 హామీల పేరుతో ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు.

### కేసీఆర్ కట్టిన ఇల్లు.. పెట్టిన పొయ్యిలా తెలంగాణను అప్పగిస్తే కుప్పకూల్చారు: హరీశ్‌రావు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉపనేత హరీశ్‌రావు మాట్లాడుతూ కేసీఆర్ ఎంతో కష్టపడి నిర్మించిన తెలంగాణ రాష్ట్ర వ్యవస్థలను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఒక్కొక్కటిగా కుప్పకూల్చుతోందని విమర్శించారు.

రాష్ట్రాన్ని సాధించిన తర్వాత కేసీఆర్ తన అపార అనుభవంతో తెలంగాణను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దారని పేర్కొన్నారు. తాగునీరు, సాగునీరు, వ్యవసాయం, విద్యుత్, వైద్యం తదితర అన్ని రంగాల్లో తెలంగాణను అగ్రగామిగా నిలిపారని తెలిపారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యా వ్యవస్థ, వైద్య రంగం, విద్యుత్, తాగునీరు, శాంతిభద్రతలు సహా అన్ని వ్యవస్థలు నిర్వీర్యమవుతున్నాయని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించగా ఇప్పుడు రైతులు విద్యుత్ కోసం ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో కనీసం మందులు కూడా అందని పరిస్థితి ఏర్పడిందని హరీశ్‌రావు విమర్శించారు. కేసీఆర్ కట్టిన ఇల్లు, పెట్టిన పొయ్యిలా రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వానికి అప్పగిస్తే దాన్ని మరింత అభివృద్ధి చేయాల్సింది పోయి నాశనం చేస్తున్నారని మండిపడ్డారు.

ఆరు గ్యారంటీల అమలులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. బాండు పేపర్లపై రాసిచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి వెయ్యి రోజులు గడిచినా నెరవేర్చలేదన్నారు.

ప్రజల సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు బీఆర్ఎస్ ఏడు రోజుల కార్యాచరణను చేపట్టిందని తెలిపారు. ప్రధాన ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడి కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

కార్యక్రమంలో మాజీ మంత్రులు సబితా ఇంద్రారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



●కాంగ్రెస్ సర్కార్ తీరుపై బీఆర్ఎస్ ధ్వజం
●ప్రజలకు ధైర్యం కల్పించేందుకే పోరాటం: ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి
●అంగట్లో అగ్రాసు పాట.. కాంగ్రెస్ ప్రభుత్వ హామీల పాట ఒక్కటే
●బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి
●ఈ నెల 8 వరకు హామీలపై నిరసనలు, ఫిర్యాదులు

## కాంగ్రెస్ ప్రభుత్వం హామీల గోల్‌మాల్‌పై

# సమరభేరి



నర్సంపేట, నేటిధాత్రి:
కాంగ్రెస్ ప్రభుత్వం హామీల గోల్‌మాల్‌పై బిఆర్ఎస్ పార్టీ సమరభేరి మోగించింది. కాంగ్రెస్ సర్కార్ తీరుపై ధ్వజమెత్తి నిరసన కార్యక్రమాలు చేపట్టింది. ఈ నేపథ్యంలో జనగామ మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ సమరభేరి నర్సంపేట ఇన్చార్జి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై తీవ్రంగా మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాల పట్ల ప్రజలకు ధైర్యం కల్పించేందుకే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమరభేరి చేపట్టారని ఆయన పేర్కొన్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీలు, 13 డిక్లరేషన్లను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో నర్సంపేటలో సమరభేరి కార్యక్రమం నిర్వహించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు సెప్టెంబర్ 2 నుంచి 8 వరకు రాష్ట్రవ్యాప్తంగా చేపట్టనున్న నిరసనల్లో భాగంగా బుధవారం పట్టణంలోని వరంగల్ రోడ్డు కూడలి వద్ద ఉన్న అమరవీరుల స్థూపం వద్ద ఆందోళన చేపట్టారు. బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకటనారాయణగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీగా తరలివచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 420 అడుగుల బ్యానర్‌ను ప్రదర్శిస్తూ హామీల అమలుపై నిలదీశారు.

### ప్రజలకు ధైర్యం ఇవ్వాల్సిన అవసరం ఉంది

బీఆర్ఎస్ సమరభేరి నర్సంపేట ఇన్‌చార్జి, జనగామ మాజీ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అమలుకు సాధ్యం కాని హామీలను ఇచ్చి రేవంత్‌రెడ్డి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. ఎన్నికల హామీల ప్రకారం ప్రభుత్వం ప్రజలకు ఎంత బాకీ ఉందో వివరించేలా బాకీ కార్డులను పంపిణీ చేస్తామని తెలిపారు. నర్సంపేటలో ఇప్పటికిప్పుడు ఎన్నికలు నిర్వహిస్తే బీఆర్ఎస్ అభ్యర్థి 50 వేల మెజార్టీతో గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని 118 నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ 97 స్థానాలను గెలుచుకోవడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజల్లో నెలకొన్న ఆవేదనను బయటపెట్టేందుకే కేటీఆర్ సమరభేరికి పిలుపునిచ్చారని తెలిపారు.

బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు ఏనుగుల రాకేష్‌రెడ్డి మాట్లాడుతూ.. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నాయకులు హామీల పాట పాడి అధికారంలోకి వచ్చారని, ఆ తర్వాత వాటిని అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ఆరు గ్యారెంటీల పేరుతో గోల్‌మాల్, డిక్లరేషన్ల పేరుతో మోసం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనలో ప్రజలు పడుతున్న ఇబ్బందులను ప్రజల ముందుకు తీసుకెళ్లేందుకే సమరభేరి కార్యక్రమాన్ని చేపట్టామని చెప్పారు. కేసీఆర్ పాలనలో తెలంగాణ వికాసం వైపు పయనించగా.. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం వెనుకబడిందని ఆరోపించారు. కేసీఆర్‌ది ఆత్మగౌరవ పోరాటమైతే.. కాంగ్రెస్‌ది ఆస్తుల పోరాటంగా మారిందని ఎద్దేవా చేశారు. తెలంగాణ కోసం కేసీఆర్ చావునోట్లో తలపెడితే.. రేవంత్‌రెడ్డి మాత్రం చంద్రబాబు చెప్పులు మోసే స్థాయికి దిగజారారని విమర్శించారు.ఆనాడు కెసిఆర్ ప్రభుత్వం వికాసం వైపు నడిస్తే నేడు కాంగ్రెస్ మూడేళ్ల పాలనలో తెలంగాణ 30 యేండ్ల విధ్వంసమై అభివృద్ధిలో వెయ్యిమైళ్ళ దూరంలోకి వెళ్లిందన్నారు.కెసిఆర్ ది ఆత్మగౌరవ పోరాటం అయితే నేడు
కాంగ్రెస్ పార్టీది ఆస్తుల పోరాటంగా మారిందని రాకేష్ రెడ్డి ఆరోపించారు.

### ట్రాఫిక్ జామ్.. పలువురు అదుపులోకి..

బీఆర్ఎస్ చేపట్టిన నిరసనతో వరంగల్ ప్రధాన రహదారిపై వాహనాలు నిలిచిపోయి కొద్దిసేపు ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని పలువురు ఆందోళనకారులను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ మాజీ చైర్మన్ గుగులోతు రామాస్వామినాయక్, జెడ్పీ మాజీ వైస్‌చైర్మన్ ఆకుల శ్రీనివాస్, బీఆర్ఎస్ నాయకులు రాయిడి రవీందర్‌రెడ్డి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు, శానబోయిన రాజ్‌కుమార్, నల్ల మనోహర్‌రెడ్డి, డాక్టర్ లెక్కల విద్యాసాగర్‌రెడ్డి, గోనె యువరాజు, బత్తిని శ్రీనివాస్, పొన్నం మొగిలి, మండల శ్రీనివాస్, నాగిశెట్టి ప్రసాద్,బండి ప్రవీణ్, దార్ల రమాదేవి,విజయరాణి,ఖాజాబీ,సునీత, బానోతు సారంగపాణి,గటికే అజయ్‌కుమార్, జక్క అశోక్, సంఘని సూరయ్య, మచ్చిక నర్సయ్య,అల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# చెత్త తొలగింపుపైనా చెత్త ఆరోపణలా?

## గ్రామాభివృద్ధిని అడ్డుకునేందుకు అసత్య ప్రచారం






గ్రామంలో పేరుకపోయిన చెత్తను తొలగిస్తున్న (ఫైల్ ఫోటో)

●పాఠశాల ప్రాంగణంలోని ప్రమాదకర చెత్త కుప్ప తొలగించాం
●పాత ఇనుప సామాను, రాళ్లు ఏరుకొని ప్రభుత్వ ఆస్తులంటూ ప్రచారం
●అభివృద్ధి పనులను అడ్డుకోవద్దు : నల్లబెల్లి సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్









గ్రామంలో పేరుకపోయిన చెత్తను తొలగిస్తున్న (ఫైల్ ఫోటో)



వర్ధన్నపేట, నేటిధాత్రి:
గ్రామంలో, పాఠశాలలో పరిసరాల పరిశుభ్రతలో భాగంగా సంవత్సరాల తరబడి పేరుకుపోయిన చెత్త కుప్పలను తొలగిస్తుంటే కొందరు వ్యక్తులు అనవసర ఆరోపణలు చేయడం సరికాదని నల్లబెల్లి గ్రామ సర్పంచ్ జక్కి అనిత శ్రీకాంత్ అన్నారు. వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామంలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం నిర్వహించి పలు వీధుల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించినట్లు తెలిపారు.
గ్రామ పాఠశాల ప్రాంగణంలో సంవత్సరాలుగా పేరుకుపోయిన చెత్త కుప్ప కారణంగా విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పాములు, తేళ్లు, ఇతర విషపూరిత జీవులు బయటకు వస్తాయనే భయంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు ఆందోళన చెందుతున్నారని తెలిపారు. వారి విజ్ఞప్తి మేరకు పాఠశాల ప్రాంగణంలోని చెత్త కుప్పను పూర్తిగా తొలగించినట్లు చెప్పారు.

### పాఠశాల అభివృద్ధి కోసం మట్టి చదును

చెత్త కుప్పను తొలగించిన అనంతరం వచ్చిన మట్టిని పాఠశాల ముందు భాగంలో పోసి చదును చేసినట్లు సర్పంచ్ తెలిపారు. పాఠశాల పరిసరాలను విద్యార్థులకు సురక్షితంగా, పరిశుభ్రంగా మార్చే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టామని పేర్కొన్నారు. అక్కడ ఉన్న పనికిరాని రాళ్లు, బండరాళ్లను కూడా తొలగించినట్లు వివరించారు.

### పాత సామాను ఏరుకొని తప్పుడు ప్రచారం

అయితే కొందరు వ్యక్తులు చెత్త ప్రాంతాలకు వెళ్లి పాత ఇనుప సామాను, మద్యం సీసాలు ఇతర వ్యర్థ వస్తువులను ఏరుకొని వాటి ఆధారంగా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని జక్కి అనిత శ్రీకాంత్ విమర్శించారు. పనికిరాని రాతిబండలను పక్కకు తీసి వాటిని ప్రభుత్వ ఆస్తులుగా చిత్రీకరిస్తూ గ్రామంలో అసత్య ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు.
గ్రామాభివృద్ధి పనులకు ఆటంకం కలిగించాలనే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా వివాదాలు సృష్టిస్తున్నారని తెలిపారు. మట్టి కుప్పల్లో ఉన్న రాళ్లను వేరు చేసి వెలికి తీసి, వాటిని ప్రభుత్వ ఆస్తులంటూ ప్రచారం చేయడం వెనుక దురుద్దేశం ఉందన్నారు.

### అభివృద్ధిని అడ్డుకోవద్దు

గ్రామంలో పరిశుభ్రత, స్వచ్ఛత, అభివృద్ధి కార్యక్రమాలకు నిరంతరం కృషి చేస్తున్న తమపై తప్పుడు ఆరోపణలు చేయడం బాధాకరమని సర్పంచ్ పేర్కొన్నారు. గ్రామ ప్రజలు వాస్తవాలను గుర్తించాలని, అసత్య ప్రచారాలను నమ్మవద్దని విజ్ఞప్తి చేశారు.
గ్రామంలో పేరుకుపోయిన చెత్తను తొలగించడం, పాఠశాల పరిసరాలను శుభ్రపరచడం, విద్యార్థులకు సురక్షిత వాతావరణం కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. అభివృద్ధి కార్యక్రమాలకు సహకరించాల్సిన వారు అనవసర ఆరోపణలతో అడ్డంకులు సృష్టించడం తగదన్నారు.

# నాపై చర్యల ముందు..
# రేవంత్ సంగతే చూడండి!





●"రెడ్లకో న్యాయం.. బీసీలకో న్యాయమా?"
●పదేళ్లు నేనే సీఎంనని ఎలా చెబుతారు?
●ఢిల్లీలో కాంగ్రెస్ పెద్దలతో భేటీ అనంతరం మంత్రి కొండా సురేఖ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, నేటిధాత్రి:
తనపై చర్యలు తీసుకునే ముందు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై కూడా అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని మంత్రి కొండా సురేఖ సంచలన డిమాండ్ చేశారు. ఢిల్లీలో కాంగ్రెస్ అధిష్ఠాన పెద్దలతో సమావేశమైన అనంతరం మీడియాతో మాట్లాడిన ఆమె.. సీఎం రేవంత్‌రెడ్డిపై నేరుగా విమర్శలు గుప్పించారు. పదేళ్ల పాటు తానే ముఖ్యమంత్రిగా ఉంటానని రేవంత్‌రెడ్డి ఎలా చెబుతారని ప్రశ్నించారు.
రాష్ట్ర మంత్రివర్గంలోని ఇతర మంత్రులపై కూడా అనేక ఆరోపణలు ఉన్నాయని, వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని నిలదీశారు. బీసీ అయిన తనకు ఒక న్యాయం, ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయం ఉంటుందా అని ప్రశ్నించారు. రెడ్డి సామాజిక వర్గానికి చెందిన పలువురు నేతలు అనుచిత వ్యాఖ్యలు చేసినప్పటికీ వారిపై చర్యలు తీసుకోలేదని పేర్కొన్నారు.

### నా బిడ్డ మాట్లాడితే నాకెందుకు శిక్ష?

తన కుమార్తె చేసిన వ్యాఖ్యలకు తనను బాధ్యురాలిని చేసి చర్యలు తీసుకోవడం ఎంతవరకు సమంజసమని కొండా సురేఖ ప్రశ్నించారు. ఇప్పటివరకు తనను రాజీనామా చేయాలని కానీ, మరో నిర్ణయం తీసుకోవాలని కానీ పార్టీ అధిష్ఠానం కోరలేదని తెలిపారు. తనకు సంబంధించిన అన్ని అంశాలను అధిష్ఠాన పెద్దలకు ఇప్పటికే రాతపూర్వకంగా వివరించానని చెప్పారు.

### ఖర్గేతో భేటీ.. అధిష్ఠానం నిర్ణయంపై ఉత్కంఠ

కాంగ్రెస్ అధిష్ఠానం పిలుపుతో ఢిల్లీకి వెళ్లిన కొండా సురేఖ బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో సమావేశమయ్యారు. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడాల్సి ఉందని తెలిపారు. అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూస్తున్నట్లు చెప్పారు.
రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఖర్గే సహా పార్టీ పెద్దలందరికీ రాష్ట్రంలోని పరిణామాలపై రాతపూర్వకంగా వివరాలు అందజేసినట్లు తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డిపై కూడా అధిష్ఠానం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

### సద్దుమణిగిందనుకున్న వివాదం మళ్లీ రగులుతుందా?

ఢిల్లీ చర్చలతో కొండా సురేఖ వ్యవహారం సద్దుమణిగిందని భావిస్తున్న సమయంలో ఆమె చేసిన తాజా వ్యాఖ్యలు కాంగ్రెస్‌లో మరోసారి రాజకీయ వేడిని పెంచాయి. అధిష్ఠానం వద్ద రాజీ ప్రయత్నాలు ఫలించలేదా? లేక తనపై చర్యలు తీసుకునే అవకాశాన్ని ముందుగానే ఊహించి సురేఖ ఎదురుదాడికి దిగారా? అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. మరోవైపు కొండా సురేఖ వ్యవహారంపై సీఎం రేవంత్‌రెడ్డి అధిష్ఠానానికి నివేదిక అందజేసినట్లు సమాచారం. ఆమెపై త్వరగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు ప్రచారం జరుగుతోంది. దీంతో కాంగ్రెస్ అధిష్ఠానం తీసుకోబోయే నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.

# జూటా పాలనకు కేరాఫ్ రేవంత్ సర్కారు

## 100 రోజుల హామీలు.. వెయ్యి రోజులు దాటినా అమలు శూన్యం
## .వర్ధన్నపేటలో బీఆర్ఎస్ పోరుబాట ప్రారంభించిన అరూరి రమేష్

●అరచేతిలో స్వర్గం చూపించి అందలమెక్కారు.. హామీలు అమలు చేయమంటే మొహం చాటేస్తున్నారు
●420 హామీల అమలులో కాంగ్రెస్ దారుణ వైఫల్యం
●100 రోజులన్నారు.. వెయ్యి రోజులు దాటినా హామీలు నెరవేర్చలేదు
●ఏడు రోజుల పోరుబాటను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ పిలుపు





వర్ధన్నపేట, నేటిధాత్రి:
రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల దగా పాలనకు నిరసనగా బీఆర్ఎస్ చేపట్టిన వారం రోజుల పోరుబాట కార్యక్రమం వర్ధన్నపేట నియోజకవర్గంలో ప్రారంభమైంది. కార్యక్రమంలో భాగంగా తొలి రోజు మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ కుమార్ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గ కేంద్రంలోని ఆకేరు వాగు నుంచి ప్రభుత్వ ఆసుపత్రి మీదుగా అంబేద్కర్ జంక్షన్ వరకు కాంగ్రెస్ ఎన్నికల హామీలకు సంబంధించిన భారీ ఫ్లెక్సీలతో ప్రదర్శన చేపట్టారు. అనంతరం ప్రజలకు బాకీ కార్డులను పంపిణీ చేశారు.
ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజావ్యతిరేక నిర్ణయాలతో పాలన సాగిస్తోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు అరచేతిలో స్వర్గం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, ఇప్పుడు హామీల అమలు విషయానికి వచ్చేసరికి మొహం చాటేస్తోందని ఆరోపించారు.
ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో పొందుపరిచిన 420 హామీలను ప్రజలకు ఇచ్చిన మాటగా భావించి వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. వంద రోజుల్లో హామీలన్నీ అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులు గడిచినా ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేదని విమర్శించారు.

### సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేశారు

గత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్ తదితర సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని అరూరి రమేష్ ఆరోపించారు. పేదలు, మహిళలు, విద్యార్థులు, రైతులు, సామాన్య ప్రజలకు గతంలో అందిన సంక్షేమ ప్రయోజనాలు ఇప్పుడు సక్రమంగా అందడం లేదని అన్నారు.
ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ ఇచ్చిన పిలుపు మేరకు వర్ధన్నపేట నియోజకవర్గంలో కూడా ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.

### ప్రతి గ్రామం.. ప్రతి వార్డులో పోరాటం

వర్ధన్నపేట నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి డివిజన్‌లో బీఆర్ఎస్ పోరుబాట కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని అరూరి రమేష్ పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరును ప్రజలకు వివరించాలని సూచించారు.
ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలయ్యే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతుందని తెలిపారు.



కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.
ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ పోరాటం ఎప్పటికీ ఆగదని, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు ఉద్యమం కొనసాగుతుందని అరూరి రమేష్ స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎస్ఐఆర్, సభ్యత్వ నమోదు ఇంచార్జి మసూద్, ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## పత్తిపాకలో ఘనంగా పోచమ్మబోనాలు




శాయంపేట, నేటిధాత్రి: శాయంపేట మండలం పత్తి పాక గ్రామంలో పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా బోనాలు ఎత్తుకుని డప్పువాయిద్యాలు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అనంతరం పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు, బోనాల సమర్పణ నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, రైతులకు పాడిపంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొనడంతో పత్తిపాక గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. తెలంగాణలో గ్రామదేవతల బోనాలకు విశిష్టమైన సంప్రదాయం ఉంది. ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రజలు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేసిన సర్పంచ్ రాజేందర్



భూపాలపల్లి, నేటిధాత్రి: టేకుమట్ల మండలం సుబ్బక్కపల్లి గ్రామంలో సర్పంచ్ బొడ్డు రాజేందర్ స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుంకరి రాజు వార్డు సభ్యులు గూడలి ఉమా నానవేణి ప్రవీణ్ సుంకరి భాగ్య గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## శ్రావణమాసంలో పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు



పరకాల,నేటిధాత్రి: శ్రావణమాసాన్ని పురస్కరించుకుని మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు,మాజీ కౌన్సిలర్,కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మడికొండ సంపత్ కుమార్ పోచమ్మ తల్లి ఆలయాన్ని,బొడ్రాయి గ్రామదేవతలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మడికొండ సంపత్ కుమార్ మాట్లాడుతూ పోచమ్మ తల్లి దీవెనలతో ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.ప్రతి కుటుంబంపై పోచమ్మ తల్లి ఆశీస్సులు మెండుగా ఉండాలని,ప్రజలంతా సుఖశాంతులతో జీవించాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ ప్రత్యేక పూజా కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పోచమ్మ తల్లిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

## వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం



▶▶వైఎస్ఆర్ చిత్రపటానికి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు...

పరకాల, నేటిధాత్రి: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పరకాల పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆయనకు ఘనంగా నివాళులర్పించారు.పరకాల పట్టణ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఒంటేరు శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ పేదలు,రైతులు,విద్యార్థులు ,సామాన్య ప్రజల సంక్షేమం కోసం వైఎస్ఆర్ ప్రభుత్వం అమలు చేసిన అనేక పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని కొనియాడారు.ముఖ్యంగా 108 అత్యవసర సేవలు,ఆరోగ్యశ్రీ,ఫీజు రీయింబర్స్‌మెంట్,రైతు రుణమాఫీ వంటి సంక్షేమ కార్యక్రమాలను ఆయన పాలనలో చేపట్టిన ఘనత వైఎస్ఆర్‌కే దక్కుతుందని పేర్కొన్నారు.ప్రజా సంక్షేమం కోసం వైఎస్ఆర్ చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయన ఆశయాలను కొనసాగించాల్సిన అవసరం ఉందని నాయకులు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ఒంటెరు రామ్మూర్తి,మున్సిపల్ వైస్ చైర్మన్ ఏకు దివ్య విద్యాసాగర్,తాజా మాజీ కౌన్సిలర్లు పోరండ్ల సంతోష్,గూడెల్లి సదన్ కుమార్,కొయ్యడ శ్రీనివాస్,బండి శ్రీధర్,వసుల లావణ్య రమేష్,బొచ్చు సాల్మన్,సుధమల్ల రమేష్,జిల్లా కార్యదర్శి జాఫర్ రిజ్వి,కాంగ్రెస్ నాయకులు ఎండి రంజాన్ అలీ,బుర్ర రాజమౌళి,బొమ్మకంటి చంద్రమౌళి,కొక్కిరాల తిరుపతిరావు,బొచ్చు భాస్కర్,ఐలిపెల్లి స్వామి,మడికొండ సంపత్,గొట్టే రమేష్,బొచ్చు జితేందర్,గోవిందు కుమారస్వామి,లక్కం రమేష్,మహిళా నాయకురాళ్లు లక్కం వసంత,దాసరి ఉమా తదితరులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



కరకగూడెం, నేటిధాత్రి: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి,మహానేత, దివంగత డాక్టర్.వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా కరకగూడెం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు..ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారుఅనంతరం మాట్లాడుతూ, వైఎస్సార్ పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక కార్యక్రమాలు చేపట్టిన గొప్ప ప్రజానాయకుడని అన్నారు. ఆయన ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని, వైఎస్సార్ ఆశయాలు మరియు ప్రజా సంక్షేమ పాలన కాంగ్రెస్ పార్టీకి ఎల్లప్పుడూ స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ నాయకులు, మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, సర్పంచులు, ఉపసర్పంచులు, సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, బూత్ – గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు, మహిళలు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ లో విద్యుత్ సబ్ స్టేషన్ ఏర్పాటు చేయాలి

▶▶మాజీ పిఎసిఎస్ చైర్మన్. పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి...



గణపురం, నేటిధాత్రి: గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలో “విద్యుత్ సబ్ స్టేషన్” ఏర్పాటు చేయాలని గణపురం మండలం మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి డిమాండ్ చేశారు. గణపురం మండలంలోని మైలారం, గాంధీనగర్, కర్కపల్లి, లక్ష్మారెడ్డిపల్లి గ్రామాల ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని గాంధీ నగర్ లో విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు చేయాలని, గణపురం సబ్ స్టేషన్ నుండి దూరం ఎక్కువ అవ్వడంతో 4 గ్రామాల ప్రజలు నిరంతరం విద్యుత్ కోతలతో ఇబ్బందులు పడుతున్నారని, రావాల్సిన విద్యుత్ కంటే హెచ్చుతగ్గులు రావడంతో రైతుల మోటర్లు కాలిపోతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం, స్థానిక జిల్లా కలెక్టర్ విద్యుత్ సంస్థ అధికారులు, స్పందించి గాంధీనగర్ లో విద్యుత్ సబ్స్టేషన్ ఏర్పాటు చేయాలని పూర్ణచంద్రారెడ్డి అన్నారు. సబ్ స్టేషన్ ఏర్పాటు కోసం నాలుగు గ్రామాల ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు

## వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం: టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట, నేటిధాత్రి: దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలు చిరస్మరణీయమని, పేద ప్రజల హృదయాల్లో ఆయన ఎప్పటికీ జీవిస్తారని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అన్నారు.వైఎస్సార్ 17వ వర్ధంతిని పురస్కరించుకుని నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పంబి వంశీకృష్ణ ఆధ్వర్యంలో వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా పెండెం రామానంద్ మాట్లాడుతూ.. వైఎస్సార్ పాదయాత్ర ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకుని కాంగ్రెస్ పార్టీని రెండుసార్లు అధికారంలోకి తీసుకువచ్చి రాష్ట్రానికి సుపరిపాలన అందించారని అన్నారు. పేదల సంక్షేమం కోసం ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, జలయజ్ఞం, ఇందిరమ్మ ఇళ్లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, 108 అంబులెన్స్, 104 ఆరోగ్య సేవలు, మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు, సామాజిక భద్రతా పెన్షన్లు వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని గుర్తు చేశారు.పేదల సంక్షేమానికి వైఎస్సార్ చేసిన సేవలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎప్పటికీ మరువలేరని రామానంద్ అన్నారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చింతల సాంబరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ గంధం నరేందర్ గుప్తా, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి కిరణ్ గౌడ్, సొసైటీ చైర్మన్ బొబ్బాల రమణారెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు వేముల సాంబయ్య గౌడ్, కౌన్సిలర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్


▶▶టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను...



పరకాల, నేటిధాత్రి: దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అని టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను అన్నారు.వైఎస్సార్ 17వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా డాక్టర్ మడికొండ శ్రీను మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్‌రెడ్డి పేద ప్రజల సంక్షేమమే లక్ష్యంగా అనేక ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేశారని తెలిపారు. పేదలు,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన వైఎస్సార్ ప్రజల గుండెల్లో ఒక దేవుడిగా నిలిచిపోయారని కొనియాడారు.ఆయన అందించిన సంక్షేమ పాలన,ప్రజాసేవ ఎప్పటికీ మరువలేనివని అన్నారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గూడెల్లి సదన్‌కుమార్,కాంగ్రెస్ నాయకులు అల్లం రఘునారాయణ,బొచ్చు భాస్కర్,లక్కం వసంత శంకర్,దాసరి ఉమా,పసుల బంటిబాబు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలకు మోసం చేసింది

▶▶ఆరు గ్యారంటీలు, 420 హామీల అమలు ఏవైందని గణపురం మండలం బిఆర్ఎస్ పార్టీ మాజీ మండలాధ్యక్షులు మోతె కరుణాకర్ రెడ్డి అన్నారు...



గణపురం, నేటిధాత్రి: గణపురం మండల కేంద్రంలో భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ బాకీ కార్డుల పంపిణీ చేశారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీ ల పేరుతో 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులైనా హామీలు అమలు చేయలేదని ఈ విషయంపై బిఆర్ఎస్ పార్టీ కాంగ్రెస్ పార్టీ కార్డుల పేరుతో ప్రజల్లోకి వెళ్లాలని నిర్ణయం తీసుకున్నదని, కాంగ్రెస్ పార్టీ అనేక హామీలు ఇచ్చి అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో లేరని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా మళ్లీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభవం వ్యక్తం చేశారు... ఇప్పటికైనా రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిపక్ష నాయకుల పై విమర్శలు మానుకొని ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని, లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో తిరుగనివ్వరని గుర్తు చేశారు..మహిళలకు 2500, వృద్ధులకు వితంతులకు 4000 పెన్షన్, వికలాంగులకు 6000 పెన్షన్, ప్రతి విద్యార్థిని కి స్కూటీ, రైతులకు రెండు లక్షల రుణమాఫీ, 15 వేల రూపాయల రైతు భరోసా, ఆటో డ్రైవర్లకు 12 వేల రూపాయల భరోసా, కళ్యాణ లక్ష్మి కి తోడు తులం బంగారం, ఇలా అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి ఇప్పుడు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయగా గత ప్రభుత్వం పై విమర్శలు చేయడం సిగ్గుచేటని, ఇప్పటికైనా రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం పనిచేయాలని లేనిపక్షంలో ప్రజల పక్షాన పోరాటం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో పరశురాంపల్లి సర్పంచ్ ఉడత సాంబయ్య యాదవ్, మాజీ పిఎసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ సర్పంచ్లు తోట మానస శ్రీనివాస్, కట్ల ప్రశాంతి శంకరయ్య, మాజీ ఎంపిటిసి దాసరి రవీందర్, నాయకులు హఫీజ్, మామిండ్ల సాంబయ్య, వీసం భరత్ రెడ్డి, పబ్బ రవి, కర్రే ప్రవీణ్, అల్లూరి శ్రీను, గాజర్ల చింటూ, బోట్ల స్వామి, పాశికంటి రామకృష్ణ పోతుల విజేందర్, బండారి కిరణ్, బండారి రమేష్, తాళ్లపల్లి సాయి, వాజిద్,రత్న నవీన్, దాసరి నగేష్, తదితరులు పాల్గొన్నారు

## ‘420 హామీలు 420 ఫిట్లు’ ఫ్లెక్సీతో టిఆర్ఎస్ ఆందోళన..

▶▶వెయ్యి రోజుల కాంగ్రెస్ పార్టీ పాలనపై నిరసన...

▶▶కాంగ్రెస్ బాకీ కార్డుతో ప్రజల్లోకి ప్రచారం...

▶▶ఆరు గ్యారెంటీలు పచ్చి మోసం.. హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి డిమాండ్.....





కమలాపూర్/ హనుమకొండ, నేటిధాత్రి: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు పూర్తైన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త పిలుపు మేరకు హుజూరాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బుధవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ ఆందోళనలో భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, 420 హామీల అమలులో పూర్తిగా విఫలమైందని ఆరోపిస్తూ నాయకులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా 420 హామీలు -- 420 ఫిట్లు అనే భారీ ఫ్లెక్సీని ప్రదర్శించి నిరసన తెలిపారు. అనంతరం కాంగ్రెస్ బాకీ కార్డును ప్రజలకు పంపిణీ చేస్తూ ప్రభుత్వం అమలు చేయని హామీలపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు దేవాలయాల్లో దేవుడి సాక్షిగా ప్రమాణాలు చేసి ప్రజలకు గ్యారెంటీ కార్డులు అందజేశారని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆరు గ్యారెంటీలను అమలు చేస్తామని హామీ ఇచ్చి నేడు దాదాపు వెయ్యి రోజులు గడిచినా ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయలేదని విమర్శించారు. “వచ్చే నెల.. 100 రోజులు” అంటూ ప్రజలను నమ్మించి ఇప్పుడు మాట తప్పారని ఆరోపించారు. మహిళలకు నెలకు రూ. 2,500 ఆర్థిక సాయం, తులం బంగారం, విద్యార్థినులకు ఉచిత స్కూటీలు, రైతులకు రైతు భరోసా, రూ. 2 లక్షల రుణమాఫీ, వడ్లకు క్వింటాలుకు రూ. 500 బోనస్, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు, నిరుద్యోగ భృతి, విద్యా భరోసా కార్డులు, రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వంటి హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని ఆయన ఆరోపించారు. ప్రజలకు ప్రభుత్వం చెల్లించాల్సిన బాకీలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. రైతులు, మహిళలు, యువత, విద్యార్థులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా నిరాశపరిచిందని పేర్కొన్న కౌశిక్ రెడ్డి, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల పక్షాన రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. కాంగ్రెస్ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నియోజకవర్గవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. ఈ



కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండ శ్రీనివాస్, వాల బాలకిషన్ రావు, పోల్నేని సత్యనారాయణ రావు, నైనేని తిరుపతిరావు, పింగిలి రమేష్ తో పాటు హుజురాబాద్ నియోజకవర్గంలోని వివిధ మండలాల బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## మహానేత వైఎస్సార్‌కు ఘన నివాళులు..

▶▶వైఎస్సార్ సేవలను ప్రజలు ఎప్పటికీ మరువరు..

▶▶వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేద్దాం: పర్స శ్యామ్ రావు...



పాటన్‌చేరు, నేటిధాత్రి: తెల్లాపూర్ డివిజన్ 263లో స్థానిక కాంగ్రెస్ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంగారెడ్డి డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్ రావు హాజరై వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. పర్స శ్యామ్ రావు మాట్లాడుతూ.. డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, నిరుపేద కుటుంబాల సంక్షేమానికి విశేష కృషి చేసిన మహానేత అని కొనియాడారు. ముఖ్యంగా ఆరోగ్యశ్రీ, ఉచిత విద్యుత్, రైతులకు ఉచిత విద్యుత్, ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి సంక్షేమ కార్యక్రమాల ద్వారా లక్షలాది కుటుంబాలకు అండగా నిలిచారని గుర్తు చేశారు. వైఎస్సార్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని, ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ భరత్, డీసీసీ జనరల్ సెక్రటరీ సుధాకర్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు అరుణ్ గౌడ్, రవి, యాదగల్, కాంగ్రెస్ నాయకులు రాజు, మంగలి మహేష్, ప్రశాంత్, బలరాం, కొల్లూర్ శ్రీను, హరీష్ గౌడ్, విక్రమ్, ప్రవీణ్ తదితరులు పాల్గొని వైఎస్సార్‌కు నివాళులర్పించారు.

## కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి.



తంగళ్ళపల్లి, నేటిధాత్రి: తంగళ్ళపల్లి మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిగిలా రాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో దిగవంతి మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించి ఆయన చేసిన సేవలను ప్రజా సంక్షేమ పథకాలను స్మరించుకుంటూ. ఆయన ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ జిల్లాలో ఎన్నో అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చి అందులో భాగంగా ఆరోగ్యశ్రీ గాని 108 అంబులెన్స్ గానీ మహిళా పొదుపు రుణాలు కాని. ఇలా చెప్పుకుంటే పోతే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిఆపద సమయంలో అన్ని సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చి ఆయన చేసిన సేవలను ప్రజా సంక్షేమ పథకాలను స్మరించుకుంటూ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేతలు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఘన నివాళులు అర్పించారు ఇట్టి కార్యక్రమంలో. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మునిగల రాజు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నేరెళ్ల నర్సింగం గౌడ్. ఇట్టి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి. పొన్నాల పరశురాములు. ఆరేపల్లి బాలు. రాములు. సర్పంచ్ సాది. చుక్క రాజశేఖర్. బైరి వేనీ రాము. బండి పరిసరం. బలసాని శ్రీనివాస్. ఎగుర్ల ప్రశాంత్. మీరాల శ్రీనివాస్. భాను. రాజేశ్వరరావు. హరిక రెడ్డి. చందు. మల్లేశం. సందీప్. జలంధర్. ప్రశాంత్. మధుకర్. గణేష్. భరత్. తిరుపతి. శ్యామ్. కిషన్. గణేష్. రాజిరెడ్డి. చందు. యోగి. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## పెండింగ్ స్కాలర్‌షిప్‌లు వెంటనే చెల్లించాలి..

▶▶విద్యార్థుల సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తాం..

▶▶ఎబీవీపీ వినతిపై ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హామీ..



పటాన్‌చేరు, నేటిధాత్రి: విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యల పరిష్కారానికి అవసరమైతే అసెంబ్లీ వేదికగా ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన స్పష్టం చేశారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించాలని కోరుతూ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో విద్యార్థులు బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పించారు. స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో అందకపోవడంతో పేద, మధ్యతరగతి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.శ్రీఈ సందర్భంగా ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన స్కాలర్‌షిప్‌ల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క విద్యార్థి చదువుకు దూరం కాకూడదని పేర్కొన్నారు. పెండింగ్ స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదలకు సంబంధించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తామని, విద్యార్థుల సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించి ప్రభుత్వం నుంచి సమాధానం కోరుతామని తెలిపారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కో ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, సీనియర్ నాయకులు అశోక్, మేరాజ్ ఖాన్, చెన్నారెడ్డి, శ్రీకాంత్, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# జూటా పాలనకు కేరాఫ్ రేవంత్ సర్కారు..

▶▶తొలి రోజు ఇంటింటికి బాకీ కార్డుల పంపిణీ..420 హామీల ఫ్లెక్సీ ప్రదర్శన

▶▶ఏడు రోజుల పోరు బాటను విజయవంతం చేయండి..

▶▶420 హామీల అమలులో కాంగ్రెస్ పార్టీ దారుణ వైఫల్యం..

▶▶కాంగ్రెస్ 420 హామీల అమలుకు బీఆర్ఎస్ పోరుబాట..


▶▶22ఏ భూముల సమస్యపై అసెంబ్లీని కదిలిస్తాం

▶▶100 రోజులన్నారు..1000 రోజులు అయ్యింది..

▶▶ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి..

▶▶అరచేతుల స్వర్గం చూపించి అందలమెక్కారు..

హామీలు అమలు చేయమంటే మొహం చాటేస్తున్నారు.



**పటాన్‌చెరు, నేటిధాత్రి:** 420 హామీల పేరుతో అరచేతిలో స్వర్గం చూపించి అందలమెక్కిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడుస్తున్న.. హామీల అమలులో ఘోరంగా విఫలం కావడంతోపాటు.. విధ్వంస పాలన కొనసాగిస్తుందని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల దగా పాలన నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ చేపట్టిన వారం రోజుల పోరుబాట కార్యక్రమంలో భాగంగా తొలి రోజు పటాన్‌చెరు పట్టణంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి నేతృత్వంలో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎంజీ రోడ్డు నుండి అంబేద్కర్ విగ్రహం వరకు ఫ్లెక్సీ ప్రదర్శన, నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం ప్రజలకు బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజా వ్యతిరేక నిర్ణయాలతో పాలన సాగిస్తోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. తొంభై దశకం నుంచి రాజకీయాల్లో ఉ న్నప్పటికీ ఇంత దారుణమైన, దరిద్రమైన పరిపాలనను తాను చూడలేదని విమర్శించారు.

▶▶ప్రజలకు ఇచ్చిన 420 హామీలు అమలు చేయాలి.... ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన 420 హామీలను ప్రజలకు ఇచ్చిన మాటగా భావించి వెంటనే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరిస్తోందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీ ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో భాగంగా పటాన్‌చెరు నియోజకవర్గంలో కూడా ప్రతి ప్రజా సమస్యపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. 22ఏ భూములపై పోరాటం ఉధృతం22ఏ నిషేధిత జాబితాలో ఇలాంటి వివాదాలు లేని భూములను చేర్చడం ద్వారా ప్రజల ఆస్తులను అమ్ముకోలేని, కొనలేని పరిస్థితి ఏర్పడుతోందని ఎమ్మెల్యే అన్నారు. 22ఏ పేరుతో ప్రజల ఆస్తులపై విధిస్తున్న ఆంక్షలను బీఆర్ఎస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. 22ఏ



భూముల సమస్యను అసెంబ్లీలో ప్రధాన అంశంగా లేవనెత్తి, బాధితులకు న్యాయం జరిగే వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొస్తామని ఆయన స్పష్టం చేశారు.సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేశారుగత బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేసిన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్ తదితర సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిందని ఎమ్మెల్యే జీఎంఆర్ ఆరోపించారు. పేదలు, మహిళలు, విద్యార్థులు, రైతులు, సామాన్య ప్రజలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు అందడం లేదని అన్నారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే వరకు బీఆర్ఎస్ పార్టీ ప్రజల తరఫున నిరంతరం పోరాడుతుందని స్పష్టం చేశారు.ప్రతి గ్రామం, ప్రతి వార్డులోనూపోరాటంపటాన్‌చెరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామం, ప్రతి వార్డు, ప్రతి డివిజన్‌లో బీఆర్ఎస్ పోరు బాట కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజల్లోకి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు, వాటి అమలు తీరును వివరించాలని సూచించారు. పార్టీ తరఫున పెద్ద సంఖ్యలో బకాయి హామీల కార్డులను సిద్ధం చేశామని, వాటిని నియోజకవర్గంలోని అన్ని డివిజన్లు, వార్డులు, గ్రామాలకు తీసుకెళ్లి ప్రజలకు పంపిణీ చేయాలని నాయకులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పోరాటం ఆగదని.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# హిమగిరులు కూలడం, యూరప్ దేశాల్లో వేడి- ఇదో గ్లోబల్ వార్మింగ్

**డెస్క్, నేటిధాత్రి:** ఆగస్టు 26న బుధవారం ఉదయం నేపాల్‌లోని రసువా జిల్లాలో భోటేకోశి నది తీరంలో ఆకస్మిక భారీ వరద వల్ల ఆస్తి, ప్రాణ నష్టాలు జరిగాయి. ప్రాణనష్టం మరియు గల్లంతైన వారి వివరాలు సెప్టెంబర్ 2నాటికి నేపాల్‌లో కనీసం 1127 మంది మరణించినట్లు అధికారికంగా నిర్ధారించారు. టిబెట్ (చైనా) వైపు మరో 16 మంది మృతి చెందారు. అలాగే గల్లంతయిన వారిలో నేపాల్‌లో దాదాపు 4,247 మంది ఆచూకీ లభ్యం కాలేదు. వీరిలో 3,655 మంది స్థానికులు కాగా, 592 మంది విదేశీ పర్యాటకులు ఉన్నారు. చైనా పరిధిలోని టిబెట్‌లో 546 మంది గల్లంతయ్యారు. ఈ విపత్తు వల్ల దాదాపు 90,000 మందికి పైగా ప్రజలు ప్రభావితమయ్యారని అంచనా. నేపాల్- టిబెట్ సరిహద్దు ప్రాంతాలలో తీవ్ర విధ్వంసం సృష్టించింది. సుమారు 2,000 అడుగుల వెడల్పు ఉన్న ఆ హిమానీనదంలోని ఒక భాగం అకస్మాత్తుగా విరిగి 4,000 అడుగుల లోతున ఉన్న లోయలోకి పడింది. ఆ ప్రకంపనలు ఎంత బలంగా ఉన్నాయంటే, యుఎస్ జియోలాజికల్ సర్వే (యూ.ఎస్.జీ.ఎస్) ఆ హిమానీనదం కూలిపోవడమే భూకంప తరంగాలను సృష్టించింది. ఆ తర్వాత జరిగిన విధ్వంసం మాటలకు అందనిది. వరదలో రసువాగఢీ, చిలిమే సహా అనేక హైడ్రోపవర్ ప్రాజెక్టులు నామరూపాలు లేకుండా పోయాయి. వరద దాటికి నేపాల్‌లోని రసువా జిల్లాలో భోటేకోశి నది తీరంలో ఆకస్మిక వరద పోటెత్తింది. దీంతో, భారీ ఆస్తి, ప్రాణ నష్టాలు జరిగాయి. నేపాల్ విద్యుత్ ప్రాధికార సంస్థ ప్రకారం, రసువా, దాని పరిసర ప్రాంతాల్లో సుమారు 13 నుంచి 14 హైడ్రోఎలక్ట్రిక్ ప్రాజెక్టులు వరద కారణంగా దెబ్బతిన్నాయి. లాంగ్‌టాంగ్ ట్రెకింగ్ మార్గానికి స్టార్టింగ్ పాయింట్ అయిన స్యాబ్రుబేసి ధ్వంసమైంది. కైలాష్ మానస సరోవర యాత్ర మార్గాలు కూడా మూతపడ్డాయి. నేపాల్‌లోని రసువా జిల్లాలో దాదాపు 13 జలవిద్యుత్ ప్రాజెక్టులు ప్రభావితం కాగా, తొమ్మిది బ్యాంకు శాఖలు కొట్టుకుపోయాయి. పదుల సంఖ్యలో ఉద్యోగులు గల్లంతయ్యారు.



▶▶పర్వతాలు కూలడానికి కారణాలు....ఇది కేవలం ఒక ప్రమాదం కాదు. ఒక పెద్ద మార్పుకు సంకేతం. హిమాలయాల్లోని హిందూ కుష్ ప్రాంతం ప్రపంచ సగటు కంటే వేగంగా వేడెక్కుతోంది. 2023 నాటి ఐక్యరాజ్యసమితి నివేదిక ప్రకారం, గత 30 ఏళ్లలో నేపాల్లోని మంచుతో కప్పి ఉన్న శిఖరాలు తమ మంచులో దాదాపు మూడింట ఒక వంతును కోల్పోయాయి. గత దశాబ్దంలో పోలిస్తే, ఈ దశాబ్దంలో హిమానీనదాల కరిగిపోవడం 65 శాతం వేగవంతమైంది.ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ మౌంటెన్ డెవలప్మెంట్ (ఐసిఐయంఒడి) ప్రకారం, హిందూ కుష్-హిమాలయ ప్రాంతమంతటా వరదలు, కొండచరియలు విరిగిపడటం, హిమపాతాలు పెరుగుతున్నాయి. ఒక్క నేపాల్లోనే 47 హిమానీనద సరస్సులు ఉన్నాయి, అవి ఏ క్షణంలోనైనా విస్ఫోటనం చెందగలవు.హిమాలయాల భూగర్భ నిర్మాణం ఇప్పటికే అస్థిరంగా ఉందని నిపుణులు అంటున్నారు. భారత, యూరేషియన్ ఫలకాలు ఇప్పటికీ ఢీకొంటూ ఉండటం వల్ల హిమాలయాలు సంవత్సరానికి 40-50 మిల్లీమీటర్ల మేర పైకి లేస్తున్నాయి. ఈ అస్థిరమైన భూభాగానికి గ్లోబల్ వార్మింగ్ ప్రభావాలు కూడా తోడైనప్పుడు, ఇలాంటి ఘటనలు మరింత తరచుగా జరుగుతాయి.గతంలో నేపాల్ లో జరిగిన సంఘటన ఈ విషాదం 2015లో లాంగ్‌టాంగ్ లిరుంగ్ పర్వతం దక్షిణ వాలు నుంచి కొండచరియ విరిగిపడి దాదాపు 300 మంది ప్రాణాలు కోల్పోయిన 7.8 తీవ్రత గల భూకంపంను గుర్తుచేస్తోంది. ఇప్పుడు, అదే పర్వతం మరోసారి వినాశనానికి కారణమైంది.

▶▶యూరప్ దేశాల్లో వేడికి కారణాలు.... ప్రపంచ పర్యావరణంలో పెరుగుతున్న మార్పులు. గత జూలై మాసంలో చల్లగా ఉండే యూరప్ ఖండం ఓవెన్‌లా ఎందుకు మారింది? గ్లోబల్ క్లైమేట్ హాట్‌స్పాట్‌గా మారడం వెనుక ఉన్న సైంటిఫిక్ కారణాలు? యూరోప్ సంక్షోభం ప్రపంచ దేశాలన్నింటికీ ఒక ప్రమాద సంకేతం. యూరోప్ తీవ్ర వేడిగాలులతో ప్రపంచ సగటుకు రెట్టింపు వేగంతో వేడెక్కుతోంది.జెట్ స్ట్రీమ్ మార్పులు, ఆర్కిటిక్ వేడిమి యూరోప్‌లో తీవ్రత పెంచుతున్నాయి.దరాణా, విద్యుత్ వ్యవస్థల దెబ్బతిని, ప్రజల దైనందిన జీవితం ప్రభావితమైంది.శాస్త్రవేత్తల ప్రకారం ఈ పరిస్థితి భయంకరమైన భవిష్యత్తుకు సూచన.యూరోప్ అల్లాడిపోయింది. ప్రపంచ వేసవి విడిది అని పేరున్న ఆ ఖండం. వేడి ధాటిని తట్టుకోలేకపోయింది. కానీ జనం రోడ్ల మీద ఇబ్బంది పడ్డారు. ఎండలకు పిట్టల్లా రాలుతున్న ప్రాణాలు, వేడికి అల్లాడిపోయిన ఆ దేశాల పరిస్థితి. యూరోప్ ఇప్పుడు వేగంగా ఒక గ్లోబల్ క్లైమేట్ హాట్‌స్పాట్‌గా మారుతోంది. మధ్యధరా సముద్రం మీద నుంచి ఉత్తర మైదానాల వరకు ఇప్పుడు వేసవి విడిది కాదు. అదొక వాతావరణ అత్యయిక స్థితి.యూరోపియన్ దేశాలన్నీ ఇప్పుడు భూమిమీద అత్యధికంగా వేడెక్కుతున్న ప్రాంతం. కోపర్నికస్ క్లైమేట్ చేంజ్ సర్వీస్ (సి3ఎస్) మరియు వరల్డ్ మెటరాలజికల్ ఆర్గనైజేషన్ (డబ్ల్యుఎంఓ) డేటా ఒక చేదు నిజాన్ని నిర్ధారిస్తోంది పారిశ్రామిక విప్లవానికి ముందుతో పోలిస్తే ప్రపంచ సగటు ఉష్ణోగ్రత పెరుగుదల 1.21.2సి సెల్సియస్ నుండి 1.3సి సెల్సియస్ ఉంటే యూరోప్ సగటు పెరుగుదల 2.3సి నుండి 2.4సి వరకూ ఉంది. యూరప్‌లో హీట్‌వేవ్స్ అంటే ఎప్పుడో ఒకసారి వచ్చే అరుదైన సంఘటనలు అనుకునేవారు. ఒకప్పుడు జూలై నెలలో కాస్త వెచ్చగా ఉండే రోజులు కాని సబ్‌ట్రోపికల్ ఎయిర్ మాసెస్ (ఉప-ఉష్ణమండల వాయు ద్రవ్యరాశి) కారణంగా వారాల తరబడి కదలకుండా ఉండిపోయాయి .ఇది మరింత భయంకరమైన భవిష్యత్తుకు ముందస్తు సూచన. యూరప్ ప్రపంచ సగటు కంటే రెండింతలు వేగంగా వేడెక్కుతోంది మరియు ఈ ధోరణి మరింత పెరుగుతోంది. ఉద్గారాలను వెంటనే తగ్గించకపోతే నగరాలను మార్చకపోతే.. ఈరోజు మనం చూస్తున్న హీట్‌వేవ్‌లే భవిష్యత్తులో సాధారణ వేసవి కాలాలుగా మారుతాయి అని కొపర్నికస్ క్లైమోటికల్ సర్వీసస్ ప్రకటించింది. యూరప్ ఒక ప్రెషర్ కుక్కర్‌లా మారడం అనేది భవిష్యత్తులో వచ్చే సమస్య కాదు అది ప్రస్తుతం జరుగుతున్న నిఖార్సైన నిజం. మానవ తప్పిదాల వల్ల వస్తున్న వాతావరణ మార్పులు యూరప్ వాతావరణాన్ని శాశ్వతంగా మార్చేశాయని సైన్స్ స్పష్టం చేస్తోంది. చారిత్రక నగరాలు వేడికి తలవొగ్గుతున్న వేళ, విద్యుత్ గ్రిడ్‌లు కుప్పకూలుతున్న వేళ ఈ సంక్షోభం ప్రపంచ దేశాలన్నింటికీ ఒక హెచ్చరిక. సంపద కానీ, అత్యాధునిక సాంకేతికత కానీ ప్రకృతి సృష్టించే ఈ ఉష్ణోగ్రతలను తట్టుకోలేవని మరోసారి రుజువైంది. మనం అత్యవసరంగా మేల్కోవాలి. కర్బన ఉద్గారాలను తగ్గించి, అడవులను పెంచి, నీటి వనరులను కాపాడి ప్రకృతితో కలిసి జీవించడం నేర్చుకోవాలి. భూమి మనకు అస్తి కాదు. మన పిల్లల నమ్మకం. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకూడదు. యూరప్ భవిష్యత్తు తను నృష్టించుకున్న ఈ కొత్త వేడి వాతావరణానికి ఎంత వేగంగా అలవాటు పడటమనేది దానిపైనే ఆధారపడి ఉంది.పర్యావరణం అంటే దూరంగా ఉన్న అడవి కాదు. మనం కూర్చున్న నేల, జీవరాశులు పీల్చే గాలి, తాగే నీళ్లు. వీటిని కాపాడుకుంటే చాలు, భవిష్యత్తు సురక్షితం. ఈ భూమి మనకు ఆస్తి కాదు. మన పిల్లల నమ్మకం. ఆ నమ్మకాన్ని వమ్ము చేయకూడదు. వ్యాస రచయిత: .డా. తూము విజయ్ కుమార్, చరవాణి-9492700653

# డిజిటల్ క్రాప్ సర్వే వివరాలను పకడ్బందీగా నమోదు చేయాలి

▶▶హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి.

▶▶ఐనవోలు మండలం పంథిని గ్రామ పరిధిలోని చింతకుంట లో చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే ను పరిశీలించిన కలెక్టర్.





**హన్మకొండ/ఐనవోలు, నేటిధాత్రి:** రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలను డిజిటల్ క్రాప్ సర్వే యాప్ లో పకడ్బందీగా నమోదు చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు. బుధవారం హనుమకొండ జిల్లా ఐనవోలు మండలం పంథిని గ్రామ పరిధిలోని చింతకుంట లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన డిజిటల్ క్రాప్ సర్వే జరుగుతున్న తీరును కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సర్వే నంబర్ల వారీగా వివరాల నమోదు, సాంకేతిక వ్యవస్థ పనితీరు, జియో మ్యాపింగ్, పంటల ఫొటోల నమోదు, తదితర అంశాలను పరిశీలించడంతో పాటు స్థానిక రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. డిజిటల్ క్రాప్ సర్వే వివరాలను జిల్లా వ్యవసాయ అధికారి విజయ్ చంద్ర కలెక్టర్ కు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. డిజిటల్ క్రాప్ సర్వేలో భాగంగా ప్రతి రైతుకు సంబంధించిన సర్వే నంబర్‌లో సాగు చేస్తున్న పంట రకం, సాగు విస్తీర్ణం తదితర వివరాలను డిజిటల్ యాప్ లో నమోదు చేయాలన్నారు. డిజిటల్ క్రాప్ సర్వేలో నమోదయ్యే సమాచారం భవిష్యత్తులో వివిధ వ్యవసాయ సేవలకు కీలక ఆధారంగా మారే అవకాశం ఉన్నందున, ఎలాంటి తప్పులు లేకుండా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి ఏడీఏ రాజ్‌కుమార్, వ్యవసాయ అధికారి సునీల్‌తో పాటు ఇతర అధికారులు, స్థానిక రైతులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ పాలన చరిత్రలో సంక్షేమ స్వర్ణయుగం: మంత్రి సీతక్క

▶▶ఘనంగా దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి.

▶▶చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మంత్రి.

▶▶ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో నిలిచాయని వెల్లడి.



**ములుగు, నేటిధాత్రి:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పాలన తెలుగు రాష్ట్రాల చరిత్రలోనే 'సంక్షేమ స్వర్ణయుగం'గా నిలిచిపోయిందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ధనసరి అనసూయ (సీతక్క) కొనియాడారు. బుధవారం ములుగు జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ, 2004 నుండి 2009 వరకు వైఎస్సార్ సాగించిన సంక్షేమ పాలన, పేదరిక నిర్మూలనే ధ్యేయంగా అమలు చేసిన విప్లవాత్మక పథకాలు కోట్ల మంది జీవితాలను మార్చేశాయన్నారు. పేదల ప్రాణాలను కాపాడిన ఆరోగ్యశ్రీ, రైతులకు అండగా నిలిచిన ఉచిత విద్యుత్, రుణమాఫీ, బడుగు బలహీన వర్గాల విద్యార్థుల ఉన్నత విద్యకు బాటలు వేసిన ఫీజు రీయింబర్స్ మెంట్, ప్రాణదాతలుగా మారిన 108 మరియు 104 అత్యవసర సేవలు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళా సాధికారతకు తోడ్పడిన పావలా వడ్డీ రుణాలు, రూ. 2 లకే బియ్యం, వృద్ధాప్య పింఛన్లు వంటి ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి వైఎస్సార్ చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. వైఎస్సార్ భౌతికంగా మనకు దూరమైనా, ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ తెలుగు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచి ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పైడాకుల అశోక్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మల్లాడి రాంరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, పంచాయతీ రాజ్ స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా స్థాయి సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, యువజన, మహిళా కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ప్రముఖ పుణ్యక్షేత్రమైన కాళేశ్వరంలోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్‌కు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం కలెక్టర్ శ్రీ ఆది ముక్తీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన బాలాలయంలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వేద పండితులు, అర్చకులు జిల్లా కలెక్టర్‌కు వేదాశీర్వచనం అందించారు. ఆలయ ఈఓ శేష వస్త్రాలను బహూకరించి, స్వామివారి ప్రసాదాన్ని అందచేశారు. ఈ కార్యక్రమంలో శిక్షణ డిప్యూటీ కలెక్టర్ నవీన్ రెడ్డి, పీఆర్ ఈఈ విద్యాసాగర్, ఆలయ ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ, ఇతర వేద పండితులు, అర్చకులు, ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దాట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, మహానేత స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బట్టు కరుణాకర్ హాజరైనారు ఈ సందర్భంగా వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు బట్టు కరుణాకర్ మాట్లాడుతూ, డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా పనిచేసిన సమయంలో పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చారని అన్నారు. వైఎస్సార్ పాలనలో ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టి పేదలకు ఖరీదైన వైద్య చికిత్సను అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. అలాగే పేద, మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని అమలు చేసి వేలాది కుటుంబాలకు అండగా నిలిచారని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు 108 అంబులెన్స్ సేవలను, గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్య సేవలను ప్రజల చెంతకు తీసుకెళ్లేందుకు 104 వైద్య సేవలను బలోపేతం చేసిన ఘనత వైఎస్సార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, జిల్లా వైస్ ప్రెసిడెంట్ భువన సుందర్ చల్లూరు సమ్మయ్య వెంకీ మహేష్ యాదవ్ మాలతి జంపన్న పొనగంటి శీను సహదేవుడు అశోక్ మట్టెవడ సురేష్‌హా చల్లా రేణుక శారద పుష్ప హైమద్ ఆఫీస్ గురజాల రవి అప్పం కిషన్ పొన్నగంటి శీను అప్పల శ్రీనివాస్ భాస్కర్ నాయక్ సరేష్‌హా మోహన్‌హా హాకార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ ఎన్ఎస్ యుఐ అఖిల్ తిలక్ నాగరాజు అస్లాం శ్రీకాంత్‌హా అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్సార్ కి ఘన నివాళులర్పించారు

# పరకాల అమరధామం వద్ద అమరులకు నివాళులు



**భూపాలపల్లి, నేటిధాత్రి:** పరకాల తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీకగా, 'డెక్కన్ జలియన్ వాలా బాగ్'గా ప్రసిద్ధి చెందిన పరకాల అమరధామం వద్ద అమరులకు నివాళు లర్పించేందుకు విచ్చేసిన బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు నరపరాజు రామచంద్రరావును బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి జిల్లా అధ్యక్షులు ఏడు నూతుల నిషీధర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అమరుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. తెలంగాణ చరిత్రలో పరకాల అమరధామానికి ప్రత్యేకమైన స్థానం ఉందని, తెలంగాణ ఆత్మగౌరవం కోసం ప్రాణత్యాగం చేసిన అమరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని నాయకులు పేర్కొన్నారు. అమరుల త్యాగస్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు తెలిపారు.

# అర్ధరాత్రి అగ్నిప్రమాదం - అండగా నిలిచిన సర్పంచ్ చాట్ల విజయ రవీందర్

▶▶ప్రమాదాన్ని పసిగట్టి అప్రమత్తం చేసిన సర్పంచ్ కు స్థానికుల ప్రశంసలు...



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి మండల కేంద్రంలో మంగళవారం అర్ధరాత్రి జరిగిన అగ్ని ప్రమాదంలో వరి గడ్డి వాము పూర్తిగా దగ్ధమైంది. మండల కేంద్రానికి చెందిన తిప్పారపు బుచ్చన్నకు చెందిన వరి గడ్డి వాముకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. విషయం తెలుసుకున్న వెంటనే గ్రామ సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ మానవత్వంతో స్పందించారు. అర్ధరాత్రి అని కూడా చూడకుండా వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని అగ్నిమాపక శాఖ అధికారులకు సమాచారం అందించారు. అగ్ని ప్రమాదం చుట్టుపక్కల ఇళ్లకు, పంటలకు వ్యాపించకుండా ఉండేందుకు సర్పంచ్ రాత్రి 11 గంటల నుండి తెల్లవారుజామున 1 గంట వరకు అక్కడే ఉండి సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించారు. అగ్నిమాపక సిబ్బందితో కలిసి మంటలను అదుపులోకి తీసుకురావడానికి తీవ్రంగా శ్రమించారు. గ్రామంలో ఎలాంటి ఆపద వచ్చినా ముందుండే సర్పంచ్ చాట్ల విజయ రవీందర్ ఈ సారి కూడా తన సేవా గుణాన్ని చాటుకున్నారని గ్రామస్తులు కొనియాడుతున్నారు. అర్ధరాత్రి వేళ సైతం స్పందించి పెద్ద ప్రమాదాన్ని నివారించిన సర్పంచ్ కు స్థానికులు, బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు



**పరకాల, నేటిధాత్రి:** పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు పరకాల పట్టణంలోని 10వ వార్డులో భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పించారు. మహిళలు సంప్రదాయ దుస్తులు ధరించి,బోనాలను అలంకరించి డప్పు చప్పుళ్లు,భక్తి గీతాల నడుమ ఊరేగింపుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కిటకిటలాడాయి. పోచమ్మ తల్లి కృపతో గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని భక్తులు కోరుకున్నారు. ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా తాగునీరు,ప్రసాదం తదితర సౌకర్యాలు కల్పించారు. భక్తిశ్రద్ధలతో సాగిన పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలు గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని నెలకొల్పాయి.

# జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు షూ పంపినం



**ఇబ్రహీంపట్నం, నేటిధాత్రి:** మండలంలోని వర్షకొండ ప్రభుత్వ పాఠశాల చదువుతున్నటువంటివి విద్యార్థిని విద్యార్థులకు షూ మరియు రెండు జతల సాక్షులు నోట్ బుక్స్ పంపినం చేశారు ,ఇ కార్యక్రమంలో కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బి రాజేందర్, ముఖ్యఅతిథిగా విచ్చేసిన గ్రామ సర్పంచ్ పొనకంటి వెంకట్ , ఉప సర్పంచ్ తుమ్మల జయ వారి చేతుల మీదుగా విద్యార్థులకు షూ, నోట్ బుక్స్ అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థిని విద్యార్థుల కోసం ఇస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని అలాగే చక్కగా చదువుకొని మంచి స్థితికి చేరుకోవాలని క్రమశిక్షణ కలిగి ఉండాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, శివకృష్ణ, ఇమ్మానుయేల్, త్రినాధ, సుజాత, మాధురి, అనిత, స్వామి, మల్లికార్జున్ , ఒకేషనల్ టీచర్స్ సుమలత,రాధిక తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ ఆశయ సాధనకు కృషి చేయాలి



▶▶ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్...

**పరకాల,నేటిధాత్రి:** ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైఎస్ షర్మిలతో కలిసి పరకాల నియోజకవర్గ కాంటెస్టెడ్ ఎమ్మెల్యే ఆముదాలపెల్లి మల్లేశం గౌడ్ వైఎస్సార్‌కు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేశం గౌడ్ మాట్లాడుతూ పేదలు,రైతులు,విద్యార్థులు,మహిళల సంక్షేమం కోసం వైఎస్సార్ అమలు చేసిన పథకాలు చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలను కొనసాగించడమే నిజమైన నివాళి అని,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వై.ఎస్.ఆర్

▸▸వైఎస్ఆర్ వర్ధంతి - మొగుళ్లపల్లిలో కాంగ్రెస్ ఘన నివాళులు



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని ప్రధాన కూడలిలో వైఎస్ఆర్ చిత్రపటానికి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ, టౌన్ అధ్యక్షులు క్యాత రాజు రమేష్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మహమ్మద్ రఫీ మాట్లాడుతూ.. ప్రజల గుండెల్లో చిరస్మరణీయుడు వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి అని, పేదల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన చేసిన మహనీయుడని కొనియాడారు. రైతులకు ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, ఇందిరమ్మ ఇళ్లు వంటి ఎన్నో చారిత్రాత్మక పథకాలను ప్రవేశపెట్టి ప్రజల హృదయాల్లో శాశ్వతంగా నిలిచిపోయారన్నారు.నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా వైఎస్ఆర్ బాటలోనే ప్రజా పాలన అందిస్తోందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండల రవీందర్ చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బండి సుదర్శన్ గౌడ్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి నడిగో టీ రాము జిల్లా నాయకులు ఎలేటి సదాశివరెడ్డి నీరటి మహేందర్ రక్తాని గోపాల్ రావు వివిధ గ్రామాల సర్పంచులు కాంగ్రెస్ యూత్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

▸▸జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల, నేటిధాత్రి:** ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి,నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు.బుధవారం చెన్నూర్ మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కొనసాగుతున్న అభివృద్ధి, విద్యా, వైద్య, మౌలిక వసతుల పనులను ఆయన పరిశీలించారు.చెన్నూర్‌లో నిర్మాణంలో ఉన్న 100 పడకల సామాజిక ఆసుపత్రిని పరిశీలించిన కలెక్టర్.. నిర్మాణ పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఆసుపత్రి ప్రహరీ గోడ,రహదారి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.ఆసుపత్రి అందుబాటులోకి వచ్చిన అనంతరం ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా అవసరమైన ఏర్పాట్లను ముందుగానే చేపట్టాలని తెలిపారు.ఆసుపత్రి ప్రహరీ గోడను ఆనుకుని ఏర్పాటు చేసిన టేలాను వెంటనే తొలగించాలని,అనుమతులు లేకుండా టేలా ఏర్పాటు చేసిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అనంతరం చెన్నూర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న వెనుకబడిన తరగతుల సంక్షేమ వసతి గృహాన్ని పరిశీలించారు.నిర్మాణ పనులను వేగవంతం చేసి, త్వరగా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు.



▸▸యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనుల పరిశీలన... సోమనపల్లిలో కొనసాగుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు.పనుల పురోగతిని అధికారులను అడిగి తెలుసుకుని,నిర్మాణాన్ని వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు,విద్యా సౌకర్యాలు అందించడమే లక్ష్యంగా చేపట్టిన అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు.ఈ పర్యటనలో సంబంధిత అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


▸▸ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో తనిఖీ.. మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్‌తో కలిసి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్.. సిబ్బంది హాజరు పట్టిక,తరగతి గదులు, విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలు,పాఠశాల నిర్వహణను పరిశీలించారు.పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు విద్యార్థులకు అవసరమైన వసతులు కల్పించాలని సూచించారు.మెనూ ప్రకారం సకాలంలో పౌష్టికాహారం అందించాలని,విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు.ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి విద్యార్థుల,ఉపాధ్యాయుల హాజరు,గైర్హాజరు,ఇతర సంబంధిత అంశాలను ప్రతిరోజూ తెలియజేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

▸▸ఓటరు జాబితా సవరణ ప్రక్రియపై పరిశీలన.... కత్తరశాల గ్రామపంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన కలెక్టర్.. తహసీల్దార్ మల్లికార్జున్‌తో కలిసి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను పరిశీలించారు.నోటీసుల జారీ, ఓటర్లు సమర్పించిన వివరాలు, మ్యాపింగ్ కాని,అనమలిస్ జాబితాలోని ఓటర్లకు సంబంధించిన ధ్రువపత్రాల పరిశీలనపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.భారత ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు.గ్రామంలో నిర్మిస్తున్న వి.ఓ. భవన నిర్మాణ పనులను పరిశీలించి,పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.గ్రామంలో నెలకొన్న ఇసుక కొరత సమస్యను స్థానిక ప్రజాప్రతినిధులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా,ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి అవసరమైన ఇసుకను అందించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# కాంగ్రెస్ బాకీ కార్డు ఫ్లెక్సీ తో ర్యాలీ చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



▸▸బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారెంటీ బాకీ కార్డు 420 హామీలు అమలు చేయడంలో విఫలమైంది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడి 1000 రోజులు పూర్తి చేసుకున్న హామీలను అమలు చేయడంలో విఫలమైంది కావున కాంగ్రెస్ గ్యారెంటీ బాకీ కార్డుతో 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీని తయారు చేసి బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు జనార్దన్ మాట్లాడుతూ ఎన్నికల గ్యారెంటీ ప్రకారం ఇవ్వవలసిన కాంగ్రెస్ వాకి కార్డును ప్రతి ఒక్కరికి పంచడం జరిగింది. అలాగే ఇచ్చిన 420 హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం విఫలమైంది అని వారు అన్నారు ఈ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను మహిళలకు 2500 హామీ ఇచ్చారు 33 నెలల నుండి ఇవ్వలేదు ప్రతి మహిళకు 82,500 కాంగ్రెస్ పార్టీ బాకీ ఉంది కళ్యాణ లక్ష్మి సాది ముబారక్ ఆడబిడ్డల పెండ్లిలకు తులం బంగారం బాకీ వృద్ధులకు బీడీ కార్మికులకు పెన్షన్ నెలకు 4000 హామీ ఇచ్చారు 33 నెలల నుండి అమలు చేయలేదు. ప్రతి పింఛన్దారుడికి 66,000 కాంగ్రెస్ పార్టీ బాకీ దివ్యాంగులకు పెన్షన్ నెలకు 6000 హామీ ఇచ్చారు 33 నెలల నుండి ఇవ్వలేదు 66000 దివ్యాంగులకు మహిళలకు బాకీ విద్యార్థులకు స్కూటీ బాకీ ఫీజు రియంబర్స్మెంట్ కాలేజీ విద్యార్థులకు ఫీజు బకాయిలు 1200 కోట్లు బాకీ రైతు భరోసా 4 ఎకరాల రైతులకు ఒక లక్ష ,2000 బాకీ రైతులకు రుణమాఫీ రెండు లక్షల బాకీ వరి పంటకు 500 బోనస్ ఎకరాకు 12,500 హామీ ఆరు పంటలకు ప్రతి ఎకరాకు 75000 బాకీ రైతు కూలీలకు ఉపాధి హామీ సంవత్సరానికి 12000 హామీ ఇచ్చారు రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు ఇవ్వలేదు రైతు కూలీలకు 24 వేల రూపాయలు కాంగ్రెస్ పార్టీ బాకీ నిరుద్యోగులకు రెండు లక్షల ఉద్యోగాలు బాకీ నిరుద్యోగ భృతి 33 నెల నుండి ఇవ్వలేదు ప్రతి నిరుద్యోగి ఒక లక్ష 32 వేల రూపాయలు బాకీ విద్య భరోసా కార్డు విద్యార్థులకు 5 లక్షల బాకీ ఆటో కార్మికులకు సంవత్సరానికి 12000 హామీ ఇచ్చారు రెండు సంవత్సరాలు గడిచిన ఇప్పటివరకు రూపాయలు ఇవ్వలేదు ప్రతి ఆటో కార్మికుడికి 24 వేల రూపాయలు బాకీ కాంగ్రెస్ పార్టీ ఉంది అని వారు విమర్శించారు ఈ కార్యక్రమంలో నాయకులు మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గండ్ర హరీష్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ వెంకటరాణి సిద్దు మాజీ హరీష్ రెడ్డి పిఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్ కౌన్సిలర్స్ భోగం నరేందర్ బుర్ర రమాదేవి సదానందం జ్యోతుల మంజుల తదితరులు పాల్గొన్నారు

# వెయ్యి రోజులు నెరవేరని హామీలు



▸▸కాంగ్రెస్ పాలనపై బీఆర్ఎస్ సమరభేరి...

▸▸పరకాలలో చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో భారీ నిరసన..

**పరకాల, నేటిధాత్రి:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి విమర్శించారు.కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పరకాలలో భారీ నిరసన చేపట్టారు.చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ నుంచి బస్టాండ్ వరకు 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో ర్యాలీ నిర్వహించి,అనంతరం బస్టాండ్ కూడలిలో ధర్నా చేపట్టారు.అంబేద్కర్ సెంటర్‌లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం ర్యాలీ ప్రారంభమైంది.బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.420 అడుగుల భారీ ఫ్లెక్సీతో నిర్వహించిన ర్యాలీ ప్రత్యేక ఆకర్షణగా



నిలిచింది.ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలతో పాటు రైతు రుణమాఫీ,రైతు భరోసా,రెండు లక్షల ఉద్యోగాలు తదితర హామీలను ప్రజలకు ఇచ్చిందన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే హామీలను అమలు చేస్తామని చెప్పినా,వెయ్యి రోజులు పూర్తయినప్పటికీ హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయలేదని ఆరోపించారు. రైతులు, మహిళలు, యువత, నిరుద్యోగులు, పేదలకు ఇచ్చిన హామీలపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుని హామీలను తక్షణమే అమలు చేయాలని కోరారు. ప్రభుత్వం స్పందించకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో పరకాల నియోజకవర్గవ్యాప్తంగా మరింత పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని చల్లా ధర్మారెడ్డి హెచ్చరించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు.కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రజలు మోసపోతారని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ముందుగానే హెచ్చరించారని ఆయన గుర్తుచేశారు.ప్రస్తుతం కాంగ్రెస్ పాలనపై ప్రజలకు వాస్తవ పరిస్థితి అర్థమైందని,రాబోయే రోజుల్లో ప్రజలే తగిన సమాధానం చెబుతారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగామాజీ సీఎం వైఎస్సార్ 17వ వర్ధంతి

**గణపురం, నేటిధాత్రి:**



గణపురం మండలం గాంధీనగర్ గ్రామంలోకాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో దివంగత నేత డా.వైఎస్ రాజ శేఖర రెడ్డి 17వర్ధంతి ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగ హాజరైన గ్రామ సర్పంచ్ డా. ఇంజపల్లి శ్రీనివాస్ మాట్లాడుతు మహానేత వైఎస్ఆర్ తన యాత్ర తో ఉమ్మడి రాష్ట్ర రైతన్న ల కష్టాలు తెల్సుకొని తాను ముఖ్య మంత్రి అవ్వగానే ఏక కాలం లో ఋణమాఫీ ఫీజు రీ ఎంబర్స్ మెంట్ 108 ఆరోగ్య శ్రీ ప్రధాత రైతులకు ఉచిత కరెంట్ లాంటి పతకాలు ప్రవేశ పెట్టి న మహానేత మన మధ్యలో లేక పోయిన వారి సేవలు చిర స్మరనీయం అని కొని యాడారు.ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ డా. ఇంజపల్లి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు వెంపటి భువన సుందర్ జిల్లా ఈసీ సభ్యులు అప్పాల శ్రీనివాస్ గ్రామశాఖ అధ్యక్షులు పోతరాజు సురేష్ మాజీ సింగల్ విండో డైరెక్టర్ సెగ్గం శ్రీనివాస్ అన్నపూర్ణ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు సెగ్గం రవికుమార్ మాజీ ఉపసర్పంచ్ లు మిట్టపల్లి సారంగపాణి కొండపర్తి శంకరమూర్తి సామల తిరుపతి రెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బెక్కమ్ స్వామి పద్మశాలి సంఘం అధ్యక్షులు ముడుతనపెల్లి సమ్మయ్య మాదిగ జాగృతి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి కుర్రి సుధాకర్ ప్రచార కార్యదర్శి ఇంజపెల్లి ప్రవీణ్ గ్రామ ప్రజలు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.

# కళ్యాణిఖని ప్రెస్ క్లబ్ కు సింగరేణి అండ

అభివృద్ధి కార్యక్రమాలపై ప్రెస్ క్లబ్ సభ్యులతో జీఎం రాధాకృష్ణ చర్చ



**మంచిర్యాల, నేటిధాత్రి:** మందమర్రి ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ రాధాకృష్ణను కళ్యాణిఖని ప్రెస్‌క్లబ్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా నూతనంగా ఏర్పాటైన ప్రెస్‌క్లబ్ కమిటీ సభ్యులను జీఎంకు పరిచయం చేసి,కమిటీ వివరాలను తెలియజేశారు.నూతన కమిటీ సభ్యులకు రాధాకృష్ణ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సింగరేణి సంస్థకు సంబంధించిన పలు అంశాలతో పాటు మందమర్రి ఏరియా అభివృద్ధి కోసం సంస్థ చేపడుతున్న వివిధ కార్యక్రమాలు,అభివృద్ధి పనులపై జీఎం క్లబ్ సభ్యులకు వివరించారు.కళ్యాణిఖని ప్రెస్‌క్లబ్ నూతనంగా ఏర్పాటు చేసిన కార్యాలయానికి అవసరమైన వసతుల కల్పనలో భాగంగా సింగరేణి క్వార్టర్ కేటాయించాలని క్లబ్ సభ్యులు జీఎంను కోరారు.దీనిపై జీఎం రాధాకృష్ణ సానుకూలంగా స్పందిస్తూ,త్వరలోనే క్వార్టర్ కేటాయించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.సింగరేణి సంస్థ తరపున సానుకూలంగా స్పందించి సహకరిస్తున్న జీఎం రాధాకృష్ణకు కళ్యాణిఖని ప్రెస్‌క్లబ్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రకృతి సేద్యంతోనే లాభసాటి వ్యవసాయం మొగుళ్లపల్లి రైతులకు అవగాహన



**మొగుళ్లపల్లి, నేటిధాత్రి:** మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని రైతువేదికలో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ATMA) పథకం ద్వారా రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు.మండల వ్యవసాయ అధికారి సురేందర్ రెడ్డి, భూపాలపల్లి కృషి విజ్ఞాన కేంద్రం కోఆర్డినేటర్ డా. కె. మదన్ మోహన్ రెడ్డి రైతులకు ఆధునిక వ్యవసాయ పద్ధతులపై అవగాహన కల్పించారు.రసాయనాలు లేని సహజసిద్ధ సాగు, నేల తయారీ, విత్తన శుద్ధి, సమతుల్య ఎరువుల వాడకం, పురుగుల నివారణ, వాతావరణ మార్పులను తట్టుకునే పంటలు, డిజిటల్ యాప్ ల వినియోగం, మార్కెటింగ్ అంశాలపై వివరించారు. ప్రకృతి సేద్యం ద్వారా తక్కువ పెట్టుబడితో అధిక లాభం పొందవచ్చని సూచించారు.ఈ కార్యక్రమంలో AEOలు శ్రీకాంత్, నూతన్ ప్రసాద్, ప్రజాప్రతినిధులు, అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

# సీపీఆర్‌తో నిండు ప్రాణం కాపాడిన వైద్య దంపతులు

▸▸రోడ్డుపై కుప్పకూలిన వ్యక్తికి సకాలంలో వైద్యం.. వైద్యుల మానవత్వానికి ప్రశంసలు...



**మంచిర్యాల, నేటిధాత్రి:** సీపీఆర్ తో నిండు ప్రాణం కాపాడిన వైద్య దంపతులు అత్యవసర సమయంలో సకాలంలో స్పందించి ఓ వ్యక్తి ప్రాణాలను కాపాడిన వైద్య దంపతుల మానవత్వం మంచిర్యాలలో ప్రశంసలు అందుకుంది.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ పరిధిలోని గర్మిళ్ల ప్రాంతంలో మల్లేష్ అనే వ్యక్తి బైక్‌పై వెళ్తుండగా అకస్మాత్తుగా గుండెనొప్పి రావడంతో రోడ్డుపై కుప్పకూలిపోయారు.అదే సమయంలో వెనుక కారులో వెళ్తున్న వైద్య దంపతులు డాక్టర్ ఎగ్గన శ్రీనివాస్,డాక్టర్ సునీత వెంటనే స్పందించారు.మల్లేష్ పరిస్థితిని గమనించి ఆలస్యం చేయకుండా సీపీఆర్ (కార్డియో పల్మనరీ రిససిటేషన్) అందించారు.సకాలంలో సీపీఆర్ చేయడంతో ఆయన ప్రాణాపాయం నుంచి బయటపడినట్లు తెలిపారు.అత్యవసర పరిస్థితుల్లో సీపీఆర్ ఎంత కీలకమో చాటిచెప్పిన ఈ ఘటన స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.ప్రాణాపాయ స్థితిలో ఉన్న వ్యక్తికి తక్షణమే స్పందించి వైద్య సహాయం అందించిన డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ సునీత దంపతుల సేవాభావాన్ని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా బీజేపీ కార్పొరేటర్లు ముఖేష్ గౌడ్,కస్తూరి నాగరాజు, బోట్ల అనిత--సత్యం వైద్య దంపతులను అభినందించి ఘనంగా సత్కరించారు.

# కోయగూడెంలో పీపుల్స్ చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పాఠశాల ప్రారంభించిన మంత్రి సీతక్క



**ములుగు, నేటిధాత్రి:** నాడు గోవిందరావుపేట మండలం కోయగూడెంలో పీపుల్స్ చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ వారు ఏర్పాటు చేసిన పాఠశాలను రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ మారుమూల ప్రాంతాల్లో పేద విద్యార్థుల కోసం పీపుల్స్ చిల్డ్రన్ స్వచ్ఛంద సంస్థ వారు చేస్తున్న సేవలను మంత్రి సీతక్క గారు అభినందించారు వారు పాఠశాలను ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని వారు ఇలాంటి మంచి కార్యక్రమాలు మరెన్నో చేసి మంచి గుర్తింపు పొందాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే గండ్ర సత్తన్న




▸▸ధర్మారావుపేట పెద్దమ్మ గుడికి ఐదు లక్షల రూపాయల చేయూత...

▸▸ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్...

**గణపురం, నేటిధాత్రి:** గణపురం మండలం ధర్మారావుపేట గ్రామంలో నిర్మిస్తున్న ముదిరాజ్ ల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి ఆలయానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు గారు ప్రస్తుతం 5 లక్షల రూపాయల వరకు సహకరిస్తానని తెలపడం పట్ల ముదిరాజ్ కులస్తులు హర్షం వ్యక్తం చేయడం జరిగింది ఆలయ నిర్మాణ కార్యక్రమంలో మరో ఐదు లక్షలు అందేలా చూస్తానని మాట ఇవ్వడంతో గండ్ర సత్తన్నకు ముదిరాజ్ ల పట్ల వున్న ప్రేమభిమానానికి కృతజ్ఞతలు తెలపడం జరుగుతుందని ఆలయ కమిటీ అధ్యక్షులు ఆకుల సుభాష్ ముదిరాజ్ అన్నారు ఎమ్మెల్యే కి ముదిరాజ్ కులస్తుల తరుపున విన్నవించి సహకారం చేసిన మండల అధ్యక్షులు తాళ్లపెల్లి భాస్కర్ రావు కి గ్రామ సర్పంచ్ పూజారి రాజేందర్ కి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దలు ఆకుల రవీందర్ ముదిరాజ్ ఆకుల సదానందం మాల సాంబయ్య కమిటీ ప్రధానకార్యదర్శి ఆకుల క్రిష్ణ స్వామి సభ్యులు ఊరడి రాజయ్య ఆకుల సంపత్ ఆకుల రవి ఆకుల రమేష్ మామిడి జితేందర్ రాజు రాగల్ల మొండయ్య ఆకుల బుచ్చయ్య మంద్రి నర్సయ్య రాజోజ్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలకు బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం

ఎమ్మెల్యే గండ్ర సత్యనారా యణరావు




**శాయంపేట, నేటిధాత్రి:** శాయంపేట మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యా ర్థుల ఆరోగ్యం, పోషకా హారం మరియు విద్యా ప్రగతిని దృష్టిలో ఉంచుకొని చేపట్టిన బ్రేక్‌ఫాస్ట్ కార్యక్రమాన్ని భూపాలపల్లి ఎమ్మెల్యేగండ్ర సత్యనారా యణరావు రేపు ఉదయం 09:00 గంటలకు జెడ్పిహెచ్ ఎస్ బాలికల ఉన్నత పాఠశాలలో లాంఛనంగా ప్రారంభించనున్నారు. విద్యార్థులకు పోషక విలువలతో కూడిన అల్పాహారం అందిం చడం ద్వారా వారి ఆరో గ్యం, హాజరు మరియు అభ్యసన సామర్థ్యాన్ని మెరుగుపరచడమే ఈ కార్యక్రమం లక్ష్యమని మండల విద్యాధికారి తెలిపారు

# ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

▸▸టీఆర్పి పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్...



**భూపాలపల్లి, నేటిధాత్రి:** భూపాలపల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఈ సందర్భంగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న పలువురు రోగులను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. సూపరింటెండెంట్‌తో మాట్లాడి, ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే పేద, మధ్యతరగతి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా నాయకులు మడే సంతోష్, లక్పతి రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో గణితంలో ఎంటిటీఎస్ ప్రోగ్రామ్.



హనుమకొండ, నేటిధాత్రి: కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలోని యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, హనుమకొండలో ఎమ్మిటీఎస్ కార్యక్రమానికి సంబంధించిన ప్రత్యేక కార్యక్రమాన్ని సెప్టెంబర్ 18, 19 తేదీల్లో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను బుధవారం కాకతీయ విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి మరియు రిజిస్ట్రార్ ఆచార్య రామచంద్రం కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో గణితంపై ఆసక్తిని పెంపొందించడంతో పాటు, ఉన్నత విద్య మరియు పరిశోధన వైపు వారిని ప్రోత్సహించే ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని అన్నారు. గణితం పట్ల ఆసక్తి ఉన్న డిగ్రీ విద్యార్థులు ఈ నెల 5 వరకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఫైనల్ లిస్ట్ 7 న విడుదల చేస్తారని లోకల్ కోఆర్డినేటర్ డాక్టర్ టి నాగయ్య తెలిపారు. ఎమ్మిటీఎస్ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు గణితం పట్ల నైపుణ్యాభివృద్ధి పెంపొందించుకునే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్ జ్యోతి, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ మనోహర్, ఎస్డీఎల్సీ డైరెక్టర్ ప్రొఫెసర్ సురేష్ లాల్, సైన్స్ డీన్ ప్రొఫెసర్ వెంకటరామ్ రెడ్డి, గణిత విభాగం అధిపతి డాక్టర్ సౌజన్య, వైస్ ప్రిన్సిపల్ రహమాన్ మరియు ఆర్ట్స్ కాలేజీ గణిత విభాగ అధ్యాపకులు డాక్టర్ అంజన్ రావు, డాక్టర్ రవికుమార్, డాక్టర్ మంజుల, డాక్టర్ శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దుకు అంగీకరించిన యాజమాన్యం




**ఏఐటీయూసీ పోరాట ఫలితమే కార్మికుల అగ్రిమెంట్ల సాధన...**

**ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్...**

భూపాలపల్లి, నేటిధాత్రి: సింగరేణి కార్మికులకు పెరిక్స్ పై ఇన్కమ్ టాక్స్ రద్దుకు యాజమాన్యం అంగీకరించిందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. కేటికె ఓసి 3 (యూజీ) గనిలో గేట్ మీటింగ్ నిర్వహించారు. కేటికె ఓసి యూ జీ గనిలో పిట్ సెక్రటరీ ఎల్. శంకర్ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆర్ ఎల్ సి మీటింగ్లో ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న కార్మికుల సమస్యలను 21 డిమాండ్లను యాజమాన్యం అంగీకరించిందని తెలిపారు. ఎంతో కాలం నుండి ఎదురుచూస్తున్న కార్మికుల సొంతింటి కల త్వరలోనే నెరవేరబోతుందని యాజమాన్యం సొంతింటి పథకం అమలుకు ఒప్పందం జరిగిందని పేర్కొన్నారు. కార్మికులు సొంత ఇల్లు నిర్మించుకోవడానికి సంబంధించిన అంశంపై అధ్యయనం చేసి, మరి కొన్ని నెలల్లో నివేదిక సమర్పించేలా అధ్యయన కమిటీని ఏర్పాటు చేయడానికి అంగీకరించారన్నారు. అలాగే 2016--17 జె ఎం ఈ టి లకు ఓవర్ మాన్ ప్రమోషన్లు కల్పించేందుకు అంగీకరించారన్నారు. ముఖ్యంగా కార్మికులు ఎదుర్కొంటున్న మారు పేర్ల సమస్యను పరిష్కరించేందుకు అంగీకరించారని తెలిపారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు ఆర్థిక భరోసా: కార్మికుల సహజ మరణం సంభవించిన సందర్భాల్లో కార్మికుల కుటుంబాలకు బ్యాంకు, కంపెనీ ద్వారా మొత్తంగా ?20 లక్షల వరకు ఆర్థిక సహాయం అందించే విధంగా ఒప్పందం చేసుకున్నారని వివరించారు. 149 మంది డిపెండెంట్లకు ఆఫీస్ ఆర్డర్ పెండింగ్ లో ఉన్న149 మంది డిపెండెంట్లకు డిపెండెంట్ ఉద్యోగాలు ఇవ్వడం కోసం చర్చించడం జరిగిందన్నారు. కార్మికుల రక్షణకు సంబంధించిన పరికరములు ఇతర పని ముట్లు త్వరితగతిన అందించడానికి ఒప్పందం చేసుకున్నారని అన్నారు. మైనింగ్ స్టాఫ్, టెక్నికల్ స్టాఫ్, సూపర్వైజర్, మెడికల్ బోర్డు ఇట్లా అనేక సమస్యలపై యాజమాన్యం అంగీకరించినట్లు తెలిపారు. కార్మికుల పక్షాన నిత్యం నిరంతరం పోరాటాలు చేసేది ఏఐటీయూసీ గుర్తింపు సంఘం మాత్రమేనని అన్నారు. ఇతర సంఘాలు చేస్తున్న దుష్ప్రచారాలను తిప్పికొట్టాలని రాబోయే రోజుల్లో యూనియన్ కు అండగా కార్మికులు నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ సుధాకర్ రెడ్డి, బ్రాంచ్ కమిటీ నాయకులు నూకల చంద్రమౌళి, ఆర్గనైజింగ్ సెక్రటరీ జగత్ రావు, ఓసి-3 పిట్ సెక్రటరీ కృష్ణా రెడ్డి, బ్రాంచి నాయకులు లింగయ్య,సోమిరెడ్డి, వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి,హరీష్,పిట్ కమిటీ గౌరవ అధ్యక్షులు శ్రీనివాస్,అసిస్టెంట్ పిట్ సెక్రటరీ మహేందర్ రావు, సీనియర్ నాయకులు లింగయ్య,నగేష్,శ్రీనివాస్,రాజేందర్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ లో ఘనంగా వైఎస్ఆర్ వర్ధంతి వేడుకలు.

**యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు రవి నాయక్...**



కోదాడ, నేటిధాత్రి: దివంగత ముఖ్యమంత్రి మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి వేడుకలను బాలాజీ నగర్ లో అత్యంత ఘనంగా నిర్వహించారు. యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు రవి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్థానిక 7వ వార్డు కౌన్సిలర్ చైతన్య నాయక్, కాంగ్రెస్ శ్రేణులు, వైయస్సార్ అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రవి నాయక్ వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వైయస్ రాజశేఖర్ రెడ్డి తెలుగు ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్న ప్రజా నాయకుడని కొనియాడారు. ఆయన ప్రవేశపెట్టిన ఉచిత విద్యుత్, ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్, ఇళ్ల స్థలాల పంపిణీ వంటి పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాయని గుర్తు చేశారు. వైయస్సార్ ఆశయ సాధనకు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు కట్టుబడి పని చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బర్సాపేట్ బాలాజీ నాయక్, వెంకటరమణ, రాజు నాయక్, బానోతు రవి రామ్ నాయక్, చంద్రశేఖర్, నజీర్, శివ లాల్, ఎస్కే చాంద్ పాషా, సాందు వీరన్న, మాళోతు వీరన్న, హమాలీ సంఘం నాయకులు తదితరులు వారి సభ్యులు యువజన కాంగ్రెస్ కార్యకర్తలు మరియు ప్రజలు పాల్గొని మహానేతకు నివాళులర్పించారు.

# అంకుషాపూర్ సుబ్బక్కపల్లిలో పోషణపై అవగాహన



భూపాలపల్లి, నేటిధాత్రి: టేకుమట్ల మండలంలోని అంకుషాపూర్, సుబ్బక్కపల్లి గ్రామాల్లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా సంక్షేమ అధికారిణి మల్లేశ్వరి ఆదేశాల మేరకు డి హెచ్ ఇ డబ్ల్యు ఆధ్వర్యంలో బాలికలు, మహిళలు చిన్నారుల పోషణ, ఆరోగ్యం, విద్య, భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళ సాధికారత కోఆర్డినేటర్ క్రిష్ణ బాలికల ఆరోగ్యకరమైన భవిష్యత్తుకు చిన్ననాటి నుంచే పౌష్టికాహారం అందించడం ఎంతో అవసరమన్నారు. పోషకాహార లోపం, రక్తహీనత వంటి సమస్యలను నివారించేందుకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. బాలికల ఆరోగ్యం, విద్య, భద్రతతో పాటు బాల్యవివాహాల నివారణపై గ్రామస్థాయిలో నిరంతర అవగాహన కల్పించాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. అంగన్వాడీ టీచర్లు భాగ్య లక్ష్మి, స్వప్న మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు బాలికలకు పోషకాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై నిరంతరం అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ సేవలను ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని తెలిపారు. తదుపరి లబ్ధిదారులకు టి హెచ్ ఆర్ డిస్ట్రిబ్యూషన్ చేయడం జరిగింది. కార్యక్రమంలో జెండర్ స్పెషలిస్ట్ అనూష,మమత, సుబ్బక్కపల్లి సర్పంచ్ రాజేందర్, అంకుషాపూర్ ఉపసర్పంచ్ మౌనిక,అంగన్వాడీ టీచర్లు, భాగ్య లక్ష్మి ,స్వప్న, గ్రామ ప్రజలు, గర్భిణీలు, బాలింతలు బాలికలు పాల్గొన్నారు.

# పరకాలలో ఘనంగా తెలంగాణ విమోచన దినోత్సవం

**అమరవీరులకు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్ రావు ఘన నివాళులు...**



పరకాల, నేటిధాత్రి: తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా పరకాల అమరధామంలో బీజేపీ ఆధ్వర్యంలో అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు. బీజేపీ పరకాల పట్టణ అధ్యక్షుడు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సాయిబాబా గుడి వద్దకు చేరుకున్న రామచందర్



రావుకు బీజేపీ నాయకులు,కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. అనంతరం నాయకులు,కార్యకర్తలతో కలిసి ర్యాలీగా పరకాల అమరధామానికి చేరుకున్నారు. అమరవీరుల స్మారక స్థూపం వద్ద పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించి మౌనం పాటించి నిజాం నిరంకుశ పాలన,రజాకార్ల అణచివేతకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణత్యాగం చేసిన పరకాల అమరవీరులను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా రామచందర్ రావు మాట్లాడుతూ నిజాం,రజాకార్ల నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన పరకాల అమరవీరుల త్యాగం చిరస్మరణీయమన్నారు. వారి త్యాగాలు,పోరాట స్ఫూర్తి వల్లే తెలంగాణ విమోచనం సాధ్యమైందని తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని బీజేపీ ఎప్పటినుంచో డిమాండ్ చేస్తోందన్నారు. అమరవీరుల పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. వారి త్యాగాలు,పోరాట స్ఫూర్తిని ప్రజల్లోకి మరింతగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్,బీఆర్ఎస్ పార్టీలు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని విస్మరించాయని విమర్శించారు. అమరవీరుల చరిత్రను కాపాడుతూ వారి ఆశయాల సాధన కోసం బీజేపీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి,జిల్లా ఇన్చార్జి బూర నర్సయ్య గౌడ్,పరకాల కాంటెస్టెడ్ ఎమ్మెల్యే,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పగడాల కాళీ ప్రసాద్ రావు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గంట రవిరావు పద్మ,మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు,డా. పెసరు విజయచందర్ రెడ్డి,డా. సిరంగి సంతోష్ కుమార్, గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, కాచం గురు ప్రసాద్, గుజ్జ సత్యనారాయణ,హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆర్పీ జయంత్ లాల్, దేవునూరి మేఘనాథ్, ఎర్రం రామన్న,పరకాల కౌన్సిలర్లు కుక్కల విజయ్,బెజ్జంకి పూర్ణాచారి, ఆకుల లావణ్య శ్రీధర్,పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం,పాలకుర్తి తిరుపతి,మిడిదొడ్డి నరేష్,చందుపట్ల రాజేందర్ రెడ్డి, దగ్గు విజేందర్ రావు,కొలనుపాక భద్రయ్య, సిరంగి సతీష్ కుమార్,బాసాని సోమరాజు, ఆంజనేయులు, మహిళా నాయకురాళు సదా రాణి, వెలిశెట్టి శారద, నాయకులు కానుగుల గోపీనాథ్, దుబాసి కృష్ణ ప్రసాద్, దంచనాల కిరణ్, పైండ్ల రంజిత్, మెంతుల సురేష్, ముత్యాల దేవేందర్,సాదా మధుకర్,రజనీకాంత్, కాగితపు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి ఎంపీ డీకే అరుణ.

**బాలానగర్ లో.. ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు...**



బాలానగర్, నేటిధాత్రి: మహిళలు తమ వ్యక్తిగత ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని ఎంపీ డీకే అరుణ సూచించారు. శరీరంలో స్వల్ప మార్పులు కనిపించినా నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆమె అన్నారు. మహబూబ్ నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం బాలానగర్ మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం హైదరాబాద్ ఫ్యూయలింగ్ గ్రోత్ ఫౌండేషన్, బసవతారకం ఇండో-అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమానికి ఎంపీ డీకే అరుణ, కలెక్టర్ కుష్బూ గుప్తా ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. క్యాన్సర్ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స ద్వారా పూర్తిగా నయం చేసుకునే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని తెలిపారు. మహిళలు తమ ఆరోగ్య సమస్యలను కుటుంబ బాధ్యతల కారణంగా వాయిదా వేయకుండా ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ముఖ్యంగా రొమ్ము, గర్భాశయ సంబంధిత క్యాన్సర్లపై మహిళలు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీజేపీ ఉపాధ్యక్షులు గోపాల్ నాయక్, కార్యకర్తలు, అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

# 22-ఏ నిషేధిత భూముల జాబితాల రూపకల్పనలో అత్యంత జాగ్రత్త వహించాలి

**దేవాదాయ శాఖ భూములపై ప్రభుత్వ ప్రయోజనాలను పరిరక్షించాలి...**

**అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి బి.ఎస్. లత...**



జగిత్యాల, నేటిధాత్రి: జిల్లాలోని దేవాదాయ శాఖకు సంబంధించిన భూములను 22-ఏ నిషేధిత భూముల జాబితాలో చేర్చే ప్రక్రియను అత్యంత జాగ్రత్తగా, ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీమతి బి.ఎస్. లత అధికారులను ఆదేశించారు. 22-ఏ నిషేధిత భూముల జాబితాల తయారీ, పరిశీలన, తుది ఖరారుపై జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, కరీంనగర్ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీమతి సుప్రియ, ఆ శాఖ సిబ్బందితో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత మాట్లాడుతూ దేవాలయాలు, ఇతర దేవాదాయ సంస్థలకు చెందిన భూముల సర్వే నంబర్లు, ఉప విభాగ సంఖ్యలు, విస్తీర్ణం, భూమి వర్గీకరణ, యాజమాన్య వివరాలు, రెవెన్యూ, దేవాదాయ శాఖ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన తరువాతనే 22-ఏ జాబితాలను తుది ఖరారు చేయాలని సూచించారు. రెవెన్యూ, దేవాదాయ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, సంబంధిత రికార్డులను పరస్పరం సరిచూసుకోవాలని ఆదేశించారు. దేవాదాయ భూములు పొరపాటున జాబితా నుంచి మినహాయించబడకుండా, అలాగే తప్పుడు సర్వే నంబర్లు లేదా విస్తీర్ణాలు నమోదు కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని స్పష్టం చేశారు. ప్రభుత్వ, దేవాదాయ శాఖ ప్రయోజనాలకు భంగం కలిగించే విధంగా ఎలాంటి లోపాలు, అనధికార మార్పులు లేదా మినహాయింపులు చోటుచేసుకోకుండా ప్రతి ప్రతిపాదనను బాధ్యతాయుతంగా పరిశీలించాలని తెలిపారు. క్షేత్రస్థాయి పరిస్థితులు, అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులు, దేవాదాయ శాఖ రిజిస్టర్లు, ఇతర ఆధారాలను సమగ్రంగా ధృవీకరించిన అనంతరమే జాబితాలను ఖరారు చేయాలని ఆదేశించారు. దేవాదాయ శాఖ ఆస్తుల పరిరక్షణకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నదని, సంబంధిత భూముల విషయంలో ప్రభుత్వ ప్రయోజనాలను పూర్తిస్థాయిలో కాపాడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని పేర్కొన్నారు. నిర్ణీత గడువులోగా సమగ్రంగా పరిశీలించిన, దోషరహితమైన తుది 22-ఏ నిషేధిత భూముల జాబితాలను సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లాలోని తహసీల్దార్లు, కరీంనగర్ దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ శ్రీమతి సుప్రియ, దేవాదాయ శాఖ అధికారులు, సిబ్బంది, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# పోచమ్మ మొక్కులు తీర్చుకున్న కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్



నెక్కొండ, నేటిధాత్రి: మండలంలోని చంద్రుగొండ గ్రామంలో శ్రావణమాసం సందర్భంగా పోచమ్మ తల్లి వేడుకలు అంగరంగ వైభవంగా సర్పంచ్ బక్కి కవిత అశోక్ ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బక్కి అశోక్ హాజరై అమ్మవారి మొక్కులు తీర్చుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మార్కెట్ కమిటీ సభ్యుడు మామిళ్ళ మల్లారెడ్డి, మండల నాయకుడు బక్కి నరేష్, తంశెట్టి సాంబయ్య, ఉప సర్పంచ్ సంపత్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోక అనిల్, వార్డు సభ్యులు బక్కి రాజశేఖర్, కొమ్ముల చిన్నారి, భువనగిరి సుస్మిత శివ, కొత్తూరు అనూష నవీన్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిళ్ల మల్లారెడ్డి, చాగంటి రాము, ఎర్ర విజేందర్, చిద్రబోయిన సారయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి.



**మంగపేట పాఠశాలల్లో జిల్లా విద్యాధికారి పి. సిద్ధార్థరెడ్డి ఆకస్మిక తనిఖీ...**

మంగపేట, నేటిధాత్రి: విద్యార్థుల్లో శాస్త్రీయ ఆలోచనా విధానాన్ని పెంపొందించడంతో పాటు ప్రయోగాత్మక విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలని జిల్లా విద్యాధికారి పి. సిద్ధార్థరెడ్డి సూచించారు. బుధవారం మంగపేటలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మంగపేట ప్రాథమిక పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాధికారి విద్యార్థులకు యూనిఫాం దుస్తులను పంపిణీ చేశారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ వారి చదువు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం మంగపేట ఉన్నత పాఠశాలను సందర్శించిన ఆయన తరగతి గదుల్లో బోధనా విధానాన్ని పరిశీలించారు. విద్యార్థులు కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రయోగాల ద్వారా విషయాలను అర్థం చేసుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ మేరకు విద్యార్థులు ప్రయోగాలు నిర్వహించేందుకు అవసరమైన ప్రయోగ సామగ్రిని అందజేశారు. పాఠశాలల్లో విద్యా ప్రమాణాల పెంపు, విద్యార్థుల హాజరు, అభ్యసన సామర్థ్యం, ప్రయోగాత్మక బోధన తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారిణి పొడెం మేనక, ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ వెంకటస్వామి ఉల్లాస్ కోఆర్డినేటర్ కృష్ణబాబు, జి.సి.డి.ఓ. రజిత తదితరులు జిల్లా విద్యాధికారితో పాటు పాల్గొన్నారు.

# ఓటు హక్కుపై నిర్లక్ష్యం వద్దు.. వెంటనే స్పందించండి




**సర్ నోటీసులు అందుకున్న వారికి 40 రోజుల అవకాశం: ఏ ఈ ఆర్ ఓ, ఏసీపీ బాల శ్రీనివాస్...**

మౌలాలి, నేటిధాత్రి: సర్ నోటీసులు అందుకున్న వారు నిర్ణీత గడువులోగా తమ వద్ద ఉన్న గుర్తింపు పత్రాలతో అధికారులను సంప్రదించి వివరాలను సరిచేసుకోవాలని ఏసీపీ బాల శ్రీనివాస్ సూచించారు. సర్ నోటీసుల పరిష్కారానికి 40 రోజుల సమయం ఉందని ఆయన వెల్లడించారు. ఆధార్ కార్డు, ఓటర్ ఐడీ, విద్య అర్హత సర్టిఫికేటు, జనన ధ్రువీకరణ పత్రం ఇంకా ఏదైనా ప్రభుత్వం జారీ చేసిన ఇతర గుర్తింపు పత్రాలను తీసుకెళ్లి అధికారులకు చూపించి తమ వివరాలను నిర్ధారించుకోవాలని సూచించారు. ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం చేయకుండా చర్యలు తీసుకోవడం ద్వారా ఓటు హక్కుకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. మౌలాలి సర్కిల్ పరిధిలోని వినాయక్ నగర్ డివిజన్ వార్డు కార్యాలయంలో సర్ నోటీసుల పరిష్కారం కోసం అధికారులు అందుబాటులో ఉన్నారని ఏసీపీ బాల శ్రీనివాస్ తెలిపారు. నోటీసులు అందుకున్న ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవాలని ఆయన కోరారు.

# సంక్షేమ పథకాల అభివృద్ధి ప్రదాత వైయస్సార్



**కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి...**

శాయంపేట, నేటిధాత్రి: బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి వారిని అభివృ ద్ధి పదంలోకి తీసుకొచ్చిన మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు ఆయన వర్ధంతిని పురస్కరించుకొని కాంగ్రెస్ మండల పార్టీ కార్యాలయం లో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలు రైతులు విద్యార్థులు మహిళల మరియు సామాన్య ప్రజల సంక్షేమశీ కోసం ఆయన అమలు చేసిన పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయి అని అన్నారు రైతుల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు మరవలేనివి పేదవాడి ఆరోగ్యం గురించి ఆలో చించి ఆరోగ్యశ్రీ వంటి పథకాన్ని తీసుకొచ్చిన మహానేత వైయస్సార్ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ హింగే భాస్కర్ మండల నాయకులు మారేపల్లి రవీందర్ చిందం రవి దుబాస్ కృష్ణమూర్తి వైనాల కుమారస్వామి శానం కుమారస్వామి లడే రాజ్ కుమార్ రవిపాల్ పత్తి శీను వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్సార్ సేవలు చిరస్మరణీయం



రామకృష్ణాపూర్, నేటిధాత్రి: దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి ప్రజా సంక్షేమానికి చేసిన సేవలు చిరస్మరణీయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వొడ్నాల శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వైఎస్సార్ వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పేదలు, రైతులు, విద్యార్థులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల కోసం వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలు చరిత్రలో నిలిచిపోతాయని పేర్కొన్నారు. వైఎస్సార్ ఆశయాల స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ మాజీ అధ్యక్షులు పల్లె రాజు, కౌన్సిలర్లు దాముక శిరీష, భీమ మల్లేష్, కూతురు ప్రభాకర్, గుర్రం శ్రీనివాస్, పట్టణ ఉపాధ్యక్షులు కాసర్ల ప్రకాష్, మాజీ కౌన్సిలర్ పనాస రాజు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# నేటిధాత్రి 9
NETI DHATHRI

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రెండు తెలుగు రాష్ట్రాల వ్యాప్తంగా
“నేటిధాత్రి 9” యూట్యూబ్ ఛానల్ లో పనిచేయుటకు
ఆసక్తి కలిగిన కెమెరామెన్లు, రిపోర్టర్లకు

# ఆహ్వానం



పత్రికా రంగంలో “23 వసంతాల” అనుభవం
కలిగిన “నేటిధాత్రి” తెలుగు వార్త పత్రిక ఆధ్వర్యంలో
ఇప్పుడు “నేటిధాత్రి 9” యూట్యూబ్ ఛానల్‌ని
“పాఠక దేవుళ్ళ కోసం ” “ శక్తి బ్రాడ్ కాస్టింగ్స్ ” ద్వారా
మీ ముందుకు తీసుకు వస్తున్నామని తెలుపుటక సంతోషిస్తున్నాము.

“నేటిధాత్రి” పత్రికను ఆదరించిన
విధంగానే “నేటిధాత్రి 9”
“ యూట్యూబ్ ఛానల్ ” కూడా
ఆదరిస్తారని కోరుకుంటూ....



మీ
కట్టా శివ సుబ్రహ్మణ్యం
సీఈఓ నేటిధాత్రి డిజిటల్ మీడియా
8520007444




మీ
కట్టా రాఘవేందర్ రావ్
సీఈఓ నేటిధాత్రి దినపత్రిక
8297779999

సంప్రదించవలసిన చిరునామా..

Srinivasa Nilayam 3rd Floor UBI Colony Road no: 03
Near TV9 Office Banjara Hills Hyderabad Pin Code : 500034

# ఆరోగ్యం కోసం స్త్రీలు ఈ 4 పనులు తప్పక చేయాలి

## నెలరోజుల్లోనే తేడా కనిపిస్తుంది!



**డెస్క్,నేటిధాత్రి:**
మహిళలు ఉదయం లేచిన నుంచి రాత్రి పడుకొనే వరకు ఇంటాబయట పనులతో ఫుల్ బిజీగా ఉంటారు. నిమిషం తీరిక లేకుండా పనుల్లో నిమగ్నమైపోతారు. అయితే గృహ బాధ్యతల కారణంగా మహిళలు తరచుగా తమ ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తారు. కానీ ఏ వయస్సులోనైనా, వారి జీవనశైలిని కొద్దిగా మార్చడం ద్వారా, వారు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు, వ్యాధులను నివారించవచ్చు వృద్ధాప్య ప్రక్రియను నెమ్మదిస్తుంది. కాబట్టి మహిళలు గుర్తుంచుకోవడం ద్వారా తమ ఆరోగ్యాన్ని ఆరోగ్యంగా ఉంచుకోగల ప్రాథమిక విషయాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

శారీరక శ్రమ: క్రమం తప్పకుండా వ్యాయామం చేసే స్త్రీలకు మెరుగైన రక్తపోటు కొలెస్ట్రాల్ స్థాయిలు ఉంటాయి. గుండె జబ్బులు, మధుమేహం , బీపీ వంటి వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది. మహిళలు మెనోపాజ్‌కు చేరుకోవడం , శారీరకంగా చురుకుగా ఉండటం వలన, వారు అనేక సమస్యలను నివారించడంలో సహాయపడుతుంది. కాబట్టి ప్రతి స్త్రీ వారానికి 4-5 రోజులు 30-60 నిమిషాల పాటు వ్యాయామం చేయాలి.

### చక్కగా నిద్రపోండి:

ఆధునిక జీవనశైలి కారణంగా చాలా మంది మహిళలకు రాత్రిపూట నిద్రపోవడం కష్టంగా మారుతోంది. అయితే మీ ఇతర బాధ్యతల మాదిరిగానే నిద్రకు కూడా ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలి. విశ్రాంతి తీసుకోవడానికి తగినంత నిద్ర పొందడం వలన మీరు ఆరోగ్యంగా ఉండటానికి , మీ శరీరాన్ని శక్తివంతంగా ఉంచడంలో సహాయపడుతుంది.

శారీరక పరీక్ష : ఏటా మీ ఆరోగ్యాన్ని పరీక్షించుకోవాలని నిర్ధారించుకోండి, ఇది మీకు ఏదైనా తీవ్రమైన అనారోగ్యం వచ్చే ప్రమాదం నుంచి వెంటనే బయటపడేలా చేస్తుంది. అటువంటి పరిస్థితిలో, వైద్యులు అధిక రక్తపోటు , అధిక స్థాయి అనారోగ్య కొలెస్ట్రాల్ వంటి ప్రాథమిక విషయాలను తనిఖీ చేస్తారు.

### ఆహారంపై శ్రద్ధ వహించండి:

మీరు తినే దానిపై శ్రద్ధ వహించండి. ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచి లేని ఆహారం కాదు. బదులుగా, ఇది ప్రోటీన్, ఫైబర్, ఆరోగ్యకరమైన కొవ్వులు , కార్బోహైడ్రేట్లతో కూడిన భోజనం తినాలి . మీరు దీనికి రకరకాల కూరగాయలు , పండ్లను జోడించవచ్చు.

# చలికాలంలో జలుబు, దగ్గు వేధిస్తోందా?

● "ఉసిరి టీ" తాగితే మంచిదట! - పైగా ఈ ప్రయోజనాలు కూడా! ఆయుర్వేదంలో ఉసిరి వినియోగం అధికం
● ఇండియన్ గూస్ బెర్రీతో బోలెడు ఆరోగ్య ప్రయోజనాలు



**హైదరబాద్,నేటిధాత్రి:**
చలికాలంలో ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాల్సిన అవసరం ఉంటుంది. ఈ సీజన్‌లో శరీరం నిస్తేజంగా మారడమే కాదు.. వ్యాధి నిరోధకశక్తి తగ్గుతుంది. వైరస్‌లు, బ్యాక్టీరియాలు వేగంగా శరీరంలోకి చేరి.. జలుబు, దగ్గు, జ్వరాలు ఇబ్బందిపెడుతుంటాయి. ఇలాంటి సమయంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు తీసుకోవాలి. తద్వారా ఎలాంటి రోగాలతో అయినా పోరాడే సామర్థ్యం లభిస్తుంది. అలా ఇమ్యూనిటీ అందించే ఫుడ్స్?లో ఉసిరితో తయారయ్యే టీ కూడా ఒకటి. మరి దీని వల్ల కలిగే ప్రయోజనాలు, ఎలా తయారు చేసుకోవాలో ఈ స్టోరీలో తెలుసుకుందాం..

### ఉసిరి టీ ఆరోగ్య ప్రయోజనాలు:

రోగ నిరోధక శక్తిని పెంచుతుంది: ఉసిరిలో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరస్తుందని.. ఫలితంగా శరీరం బాక్టీరియా, వైరస్‌లతో సమర్థవంతంగా పోరాడగలుగుతుందని ప్రముఖ న్యూట్రిషనిస్ట్ శుభాంగి తమ్మళ్వార్ అంటున్నారు. ఇందులోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు జలుబు వల్ల కలిగే గొంతు నొప్పి, వాపు వంటి లక్షణాలను తగ్గిస్తాయని అంటున్నారు.

జీర్ణ ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది : ఉసిరి తీసుకోవడం వల్ల జీర్ణక్రియ ఆరోగ్యం మెరుగుపడుతుందంటున్నారు. ముఖ్యంగా మలబద్ధకాన్ని నివారిస్తుందని చెబుతున్నారు. అంతేకాదు.. ఉసిరి.. జీర్ణ రసాల స్రావాన్నీ ప్రేరేపించి పోషకాల శోషణను మెరుగుపరుస్తుందని.. ఫలితంగా అజీర్ణం, ఉబ్బరం వంటి సమస్యలు తగ్గిపోతాయంటున్నారు.

కళ్ల ఆరోగ్యానికి మంచిది: ఉసిరి కళ్ల ఆరోగ్యానికి చాలా మంచిదని అంటున్నారు. ఇది కంటి చూపును మెరుగుపరుస్తుందని, గ్లాకోమా వంటి కంటి సమస్యలను నివారిస్తుందని అంటున్నారు. అలాగే ఉసిరిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు కంటి వాపును తగ్గించి.. కంటి ఎరుపు, దురద వంటి సమస్యలను తగ్గిస్తుందని చెబుతున్నారు.

రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది: ఉసిరిలో యాంటీ-డయాబెటిక్ లక్షణాలు అధిక పరిమాణంలో ఉంటాయని.. రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల రక్తంలో చక్కెర స్థాయులు తగ్గుతాయని అంటున్నారు. 2020లో జర్నల్? ఆఫ్ ఆయుర్వేద అండ్ ఇంటిగ్రేటివ్ మెడిసిన్‌లో ప్రచురితమైన అధ్యయనం ప్రకారం.. ఆమ్లా సారం గ్లూకోజ్ స్థాయిలను తగ్గిస్తుందని, ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరుస్తుందని కనుగొన్నారు.

కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్ పెరిగేలా చేస్తుందని అంటున్నారు. తద్వారా గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గుతుందని అంటున్నారు.

ఫ్రీ రాడికల్స్ నష్టం తగ్గుతుంది : ఉసిరిలోని విటమిన్ సి శక్తివంతమైన యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని నిపుణులు అంటున్నారు. అలాగే ఈ పండులో పాలీఫెనాల్స్, టానిన్, ఫ్లేవనాయిడ్లు ఉంటాయని.. ఇవన్నీ శరీరాన్ని ఆక్సిడేటివ్ స్ట్రెస్, ఫ్రీ రాడికల్ డ్యామేజ్ నుంచి రక్షించడంలో చాలా బాగా సహాయపడతాయంటున్నారు.

జుట్టు, చర్మ ఆరోగ్యానికి మేలు : ఉసిరిలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు జుట్టు, చర్మ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా వెంట్రుకల కుదుళ్లు బలంగా మారి జుట్టు రాలడాన్ని తగ్గిస్తుందంటున్నారు. అలాగే, ఉసిరి యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు స్కిన్ ఇరిటేషన్, మొటిమలను తగ్గిస్తాయని.. వృద్ధాప్య ఛాయలను దూరం చేస్తాయంటున్నారు.

క్యాన్సర్?ను నిరోధించడం: ఉసిరిలోని యాంటీ ఆక్సిడెంట్లు, ఇతర పోషకాలు కొన్ని రకాల క్యాన్సర్లను నిరోధించడంలో సహాయపడతాయని అంటున్నారు. ఇదే విషయాన్ని %చీ×ఎ% సభ్యుల బృందం కూడా స్పష్టం చేసింది.(రిపోర్ట్ కోసం ఇక్కడ క్లిక్?చేయండి).

ఉసిరి టీ ఎలా తయారు చేయాలంటే: గిన్నెలోకి ఓ గ్లాస్ నీళ్లు పోసి చెంచా ఎండబెట్టిన ఉసిరి పొడి, కొద్దిగా అల్లం తరుగు, రెండు తులసి ఆకులు, చిటికెడు వేయించిన జీలకర్రపొడిని వేసి బాగా మరగబెట్టాలి. గోరువెచ్చగా ఉన్నప్పుడు తేనె, నిమ్మరసం చేర్చి తాగితే సరి. లేదంటే తాజా ఉసిరికాయను తురిమి మిక్సీలో పేస్టులా చేసుకోవాలి. దాన్ని నీళ్లలో మరిగించి కూడా టీ రూపంలో తీసుకోవచ్చు.

NOTE : ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. కానీ, వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# బీట్‌రూట్‌ను రోజూ ఎందుకు తినాలో తెలుసా..?

## కారణం తెలిస్తే వెంటనే తినడం మొదలుపెడతారు..!



బీట్‌రూట్ అంటే చాలా మందికి ఇష్టం ఉండదు. దీని రుచి చాలా మందికి నచ్చదు. అలాగే బీట్‌రూట్‌ను ముట్టుకుంటే చాలు రంగు అంటుతుంది. కనుక దీన్ని తినేందుకు చాలా మంది అంత ఇష్టతను ప్రదర్శించరు. అయితే వాస్తవానికి బీట్‌రూట్‌ను సూపర్ ఫుడ్ అని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఇందులో మన శరీరానికి అవసరం అయ్యే అనేక పోషకాలు ఉంటాయి. అనేక విటమిన్లు, మినరల్స్ బీట్‌రూట్‌లో ఉంటాయి. కనుక బీట్‌రూట్‌ను తినాలని వారు సూచిస్తున్నారు. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల అనేక లాభాలు కలుగుతాయని వారు అంటున్నారు. బీట్‌రూట్‌లో నైట్రేట్స్ సమృద్ధిగా ఉంటాయి. ఇవి శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో రక్తనాళాలు వెడల్పుగా మారుతాయి. దీని వల్ల రక్త సరఫరాకు ఉండే అడ్డంకులు తొలగిపోయి రక్తం సరిగ్గా సరఫరా అవుతుంది. దీంతో బీపీ నియంత్రణలోకి వస్తుంది.

### గుండె జబ్బులు రావు..

బీట్‌రూట్‌ను తినడం వల్ల గుండె జబ్బులు వచ్చే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయని సైంటిస్టుల అధ్యయనాల్లో వెల్లడైంది. కనుక బీట్‌రూట్‌ను రోజూ తింటే గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. బీట్‌రూట్‌లో అనేక రకాల యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని, వాపులను తగ్గిస్తాయి. దీని వల్ల కణాలు డ్యామేజ్ అవకుండా చూసుకోవచ్చు. అలాగే తీవ్రమైన వ్యాధులైన క్యాన్సర్, గుండె జబ్బులు రాకుండా చూసుకోవచ్చు. బీట్‌రూట్ గ్లైసీమిక్ ఇండెక్స్ విలువ చాలా తక్కువ. అలాగే ఫైబర్ కూడా సమృద్ధిగా ఉంటుంది. కనుక బీట్ రూట్‌ను తింటే బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. డయాబెటిస్ ఉన్నవారు బీట్‌రూట్‌ను తింటుంటే రక్తంలో చక్కెర స్థాయిలను చాలా సులభంగా మేనేజ్ చేసుకోవచ్చు. డయాబెటిస్‌ను అదుపు చేయవచ్చు.

### బరువు తగ్గవచ్చు..

బీట్‌రూట్‌లో ఉండే నైట్రేట్లు మన శరీరంలో నైట్రిక్ ఆక్సైడ్‌గా మారుతాయి. దీంతో ఇవి మెదడుకు రక్త సరఫరాను పెంచుతాయి. దీని వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. మెదడు యాక్టివ్‌గా మారుతుంది. ఉత్సాహంగా పనిచేస్తారు. చురుగ్గా ఉంటారు. మానసిక ఆరోగ్యం మెరుగు పడుతుంది. అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి బీట్‌రూట్ ఎంతో మేలు చేస్తుంది. దీన్ని తింటే ఎక్కువ సేపు ఉన్నా ఆకలి వేయదు. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువు తగ్గాలని చూస్తున్నవారు కచ్చితంగా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవాలి.

### జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

బీట్‌రూట్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తుంది. దీంతో శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాడుతుంది. అలాగే వ్యాధులను తగ్గిస్తుంది. దీంతో సీజనల్‌గా వచ్చే వ్యాధులకు అడ్డుకట్ట వేయవచ్చు. ముఖ్యంగా దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. బీట్‌రూట్‌ను రోజూ తినడం వల్ల లివర్ శుభ్రంగా మారుతుంది. లివర్‌లోని వ్యర్థాలు బయటకు పోతాయి. శరీరం కూడా అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. బీట్‌రూట్‌లో ఫైబర్ సమృద్ధిగా ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగు పరుస్తుంది. ముఖ్యంగా మలబద్దకం తగ్గుతుంది. మలబద్దకం సమస్య ఉన్నవారు రోజూ బీట్‌రూట్ ను తింటే త్వరగా ఆ సమస్య నుంచి ఉపశమనం పొందవచ్చు. ఇలా బీట్‌రూట్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.



# మీ జుట్టుకు రక్షణ ఈ పొడులే!

ఆయుర్వేదంలో జుట్టును సంరక్షించుకోవటానికి అనేక పద్ధతులు ఉన్నాయి. వీటిలో హెయిర్‌మాస్కలను తయారుచేసుకోవటం ఒక ప్రధానమైన అంశం. ఈ హెయిర్‌మాస్కను ఎలా తయారుచేసుకోవాలో చూద్దాం..

### తయారీ విధానం

మన జుట్టును సంరక్షించే అనేక రకాల పౌడర్లు మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని ఒక గిన్నెలోకి తీసుకొని.. వాటిని నీటితో కానీ.. పెరుగుతో కానీ.. కొబ్బరినూనెతో కానీ కలపాలి. ఆ మిశ్రమాన్ని జుట్టుకు పట్టించి 30 నిమిషాలు వదిలేయాలి. ఆ తర్వాత షాంపుతో జుట్టును కడగాలి. ఇప్పుడు ఆ పౌడర్లు ఏమిటో చూద్దాం..

### భృంగరాజ పొడి

భృంగరాజను మూలికల్లో రారాజుగా పిలుస్తారు. ఇది జుట్టును బలంగా చేస్తుంది. జుట్టు ఊడిపోకుండా కాపాడుతుంది. కొందరిలో జుట్టు తెల్లపడకుండా అడ్డుకుంటుంది.

### ఉసిరి పొడి

ఉసిరి పొడిలో విటమిన్ సి ఎక్కువగా ఉంటుంది. ఇది జుట్టు నిగనిగలాడేలా చేస్తుంది. జుట్టు బలంగా పెరగటానికి ఉపకరిస్తుంది.

### వేప పొడి

కొందరికి మాడుపై బ్యాక్టీరియా చేసి రకరకాల సమస్యలు ఏర్పడుతూ ఉంటాయి. దురద పెడుతూ ఉంటుంది. ఈ సమస్యలకు వేప పొడి మంచి పరిష్కారమని చెప్పాలి.

### మందార పొడి


మందారంలో విటమిన్స్, అమినో యాసిడ్స్, యాంటీ ఆక్సిడెంట్స్ ఉంటాయి. ఇవి జుట్టు ఊడిపోకుండా రక్షిస్తూ ఉంటాయి.

### మెంతి పొడి

మెండి పొడిలో ప్రొటీన్, నికోటినిక్ యాసిడ్‌లు ఉంటాయి. ఇవి జుట్టు ఉడిపోకుండా రక్షణ కవచంలా పనిచేస్తాయి. మెంతి పొడిని పెరుగుతో కలిపి రాస్తే అనేక ప్రయోజనాలు ఉంటాయి.

### కుంకుడు పొడి

జుట్టులో ఉండే దుమ్మును తొలగించటంలో కుంకుడు పొడి ప్రధానమైన పాత్ర పోషిస్తుంది. దీని వల్ల జుట్టులో సహజంగా ఉండే నూనెలకు ఎటువంటి ప్రమాదం ఉండదు. షికాకాయ్ పొడి కూడా జుట్టు ఆరోగ్యంగా పెరగటానికి ఉపకరిస్తుంది.



# బిగిసడలిన అందాలకు అద్భుతమైన వ్యాయామాలు

అందానికి మగువలు ఇచ్చే ప్రాధాన్యం అంతాఇంతా కాదు. వివాహం జరిగి పిల్లలు పుట్టాక వారిలోని బిగువు కొంత సడలుతుంది. దీంతో వారిలో ఆందోళన మొదలవుతుంది. వక్షోజాలు వదలు కావడాన్ని చాలామంది జీర్ణించుకోలేరు. అయితే, ఇందుకు బోల్డన్ని కారణాలు కూడా ఉండొచ్చు. అంటే జీవనశైలి, జెనెటిక్స్, ఆరోగ్యంపైనా ఇది ఆధారపడి ఉంటుంది. ఇలాంటి వారికి 20 ఏళ్ల వయసులోనే వక్షోజాల బిగుత సడలిపోయి సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉంది. అయితే, ఈ మాత్రానికే కుంగిపోవాల్సిన అవసరం లేదు. చిన్నచిన్న వ్యాయామాల ద్వారా వదులైన వక్షోజాలను బిగుతుగా చేసుకోవచ్చు. పూర్వ స్థితికి తీసుకురావొచ్చంటున్నారు నిపుణులు. అవేంటో ఇప్పుడు చూద్దాం.

వైడ్ టు క్లోజ్ పుషప్
ఈ వ్యాయామం కోసం తొలుత పుషప్ పొజిషన్ తీసుకోవాలి. చేతులు సరిగ్గా మీ భుజాల కింద కాస్త ఎడంగా ఉండాలి. ఆ తర్వాత వ్యాయామం ప్రారంభించాలి. ఈ క్రమంలో వక్షోజాలు నేలకు తగిలేలా పుషప్స్ చేయాలి. ఆ తర్వాత మళ్లీ పైకి లేవాలి. ఇలా కిందికిపైకి 15 రెప్స్‌తో 3 సెట్లు పూర్తిచేయాలి.

డంబెల్ బెంచ్ ప్రెస్
ఈ వ్యాయామంలో వెనక ఓ ఏటవాలు బెంచ్ లాంటిది ఉండాలి. దానికి ఆనుకుని రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకోవాలి. అరచేతులు పాదాలకు ఎదురుగా ఉండాలి. ఇప్పుడు కాళ్లను గాల్లోంచి నేలపైకి నెమ్మదిగా తీసుకొచ్చి ఊపిరి తీసుకోవాలి. ఇప్పుడు డంబెల్స్ ఉన్న చేతలను చాతీపైకి నిలువుగా తీసుకురావాలి. ఈ క్రమంలో డంబెల్స్ రెండు ఒకదాన్ని ఒకటి నెమ్మదిగా తాకాలి. అంటే చేతులు 'వి' ఆకారంలో కదలాలన్నమాట. ఆ తర్వాత చేతులను నెమ్మదిగా కిందికి దించాలి. ఇప్పుడు శ్వాసను విడిచిపెట్టాలి. ఆ తర్వాత మళ్లీ మునుపటిలా చేయాలి. ఇలా 15 రెప్స్‌తో 3 సెట్లు చేయాలి.

ఇంక్లైన్ డంబెల్ ఫ్లై
డంబెల్ బెంచ్ ప్రెస్‌లానే దీనిని కూడా ఏటవాలు బెంచ్ పైనే చేయాలి. రెండు చేతుల్లో రెండు డంబెల్స్ పట్టుకుని చేతులను నిటారుగా లేపాలి. ఇప్పుడు చేతులను అలాగే వెనక్కి వంచాలి. అంటే సమాంతరంగా తీసుకురావాలి. ఇప్పుడు ఒక క్షణం ఆగి శ్వాసను వదులుతూ చేతులను మళ్లీ యథాస్థానంలోకి తెచ్చుకోవాలి. దీనిని కూడా మూడుసెట్లుగా చేయాలి.

కేబుల్ క్రాసోవర్
ఇందులో మిషన్ పుల్లీ హ్యాండిళ్లను కిందకు లాగాల్సి ఉంటుంది. ఇందుకోసం మొదట మిషన్ రెండు వైపులా పుల్లీలను హై లెవల్‌కు సెట్ చేసుకోవాలి. అలాగే, బరువును సర్దుబాటు చేసుకోవాలి. తొలుత తేలికైన బరువుతో ప్రారంభించి ఆ తర్వాత సౌకర్యంగా అనిపిస్తే బరువును పెంచుకుంటూ పోవచ్చు. మిషన్ మధ్యలో నిలబడి పాదాలను భుజం వెడల్పులో ఉండేలా చూసుకోవాలి. ఇప్పుడు కుడి కాలిని ఒక అడుగు ముందుకు వేసి పుల్లీలను లాగాలి. ఈ క్రమంలో నడుమును కూడా కొంచెం వంచి చాతీ కండరాలు సాగినట్టు అనిపించే వరకు చేతులను చాచాలి. ఊపిరి పీల్చుకుని తిరిగి యథాస్థానానికి రావాలి. ఇలా 15 రెప్స్ చేయాలి.

కోబ్రా పోజ్
ఈ వ్యాయామంలో పొట్టను నేలకు ఆనించి పడుకోవాలి. ఆ తర్వాత అరచేతులను నేలకు ఆన్చాలి. ఆపై నేలను నెడుతూ తలను నెమ్మదిగా పైకి లేపాలి. అలా నడుమును కదపకుండా చాతీభాగం వరకు లేపాలి. ఈ క్రమంలో ఊపిరి పీల్చుకోవడం మర్చిపోకూడదు. తిరిగి ప్రారంభ స్థానానికి వచ్చే వరకు మూడు సెకన్ల పాటు అలాగే ఉండాలి. ఇవి కూడా మూడు సెట్స్ చేయాలి. ఈ వ్యాయామాలను క్రమం తప్పకుండా చేయడం ద్వారా వక్షోజాలను తిరిగి పూర్వస్థితికి తీసుకొచ్చుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.





# హరీష్, కేటీఆర్ ఇద్దరు .. చాణక్య చంద్ర గుప్తులు


## పాలల్లో వెన్న..నేతల్లో మిన్న హరీష్







- కవిత కడిగిన ముత్యమని చెప్పిన వాళ్లనే టార్గెట్ చేస్తే జనం మెచ్చుతారా?
- కవితను కళ్ళల్లో పెట్టుకొని చూసుకున్నది బీఆర్ఎస్.
- కన్న తండ్రి మీద కత్తి కట్టిన కవితను నమ్ముతారా!




- కేసీఆర్ అభిమాన ధనం హరీష్.
- కేసీఆర్ నీడకు నిలువెత్తు రూపం హరీష్.
- కేటీఆర్ పక్కన అభినవ చాణక్యుడు హరీష్.
- కేసీఆర్ కోసం నిలబడిన నిచ్చెన హరీష్.
- పాలమ్ముకోవడం పాపం కాదు..వ్యాపారం నేరం కాదు.
- పాల వ్యాపారం అన్యాయమైనది అసలే కాదు.
- రైతుల జీవితాలతో వెలుగులు నింపుతుంది.
- పాలు తాగిన వాళ్లకు ఆరోగ్యాన్ని అందించేది.

- హరీష్ రావు కు పాలు సరఫరా చేసే వాళ్ళు రైతులు కాదా! అవి పాలు కాదా!
- పాలు అమ్ముకోవడానికి కూడ ఆంధ్ర, తెలంగాణ తేదాలు చూపాలా?
- ఎవరు తక్కువ ధరకు పాలు అమ్మితే వాళ్ళ పాలు కొనుగోలు చేస్తారు!
- ఎవరు నాణ్యమైన పాలు సరఫరా చేస్తారో వాళ్ల నుంచి కొనుగోలు చేస్తారు.
- నాణ్యమైన పాలు ఎవరి వద్ద దొరికితే వాళ్ల నుంచి కొంటారు.
- ఆసుపత్రులకు పాలు సరఫరా అంటే ఆషామాషీ కాదు.
- పాల వ్యాపారం లో క్విడ్ ప్రొకో అంటే నవ్వి పోతారు.
- ఆదర్శం లో రాముడు..కేటీఆర్ కు తోడుగా కృష్ణుడు హరీష్.
- బీష్ముడు లాంటి కేసీఆర్ పక్కన నిలబడ్డ అశ్వద్ధాముడు హరీష్.

- పార్టీకి విధేయుడు... కార్యకర్తలను తయారు చేసిన ద్రోణాచార్యుడు.
- పార్టీ కి కష్టకాలంలో కాపాడుకుంటూ వస్తున్న కర్ణుడు.
- నమ్ముకున్న వాళ్ళను కాపాడే నాయకుడు.
- తెలంగాణ ఉద్యమానికి కేసీఆర్ వెంట నడిచిన తొలి సైనికుడు.
- కేసీఆర్ వెన్నంటే నిలిచిన అసలు సిసలు అనుచరుడు హరీష్.
- బంధువు గానే కాదు కేసీఆర్ కు ఆత్మబంధువై నిలిచారు హరీష్.
- పదవులు ఇస్తే తీసుకున్నాడు.. ఇవ్వకపోయినా పార్టీ తోనే ఉన్నారు.
- తెలంగాణ లో పార్టీని కంటికి రెప్పలా కాపాడుతున్నాడు.
- ఉద్యమ సమయంలో అనేక ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు.
- ఓడిపోయిన పార్టీని మళ్ళీ నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు.
- కాలుకు బలపం కట్టుకొని కేసీఆర్ చేసిన మేలును ఊరూరు తిరుగుతూ గుర్తు చేస్తున్నారు.

- ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నారు.
- కేసీఆర్ పాలన మళ్ళీ తెచ్చేందుకు కష్ట పడుతున్నారు.
- పార్టీకి పూర్వ వైభవాన్ని తిరిగి తీసుకు రావడం కోసం తీరిక లేకుండా పని చేస్తున్నారు హరీష్.
- కవిత లాగా కష్ట కాలంలో పార్టీ కి అన్యాయం చేసి హరీష్ రావు పోలేదు.
- రాజకీయ స్వార్థం కోసం అయిన వారిని దూరం చేసుకోలేదు.
- ప్రాధాన్యత తగ్గిందని పంచాయతీ పెట్టలేదు.
- పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడలేదు.
- అన్నం పెట్టి, అండగా నిలిచిన పార్టీ మీద అబండాలు వేయలేదు.
- కన్న తండ్రి నే కాదనుకున్న కవిత మాటలు జనం పట్టించుకోరు.

- హరీష్ లాంటి నాయకుడి మీద అబండాలు వేస్తే ఎవరూ నమ్మరు.
- ఆకాశం మీద ఉమ్మేస్తే ఏమౌతుందో తెలియంది కాదు.
- అనరాని మాటలు అనడం గొప్ప కాదు అందరి మనసులు గెలుచుకోవడం గొప్ప.
- తెలంగాణ రాజకీయాలలో కేసీఆర్ తరువాత వినిపించే రెండు పేర్లలో ఒకటి హరీష్ రావు.
- ఆ సంగతి ఇప్పటికైనా తెలుసుకుంటే మంచిది.
- అధికారం లో ఉన్నా లేకున్నా హరీష్ అనే పేరు నిత్యం వినిపిస్తూనే ఉంటుంది.
- బీజేపీ మీద కవిత సైలెంట్.. ఆరు గ్యారెంటీ ల మీద నో రెస్పాండ్?
- రేవంత్ తో హరీష్ స్నేహం అంటే ప్రజలు అర్థం చేసుకోలేంత పిచోళ్లా!
- కాళ్లదన్నుకొని పోయింది కవిత ఆవేశం.

హైదరాబాద్, నేటిధాత్రి:

తెలంగాణ వర్తమాన రాజకీయాల్లో కనిపించే ఇద్దరు అపూర్వ నాయకులు కేటిఆర్, హరీష్‌రావులు. ఈ ఇద్దరు ఇప్పుడు తెలంగాణలో చాణక్య చంద్రగుప్తులై రాజకీయాలను ఏలుతున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో వున్నా, రాజకీయాలను మాత్రం ఈ ఇద్దరు నాయకులు ప్రజల మన్ననలు పొందతున్నారు. పార్టీని జోడు గుర్రాలై కాపాకుంటూ వస్తున్నారు. పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తున్నారు. ఏ ప్రభ్వుతంలోనై రాజకీయాలు ఆఖరు సంవత్సరంలో మార్చేస్తారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఇంకా రెండేళ్ల సమయం వుండగానే ప్రజలు బిఆర్ఎస్ వైపు చూసేలా చేస్తున్నారు. బిఆర్ఎస్ రాష్ట్రంలో ఎప్పుడు అధికారంలోకి వస్తుందా? అని జనం ఎదురుచూసేలా ప్రజలను చైతన్యం పర్చుతున్నారు. బిఆర్ఎస్ పదేళ్లపాలనలో జరిగిన ప్రగతిని ప్రజల కళ్లముందు వుంచుతున్నారు. మూడేళ్లకాంగ్రెస్ పాలనలో జరుగుతన్న విధ్వంసాన్ని ప్రజల ముందు ఆవిష్కరిస్తున్నారు. కట్టడం చేతకాని వాళ్లు కూల్చుతున్న ప్రజల బతుకులను కళ్లకు కట్టినట్లు చూపుతున్నారు. బాదితుల పక్షాన నిలిచిపోరాటం చేస్తున్నారు. వారికి భరోసా కల్పిస్తున్నారు. బిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కూలిన పేదల బతుకులను నిలబెడతామని హామీ ఇస్తున్నారు. జనం మద్దతు పొందుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చెబుతున్న అబద్దాలను ప్రజల ముందు ఎండగడుతున్నారు. ఎన్నికల ముందు కేవలం అధికారం కోసం, పదవీ కాంక్షల కోసం కాంగ్రెస్‌పార్టీ చెప్పిన అబద్దాలను పదే పదే గుర్తుచేస్తూ ప్రజలకు వివరిస్తున్నారు. కేసిఆర్ ప్రభుత్వం మేలు చేస్తే, వచ్చిన కాంగ్రెస్ చేస్తున్న కీడును ప్రజలకు తెలియజేస్తున్నారు. హైడ్రా మూలంగా జనం పడుతున్న బాదలను చూసి చలించిపోయి వారికి అండగా నిలుస్తున్నారు. దశాబ్ధాలుగా నివాసం వున్న ఇండ్లను రాత్రికి రాత్రి కూల్చి గూడు లేని పక్షులను చేస్తున్న పాలకుల ఎండగడుతున్నారు. తాజాగా తెలంగాణలో కోటి ఎకరాలకు పైగా 22ఏలో చేర్చి ప్రజలను పెడుతున్న ఇబ్బందులపై పోరాటం చేస్తున్నారు. ఇలా ఇద్దరూ ఆనాడు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు. అధికారంలోకి వచ్చిన తర్వాత హరీష్‌రావు పల్లెలను మురిపించారు. కేటిఆర్ పట్నాలను మెరిపించారు. ఇద్దరూ తమ కర్తవ్యాలను నిర్వర్తించి కేసిఆర్ ఆదేశాలను ఆచరిస్తూ, రాష్ట్రానికి కొత్త శోభను తెచ్చారు. తెలంగాణ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపారు. ఆ వెలుగులను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్పుతుంటే పోరాటం చేస్తున్నారు. ప్రేజల పక్షాన నిలిచి కొట్లాడుతున్నారు. చిద్రమైపోతున్న పేదల జీవితాలను నిలబెట్టేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఈ ఇద్దరిని ప్రభుత్వమే ఎదుర్కొలేక చతికిల పడుతున్న తరుణంలో మాజీ ఎమ్మెల్సీ కవిత హరీష్‌రావు మీద ఆరోపణ పర్వం సాగిస్తుండడం విడ్డూరం. అయినా హరీష్ అనే నాయకుడు తెలంగాణ ఉద్యమ వీరుడు. పోరాట యోధుడు. రాజకీయంగా కేసిఆర్ తర్వాత అంతటి గొప్ప నాయకుడు. పాలకుడు. అలాంటి నాయకుడి మీద విమర్శలు చేయడాన్ని తెలంగాణ సమజాం స్వాగతించదు. ఎందుకంటే కేసిఆర్‌కు అభిమానధనమే హరీష్‌రావు. ఆది నుంచి కేసిఆర్‌కు అండగా నిలిచిన నిలువెత్తు నిదర్శనమే హరీష్‌రావు. కేసిఆర్ వెన్నంటే నడిచే నీడలాంటి రూపమే హరీష్‌రావు. కేసిఆర్ కోసం నిలబడిన నిలువెత్తు నిచ్చెన హరీష్‌రావు. ఇప్పుడు కేటిఆర్ పక్కన కూడా అభినవ చాణక్యుడిగా నిలిచిన నాయకుడు హరీష్‌రావు. పార్టీ పరంగా నేటికీ కేటిఆర్‌కుతోడుగా నిలిస్తున్న అభినవ రాజకీయ కృష్ణుడు. పార్టీకి కష్టం కాలం వచ్చిన ప్రతిసారి ట్రబుల్ షూటర్ అవతరామెత్తుతుంటాడు. రాజకీయ మెలుకువలు తెలిసిన నాయకుడు. తెలంగాణ రాజీకీయాల్లో అభివన బీష్మడు లాంటి కేసిఆర్ కోసం నిలబడ్డ అశ్వద్దాముడు హరీష్‌రావు. పార్టీకి విదేయుడు. ఎంతో మంది పార్టీ సైనికులను తయారుచేసిన అభివన ద్రోణాచార్యుడు హరీష్‌రావు. పార్టీకోసం తన జీవితాన్ని త్యాగం చేసే అభివన కర్ణుడు హరీష్‌రావు. అలాంటి నాయకుడి మీద నిందలేసినంత మాత్రాన ఆయన ప్రాధాన్యత తగ్గదు. ఆయన స్దానం మారదు. నమ్ముకున్న వాళ్లనే కాదు, పార్టీకోసం పనిచేసే ప్రతి కార్యకర్తను కాపాడుకోగలిగిన నాయకుడు హరీష్‌రావు. కేసిఆర్‌కు అసలు సిసలైన అనుచరుడు ఎవరు? అని తెలంగాణలో ఎవరిని ప్రశ్నించినా వచ్చే ఏకైక సమాధానం హరీష్‌రావు. పైగా కేసిఆర్ వేసిన తెలంగాణ తొలి అడుగు నుంచి ఆయన వెంట నడిచిన తొలి సైనికుడు. బంధువుగా నే కాదు, కేసిఆర్‌కు ఆత్మ బందువుగా నిలుస్తూ వస్తున్నారు. పార్టీలో ఏ పదవి ఇచ్చినా తీసుకున్నాడు. పదవులు ఇవ్వకున్నా పార్టీకి నిజమైన సైనికుడుగానే పనిచేస్తున్నాడు. అటు పార్టీని, ఇటు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వస్తున్నాడు. ఎప్పుడు పార్టీకి రాజకీయ ఒడిదొడుకులు ఎదురైనా సరే వాటిని పరిష్కరిస్తూ వుంటారు. ఉమ్మడి రాష్ట్రంలో పదేళ్లపాటు, ఇప్పుడు మూళుగా ప్రతిపక్షంలో తన పాత్రను తాను పోషిస్తున్నాడు. ప్రభుత్వాలను ఎండగడుతూ వస్తున్నాడు. ఉద్యమ కాలంలో తెలంగాణ అభివృద్ధి మా నినాదం..తెలంగాణ సాదన మా లక్ష్యం అని ముందుకుసాగిన నాయకుడు హరీష్‌రావు. ఉమ్మడిరాష్ట్రంలో ఓటములు ఎదురైన ప్రతి సందర్భంలోనూ పార్టీకి జవసత్వాలు నింపుతూ వచ్చారు. మూడేళ్ల క్రితం పార్టీ ఓడిపోయి నాటినుంచి ఉద్యమ కాలంలో పనిచేసిన దానికంటే ఎక్కువ పార్టీ కోసంకష్టపడుతున్నారు. బిఆర్ఎస్ పదేళ్ల కాలంలో కేసిఆర్ చేసిన ప్రతి పనిని, సంక్షేమాన్ని గుర్తు చేస్తూ ప్రభుత్వాన్ని చెడుగుడు ఆడేస్తున్నాడు. రేవంత్ సర్కారుకు ఊపిరాడకుండా చేస్తున్నారు. ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్నారు. పార్టీని మళ్లీ నిలబెట్టేందుకు, కేసిఆర్‌ను సిఎం. చేసేందుకు అహర్నిషలు కృషి చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి నిద్రలేకుండాచేస్తున్నారు. కేసిఆర్ పాలన మళ్లీ తెచ్చేందుకు తీరిక లేకుండా పని చేస్తున్నాడు. హరీష్‌రావు మీద నిందలేస్తున్న కవితలాగా పార్టీకి అన్యాయం చేసి పోలేదు. ఆ ఆలోచన కలలో కూడా హరీష్‌రావుకు లేదు. రాజకీయ స్వార్ధం కోసం అయిన వారిని దూరం చేసుకొని, పార్టీని పడగొట్టాలన్న పగ పెంచుకోలేదు. ఏనాడు తనకు పార్టీలో ప్రాదాన్యత తగ్గిందని కవితలాగా పంచాయితీ పెట్టలేదు. కలలో కూడ పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పూనుకోలేదు. అన్నం పెట్టిన పెట్టిన పార్టీపైనే కవితలాగా అబాండాలు వేయలేదు. కవిత ఎన్ని మాటలన్నా నిండు కుండాలాగా నిటారుగానే వున్నారు. కాని ఏనాడు స్పందించలేదు. కవిత మీద ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు. అయితే హరీష్‌ను రెచ్చగొట్టాలని చూసినా చలించలేదు. హరీష్ మేరు పర్వతం వంటి నాయకుడు. హరీష్ ఆకాశంత ఓర్పును కలిగిన నాయకుడు. తెలంగాణ ప్రజల మన్ననలు పొందిన నాయకుడు. రాజకీయంగా కేసిఆర్ తర్వాత వినిపించే రెండు పేర్లలో ఒకటి హరీష్‌రావు. కేసిఆర్ కూతురైనా సరే కవితకు ఈ జన్మలో హరీష్ స్ధానం దక్కదు. హరీష్‌ను నిందిస్తే కవిత పెద్ద నాయకురాలు కాలేదు. హరీష్ రావు అనే పేరు తెలంగాణలో బిఆర్ఎస్ అధికారంలో వున్నా, లేకున్నా నిత్యం జనంనోళ్లలో వినిపిస్తూనేవుంటుంది. హరీష్‌రావు పాత్రను గుర్తుచేసుకుంటూనే వుంటుంది. కన్నతండ్రి మీదనే కత్తి కవిత, హరీష్‌రావుమీద చిల్లర మల్లర మాటలు మాట్లాడితే జనమే సహించరు. కవిత కడిగిన ముత్యంలా బైటకు రావాలని, తీసుకురావాలని ప్రతి క్షణం తపించి, కవిత కోసం న్యాయ పోరాటంచేసిన నాయకుడు హరీష్‌రావు. అలాంటి నాయకుడి మీద నిందలేసి కవిత తన పరువు తానే తీసుకుంటోంది. పార్టీని కాళ్లదన్నుకొని కవితపోయింది. తనను తాను అతిగా ఊహించుకొని తనే పొగ పెట్టుకున్నది. హరీష్‌రావు మీద నిందలేస్తే నమ్మడానికి కేసిఆర్ మర మనిషి కాదు? తల్లిదండ్రుల మీద దయలేని పిల్లలు పుట్టనేమి వారు గిట్టనేమి అనే వేమన పద్యం తెలియనంత అమాయకుడు కాదు కేసిఆర్. పాలలో వెన్న ఎంత స్వచ్ఛమైనదో అంతటి స్వచ్ఛమైన మనసు హరీష్‌రావుది. నాయకుల్లో మేటి నాయుడు హరీష్‌రావు. అలాంటి నాయకుడు పాల వ్యాపారం చేస్తే కూడా పలుచన చేయాలని చూస్తే జనం కవితను ఛీ కొడతున్నారు. హరీష్‌రావు పాల వ్యాపారం చేయడం పాపం కాదు. నేరం అసలే కాదు. పాలను సేకరించి అవసరమైన వారికి అందించడం పుణ్యమే. ప్రజల ఆరోగ్యానికి మేలు చేసేదే. తనతోపాటు రైతుల జీవితాల్లో వెలుగు నింపేదే. అలాంటి హరీష్‌రావు వ్యక్తిత్వాన్ని కవిత వ్యాఖ్యలు కళంకం కలిగించలేదు. హరీష్‌రావు మీద బండలు వేసినా, అబాండాలు వేసినా కవిత మాటలు జనం నమ్మరు. దటీజ్ హరీష్‌రావు అని తెలంగాణ సమాజం ఏనాడో కొనియాడింది. ఇప్పుడు కవిత కుళ్లు కళ్లతో కుత్సిత మనస్తత్వంతో మాట్లాడితే మంచిది అసలే కాదు.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H. No. 4-6-65, S.T. Josephes High School,Kumarpalli Hanamkond, Warangal-01. Telangana State. & Published from, H.No.4-6-65, Opp. S.T. Josephes High School,kumarpalli, Hanamkonda, Warangal -506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. APTEL / 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999